

ఏపీ హైకోర్టులో అంబటి రాంబాబు క్వాష్ పిటిషన్.. విచారణ వాయిదా

# అఖండ భూమి
AKANDA BHOOMI TELUGU DAILY

ఎడిటర్ : యం. ఈశ్వరయ్య సంచలన దినపత్రిక


రేవంత్ రెడ్డికి ఇచ్చిన సర్టిఫికెట్ వెనక్కి తీసుకోవాలని హార్వర్డ్ వర్సిటీకి లేఖ పంపాను: ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్

ప్రచురణ:కర్నూలు,ఆంధ్రప్రదేశ్ సంపుటి : 03 సంచిక : 351 ఎడిటర్ : ఎం ఈశ్వరయ్య పేజిలు : 08, శుక్రవారం 06-02-2026 సెల్ : 9440912389, 9490315559 వెల రూ. 2 రూ/

Published From kurnool : Circulated at Srikakulam,VishakaPatanam,Vijayanagaram, East Godavari, West Godavari, Krishna, Guntur, Prakasam, Nellore, Chittoor, Kurnool,


# రంగంలోకి ఉద్దండులు

## నగరపాలక, పురపాలక సంస్థల ఎన్నికల ప్రచారం ఉద్ధృతం

- ★ రాజకీయ విమర్శలు, ప్రతి విమర్శలతో 'పుర' పోరు వేడెక్కనుంది
- ★ హోరెత్తనున్న ప్రచారం
- ★ 8న నిర్మల్ కి భాజపా జాతీయ అధ్యక్షుడు నితిన్ నబీన్ . కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షా
- ★ పార్టీ ముఖ్యనేతలు కేటీఆర్, హరీశ్‌రావులు పర్యవేక్షించే అవకాశం





హైదరాబాద్: నగరపాలక, పురపాలక సంస్థల ఎన్నికల ప్రచారం ఉద్ధృతం. రాజకీయ విమర్శలు, ప్రతి విమర్శలతో 'పుర' పోరు వేడెక్కనుంది. ఈ ఎన్నికలను ప్రతిష్ఠాత్మకంగా తీసుకొన్న పార్టీలు అమీతుమీ తేల్చుకోవడానికి సిద్ధమయ్యాయి. పార్టీ గుర్తుపై జరుగుతున్న ఎన్నికలు కావడంతో అన్ని పార్టీలు ఆధిపత్యం కోసం ప్రయత్నిస్తున్నాయి. అగ్రనేతలు రంగంలోకి దిగుతున్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఐదు రోజుల పాటు బహిరంగ సభల్లో మిగతా.. 2లో

# ఏపీలో జంగిల్ రాజ్ నడుస్తోంది: వైఎస్ జగన్




- చంద్రబాబు ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేశారు
- రాష్ట్రంలో భయానక వాతావరణాన్ని సృష్టించారంటూ ఆగ్రహం వ్యక్తం
- అంబటి రాంబాబు, జోగి రమేష్, విడదల రజిని, బొల్లా బ్రహ్మనాయుడుపై దాడులు అత్యంత హేయం
- "కుట్రపూరితంగా నెయ్యిలో జంతువుల కొవ్వు కలిసిందని.. చంద్రబాబు అండ్ కో దుష్ప్రచారం

2లో



# అన్ బ్రాండెడ్ ముడి పొగాకుపై సున్నా శాతం సుంకం

- ● పొగాకు ముడి ఉత్పత్తులపై పన్ను సున్నా.. కేంద్రం నిర్ణయాన్ని స్వాగతించిన ఏపీ!
- ● బ్రాండెడ్ ఉత్పత్తులకు 18 శాతం ఎక్సైజ్ డ్యూటీ
- ● ఫిబ్రవరి 1వ తేదీ నుంచే అమల్లోకి కొత్త రూల్స్
- ● రైతులకు మేలు జరుగుతుందన్న సీఎం చంద్రబాబు

అమరావతి: ఆంధ్రప్రదేశ్‌లోని పొగాకు రైతులు, చిరు వ్యాపారుల దశాబ్దాల కల నెరవేరింది. ఎలాంటి బ్రాండ్ లేని ముడి పొగాకు ఉత్పత్తులపై ఎక్సైజ్ సుంకాన్ని సున్నాకు తగ్గిస్తూ కేంద్ర ఆర్థిక శాఖ జారీ చేసిన గెజిట్‌ను ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మనస్ఫూర్తిగా స్వాగతించారు. మిగతా.. 2లో

# తెలంగాణ మున్సిపల్ ఎన్నికల్లో బీజేపీ తరపున పవన్ కల్యాణ్ ప్రచారం




హైదరాబాద్: తెలంగాణలో మున్సిపల్ ఎన్నికల హడావుడి జోరందుకుంది. అన్ని పార్టీలు ప్రచారాన్ని ముమ్మరం చేశారు. ముఖ్యంగా కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు వీలైనన్ని ఎక్కువ స్థానాలను గెలుచుకునే లక్ష్యంతో వ్యూహాలకు పదును పెడుతున్నాయి. ఈ తరుణంలో బీజేపీ కీలక ప్రకటన చేసింది. బీజేపీకి జనసేన అధినేత, ఏపీ డిప్యూటీ మిగతా.. 2లో

# బడ్జెట్‌లో లోపాలు చెప్పగలరా?

## రాహుల్‌గాంధీకి నిర్మలా సీతారామన్ సవాల్

- ● ఆయన చేసిన వ్యాఖ్యలకు ఎటువంటి ఆధారం లేదు
- ● బడ్జెట్‌లో లోపాలు ఉన్నాయని చేస్తున్న ఆరోపణలను నిరూపించే అంశాలను కాంగ్రెస్ నేత తన ముందు నిలబడి చెప్పగలరా?
- ● ప్రభుత్వం యువత నైపుణ్యం, వ్యవస్థాపకత, కృత్రిమ మేధస్సు వంటి అభివృద్ధి చెందుతున్న సాంకేతికతలపై బడ్జెట్ లో ప్రధానంగా దృష్టి సారించింది




ఢిల్లీ: కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ కి కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ సవాల్ విసిరారు. కేంద్రం ప్రవేశపెట్టిన బడ్జెట్ సమగ్రంగా లేదని రాహుల్ చేసిన వ్యాఖ్యలపై సీతారామన్ మాట్లాడుతూ.. ఆయన చేసిన వ్యాఖ్యలకు ఎటువంటి ఆధారం లేదని అన్నారు. బడ్జెట్‌లో లోపాలు ఉన్నాయని చేస్తున్న ఆరోపణలను నిరూపించే అంశాలను మిగతా.. 2లో

# న్యాయం ఏడుస్తోంది



ఢిల్లీ: పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ సుప్రీంకోర్టులో ఎన్నికల సంఘం (ఈసీఐ)పై తీవ్రంగా విమర్శలు గుప్పించారు. రాష్ట్రంలో జరుగుతున్న స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ వోటర్ లిస్ట్‌పై సవాలు చేస్తూ ఆమె దాఖలు చేసిన పిటిషన్‌పై సీజేఐ సూర్యకాంత్ ముందు వాదనలు జరిగాయి. "న్యాయం తలుపుల వెనక ఏడుస్తోంది" అంటూ మమత గట్టిగా అరిచారు. తాను మాట్లాడేందు ఐదు నిమిషాల సమయం ఇవ్వాలని కోరగా సీజేఐ అంగీకరిం చారు. మిగతా.. 2లో

# రాజ్యసభ స్థానాలు, నామినేటెడ్ పదవుల భర్తీపై సమాలోచనలు



అమరావతి: ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ మధ్య అమరావతిలో జరిగిన కీలక భేటీ ముగిసింది. ఉండవల్లిలోని ముఖ్యమంత్రి నివాసంలో ఈ సమావేశం సుమారు రెండున్నర గంటల పాటు కొనసాగింది. రాష్ట్రంలో తాజా రాజకీయ పరిణామాలు, కూటమి పక్షాల మధ్య సమన్వయం, భవిష్యత్ కార్యాచరణ వంటి అనేక కీలక అంశాలపై ఇరువురు నేతలు సుదీర్ఘంగా చర్చించారు. ప్రధానంగా, వైసీపీ అనుసరిస్తున్న వైఖరి పైనే ఈ సమావేశంలో ఎక్కువగా చర్చ జరిగినట్లు తెలుస్తోంది. కుల రాజకీయాలను రెచ్చగొట్టడం ద్వారా వైసీపీ లబ్ధి పొందేందుకు ప్రయత్నిస్తోందని, ఆ పార్టీ పన్నుతున్న వ్యూహాలను సమర్థవంతంగా ఎదుర్కోవాలని ఇరువురు నేతలు నిర్ణయించుకున్నారు. వైసీపీ ట్రాప్‌లో పడకుండా కూటమి శ్రేణులను అప్రమత్తం చేసేందుకు ఉమ్మడి వ్యూహంతో ముందుకు సాగాలని తీర్మానించుకున్నారు. క్షేత్రస్థాయిలో టీడీపీ, జనసేన కార్యకర్తల మధ్య వైసీపీ చిచ్చు పెట్టేందుకు ప్రయత్నిస్తోందని, మిగతా.. 2లో

# ఎమ్మెల్యేకు క్లీన్ చిట్ ఇవ్వడం ప్రజాస్వామ్యానికి గొడ్డలిపెట్టు

● ఇంతకు మించిన ఆధారాలు ఇంకేముంటాయి స్పీకర్ గారు?: కవిత



హైదరాబాద్: తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ తీరుపై బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. పార్టీ ఫిరాయింపుల కేసులో జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్‌కు స్పీకర్ క్లీన్ చిట్ ఇవ్వడం ప్రజాస్వామ్యానికే గొడ్డలిపెట్టు అని ఆమె వ్యాఖ్యానించారు. బీఆర్ఎస్ తరఫున గెలిచిన ఎమ్మెల్యే, మిగతా.. 2లో

# మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్‌ను గెలిపించాలి

- ★ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు ఎదురే లేదు.. విజయాన్ని అడ్డుకోలేరు
- ★ రాష్ట్రంలో జరిగిన అభివృద్ధిని చూసి మున్సిపల్ ఎన్నికల్లో ప్రజలు తీర్పు ఇవ్వాలి




- ★ "రేషన్ కార్డుల కోసం గతంలో పదేళ్ల పాటు ఎదురుచూడాల్సిన పరిస్థితి

గూడూరు: రాష్ట్రంలో జరిగిన అభివృద్ధిని చూసి మున్సిపల్ ఎన్నికల్లో ప్రజలు తీర్పు ఇవ్వాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి విజ్ఞప్తి చేశారు. మిర్యాలగూడ మండలం గూడూరులో యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూల్‌కు శంకుస్థాపన చేసిన అనంతరం ఏర్పాటు చేసిన 'ప్రజా పాలన – ప్రజా మిగతా.. 2లో

# ఏలూరు జిల్లాలో 500 ఎకరాల్లో కోకో సిటీ

## విజయవాడలో పీపీపీ విధానంలో పూల మార్కెట్..

- ➤ అమెరికా, ఈయూతో వాణిజ్య ఒప్పందాలతో రైతులకు అవకాశాలు
- ➤ లంబసింగిలో కుంకుమపువ్వు సాగుకు అనుమతులు
- ➤ మామిడి ప్రాసెసింగ్ యూనిట్ల సమస్యలు పరిష్కరిస్తాం
- ➤ వ్యవసాయ అనుబంధ రంగాల సమీక్షలో సీఎం చంద్రబాబు
- ➤ ప్రభుత్వ పాఠశాలలు, అంగన్‌వాడీలకు కోడిగుడ్ల సరఫరా కాంట్రాక్టులు కోళ్ల రైతులకే



అమరావతి: ప్రభుత్వ పాఠశాలలు, అంగన్‌వాడీలకు కోడిగుడ్లు సరఫరా చేసే కాంట్రాక్టులను కోళ్ల రైతులకే ఇవ్వాలని సీఎం చంద్రబాబు అధికారులను ఆదేశించారు. కోళ్ల రంగాన్ని బలోపేతం చేసే చర్యల్లో భాగంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు చెప్పారు. ఏలూరు జిల్లాలో 500 ఎకరాల్లో కోకో సిటీ ఏర్పాటు చేయాలని, అందులో సాగు, ప్రాసెసింగ్, మార్కెటింగ్ సహా అన్నిటికి చోటు కల్పించాలని సూచించారు. లంబసింగిలో గిరిజనుల భాగస్వామ్యంతో కుంకుమ పువ్వు సాగుకు ముందుకొచ్చే సంస్థలకు అనుమతి ఇవ్వాలని ఆదేశించారు. మిగతా.. 2లో



# సిరిసిల్లను కేటీఆర్ నాశనం చేశారు

## కేటీఆర్ కు సీరియస్ వార్నింగ్ ఇచ్చిన బండి సంజయ్

నా జోలికి వస్తే నీ బతుకును రోడ్డుకీడుస్తా అని హెచ్చరిక

హైదరాబాద్: మున్సిపాలిటీలకు కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన నిధులను, నాడు మంత్రిగా ఉన్నప్పుడు కేటీఆర్ పక్కదోవ పట్టించారని కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ ఆరోపించారు. నిధులను పక్కదారి పట్టించి వరదల్లో సిరిసిల్ల మునిగేలా చేశారని విమర్శించారు. సిరిసిల్లను కేటీఆర్ నాశనం చేశారని అన్నారు. వరదలు వస్తే సిరిసిల్లలో పలు కాలనీలు నీట మునుగుతాయని... కలెక్టరేట్ కూడా మునిగి, జిల్లా కలెక్టర్ ట్రాక్టర్ లో రావాల్సిన పరిస్థితులు ఉన్నాయని చెప్పారు. పదేళ్ల పాటు అధికారంలో ఉన్న కేటీఆర్ తనపై వేల కేసులు పెట్టించారని బండి సంజయ్ మండిపడ్డారు. మిగతా.. 2లో

# తెలంగాణలో సనాతన ధర్మంపై జరిగే దాడులను సహించేది లేదు

- ● ముస్లిం ఓటు బ్యాంకు కోసం కాంగ్రెస్ ఆరాటపడుతోందని ఆరోపణ
- ● హిందూ దేవాలయాలపై దాడులు జరుగుతుంటే నోరు మెదపడం లేదని ఆగ్రహం
- ● రేవంత్ రెడ్డి ప్రభుత్వం బుజ్జగింపు రాజకీయాలు చేస్తోందని విమర్శలు



హైదరాబాద్: రాష్ట్రంలో సనాతన ధర్మం మీద జరిగే దాడులను ఎట్టి పరిస్థితుల్లో సహించబోమని బీజేపీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబీన్ హెచ్చరించారు. మహబూబ్ నగర్‌లోని ఎంవీఎస్ డిగ్రీ కళాశాల మైదానంలో జరిగిన 'విజయ సంకల్ప్' సమ్మేళనంలో ఆయన మాట్లాడుతూ, ముస్లిం ఓటు బ్యాంకు కోసం కాంగ్రెస్ ఆరాటపడుతోందని మండిపడ్డారు. రాష్ట్రంలో హిందూ దేవాలయాలపై మిగతా.. 2లో

## 'మిత్ర ద్రోహి' కాంగ్రెస్‌లోకి తిరిగి వస్తావ్ అన్న రాహుల్ గాంధీ..

# మీరే దేశద్రోహులంటూ కేంద్రమంత్రి కౌంటర్

ఢిల్లీ: పార్లమెంటు ఆవరణలో లోక్‌సభలో ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ, కేంద్ర మంత్రి రవ్‌నీత్ సింగ్ బిట్టు మధ్య మాటల యుద్ధం నడిచింది. అడుగో 'మిత్ర ద్రోహి' అంటూ రాహుల్ గాంధీ వ్యాఖ్యానించగా, 'మీరు దేశ ద్రోహులు' అంటూ కేంద్రమంత్రి కౌంటర్ ఇచ్చారు. పార్లమెంట్ ప్రాంగణంలో కాంగ్రెస్ నిరసన తెలుపుతున్న సమయంలో ఈ అనూహ్య ఘటన చోటు చేసుకుంది. రవ్‌నీత్ సింగ్ బిట్టు మూడుసార్లు ఎంపీగా గెలిచారు. కేంద్ర రైల్వే సహాయ మంత్రిగా పని చేశారు. 2024 లోక్ సభ ఎన్నికలకు ముందు ఆయన బీజేపీలో చేరారు. మకరద్వారం వద్ద కాంగ్రెస్ ఎంపీలు నిరసన తెలుపుతున్నారు. అదే సమయంలో అటుగా కేంద్రమంత్రి వెళుతున్నారు. ఆయనను ఉద్దేశించి రాహుల్ గాంధీ "ఇదిగో ఒక ద్రోహి నడుచుకుంటూ వెళుతున్నారు, చూడండి" అని అన్నారు. ఈ క్రమంలో రాహుల్ గాంధీ కేంద్రమంత్రితో కరచాలనం చేయడానికి ముందుకు వస్తూ, "హలో సోదరా, నా మిత్ర ద్రోహి. డోంట్ వర్రీ. మీరు తిరిగి కాంగ్రెస్ లోకే వస్తారు" అని వ్యాఖ్యానించారు. అయితే, రాహుల్ గాంధీతో కరచాలనానికి నిరాకరించిన కేంద్రమంత్రి రవ్‌నీత్ సింగ్ బిట్టు, "మీరు దేశానికి ద్రోహం చేశారు.. మీరు దేశ ద్రోహులు" అని కౌంటర్ ఇచ్చారు. ఏదో యుద్ధంలో గెలిచినట్లు కూర్చుని నిరసన తెలుపుతున్నారంటూ ప్రతిపక్ష ఎంపీలను ఉద్దేశించి కేంద్రమంత్రి అన్నారు. దీంతో ఇరువురి మాటల యుద్ధం నడిచింది.

అందుకే కరచాలనం తిరస్కరించా

తాను రాహుల్ గాంధీతో కరచాలనం నిరాకరించడానికి గల కారణాన్ని కేంద్రమంత్రి వెల్లడించారు. 1984లో స్వర్ణ దేవాలయం కాంప్లెక్స్ నుంచి ఉగ్రవాదులను తరిమికొట్టడానికి నిర్వహించిన సైనిక ఆపరేషన్ బ్లూస్టార్, సిక్కు వ్యతిరేక అల్లర్లను ఆయన ప్రస్తావించారు. కాంగ్రెస్ పార్టీ, గాంధీ కుటుంబంపై విమర్శలు గుప్పించారు. సిక్కులను హతమార్చిన గాంధీ కుటుంబ వారసుడితో సర్దార్ (సిక్కు) ఎప్పుడూ కరచాలనం చేయడని అన్నారు. వారు దేశద్రోహులు, దేశానికి శత్రువులు, దేశం గురించి ఎప్పుడూ చెడుగా మాట్లాడుతారని మండిపడ్డారు.

# అణ్వాయుధాలు.. 'న్యూ స్టార్ట్'కు ది ఎండ్..!

ఢిల్లీ: అమెరికా-రష్యా అణ్వాయుధ నియంత్రణ ఒప్పందం ఫిబ్రవరి 5తో ముగియనుంది. దీంతో అణ్వాయుధ నిల్వలపై ఉన్న పరిమితులు తొలగిపోనున్నాయి. ఈ ఒప్పందం ముగింపు అనేది అణ్వాయుధ పోటీకి దారితీయొచ్చనే భయాలు మొదలవుతున్నాయి. అయితే, అమెరికా ఈ ఒప్పందాన్ని కొనసాగించేందుకు ముందుకొస్తే.. తాము కూడా మరో ఏడాది పాటు దీనికి కట్టుబడి ఉంటామని రష్యా అధ్యక్షుడు ఇటీవల ప్రకటించారు. కానీ, ట్రంప్ యంత్రాంగం నుంచి ఎటువంటి ప్రకటన రాలేదు. దీనిపై సరైన సమయంలో అధ్యక్షుడు ట్రంప్ నిర్ణయం తీసుకుంటారని వైట్‌హౌస్ వర్గాలు ప్రకటించాయి.

నాటి ఒప్పందం.. అణ్వాయుధ నిల్వలకు సంబంధించి 1972లో అమెరికా అధ్యక్షుడు రిచర్డ్ నిక్సన్, సోవియట్ నేత బ్రెజ్నేవ్‌ల మధ్య తొలిసారి ఒప్పందం జరిగింది. అయితే, 2001లో అధ్యక్షుడు జార్జ్ డబ్ల్యూ బుష్ సమయంలో అమెరికా బయటకు వచ్చింది. మళ్లీ 2010లో అమెరికా అధ్యక్షుడు బరాక్ ఒబామా, రష్యా అధ్యక్షుడు దిమిత్రి మెద్వెదెవ్‌ల మధ్య 'న్యూ స్టార్ట్' పేరుతో ఒప్పందం కుదిరింది. దీని ప్రకారం.. ఇరుదేశాలూ 700 కన్నా ఎక్కువ క్షిపణులు, యుద్ధవిమానాలపై 1550 కన్నా ఎక్కువ అణ్వస్త్రాలను వినియోగానికి సిద్ధంగా ఉంచకూడదు. ఒకరి అణు కేంద్రాలను మరొకరు తనిఖీ చేసుకోవచ్చు. అయితే, ఇది 2021లోనే ముగియాల్సి ఉన్నప్పటికీ.. ఐదేళ్లపాటు పొడిగించారు.

విఫలమైతే విస్తరణే..!.. తాజాగా అది ఫిబ్రవరి 5తో ముగియనుంది. 35 ఏళ్లలో తొలిసారి ఇలాంటి పరిస్థితి రావడంతో అణ్వాయుధాల సంఖ్యను పెంచుకునే అవకాశం లభిస్తుందనే ఆందోళన మొదలైంది. ఈ పరిస్థితి రష్యా, అమెరికా మధ్య అణ్వాయుధ పోటీకి దారితీయడంతోపాటు ప్రపంచవ్యాప్తంగా అస్థిరత, 'అణు' ఘర్షణల ముప్పును పెంచుతుందనే ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. ఈ ఒప్పందం కొనసాగింపుపై ఇరుపక్షాలు అంగీకరించడంలో విఫలమైతే.. అణ్వాయుధ విస్తరణ భారీగా పెరిగే అవకాశం ఉందని అమెరికాలోని ఆయుధ నియంత్రణ అసోసియేషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ డారిల్ కింబాల్ పేర్కొన్నారు. అమెరికా అణు నిల్వలపై పరిమితులు లేకుంటే ప్రమాదకరమైన ప్రపంచమే అవుతుందని క్రెమ్లిన్ అధికార ప్రతినిధి దిమిత్రి పెస్కోవ్ ఇటీవల హెచ్చరించారు. తమ జాతీయ ప్రయోజనాలను రక్షించుకునేందుకు అన్ని మార్గాలను (అణ్వాయుధాలను ఉద్దేశిస్తూ) ఉపయోగించడానికి రష్యా సిద్ధంగా ఉందని అధ్యక్షుడు పుతిన్ ఉక్రెయిన్‌పై దండయాత్ర మొదలుపెట్టినప్పటి నుంచి చెబుతున్న సంగతి తెలిసిందే. ఇందుకు సంబంధించిన ఓ ఆర్డర్‌పై 2024లో ఆయన సంతకం కూడా చేశారు. అయితే, న్యూస్టార్ట్ ఒప్పందం పరిమితులపై ఇరు పక్షాలు చర్చించేందుకు అనుగుణంగా దీనిని మరో ఏడాది పొడిగించేందుకు సిద్ధంగా ఉన్నామని పుతిన్ ప్రకటించిప్పటికీ అమెరికా నుంచి ఎటువంటి ప్రకటన రాలేదు.

## సీఎం రేవంత్ ఆదేశాలతోనే

# స్పీకర్ నిర్ణయాలు తీసుకుంటున్నారు

హైదరాబాద్: తెలంగాణలో ఫిరాయింపు ఎమ్మెల్యేలపై స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ తీసుకుంటున్న నిర్ణయాలపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలపై అనర్హత పిటిషన్లను వరుసగా కొట్టివేయడం రాజ్యాంగానికి గొడ్డలిపెట్టు అని, ఇది ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేయడమేనని ఆయన తీవ్రంగా ఆరోపించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకే స్పీకర్ నడుచుకుంటున్నారని, రాజ్యాంగబద్ధంగా వ్యవహరించడం లేదని విమర్శించారు. సోషల్ మీడియాలో స్పందిస్తూ, బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లో చేరిన జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్‌పై అనర్హత పిటిషన్‌ను స్పీకర్ కొట్టివేయడాన్ని తీవ్రంగా తప్పుబట్టారు. సాక్షాత్తూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డే సంజయ్‌కు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన ఫోటోలు, వీడియోలు కళ్లముందు కనిపిస్తున్నా, ఆధారాలు లేవంటూ పిటిషన్‌ను తిరస్కరించడం అర్థరహితమని అన్నారు. ఈ చర్య ద్వారా స్పీకర్ తన పదవికే అవమానం తెస్తున్నారని, అటు సుప్రీంకోర్టు తీర్పును, ఇటు ప్రజాతీర్పును కాలరాస్తున్నారని మండిపడ్డారు. జగిత్యాలలో మున్సిపల్ ఎన్నికలు సమీపిస్తున్న వేళ, కాంగ్రెస్ సీనియర్ నేత జీవన్ రెడ్డే ఆ ఫిరాయింపు ఎమ్మెల్యేను విమర్శిస్తున్న తరుణంలో స్పీకర్ ఈ నిర్ణయం తీసుకోవడం వెనుక ఆంతర్యం ఏమిటని ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీకి ఉప ఎన్నికలంటే భయం పట్టుకుందని, అందుకే ఈ నాటకాలాడుతోందని కేటీఆర్ ఎద్దేవా చేశారు. ఇటీవల జరిగిన పంచాయతీ ఎన్నికల్లో ఎదురైన ఘోర పరాజయంతో కాంగ్రెస్ ఇంకా కోలుకోలేదని, రాబోయే మున్సిపల్ ఎన్నికల్లోనూ ప్రభుత్వ వైఫల్యాలపై ప్రజాగ్రహం చూసి రేవంత్ సర్కారు వణికిపోతోందని అన్నారు. ఈ మొత్తం పార్టీ ఫిరాయింపుల వ్యవహారానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డే సూత్రధారి అని కేటీఆర్ ఆరోపించారు. ఆయన ఢిల్లీకి పంపే మూటలకు ఆశపడి రాహుల్ గాంధీ మౌనం వహిస్తున్నారని సంచలన వ్యాఖ్యలు చేశారు. ఇకపై రాజ్యాంగం గురించి మాట్లాడే నైతిక హక్కు రాహుల్ గాంధీకి లేదని స్పష్టం చేశారు. పట్టపగలే పది మంది బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు పార్టీ మారినా ఒక్కరిపైనా చర్యలు తీసుకోకపోవడం వికృత రాజకీయ క్రీడ అని, ఈ చర్యలకు ప్రజాక్షేత్రంలోనే కాంగ్రెస్ పార్టీకి తగిన గుణపాఠం తప్పదని కేటీఆర్ హెచ్చరించారు.

# ఏపీలో జంగిల్ రాజ్ నడుస్తోంది: వైఎస్ జగన్

గుంటూరు: రాష్ట్రంలో జంగిల్ రాజ్ నడుస్తోందని వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మండిపడ్డారు. చంద్రబాబు ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేశాడని.. రాష్ట్రంలో భయానక వాతావరణాన్ని సృష్టించారంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. అంబటి రాంబాబు, జోగి రమేష్, విడదల రజిని, బొల్లా బ్రహ్మనాయుడుపై దాడులు అత్యంత హేయం.. వీళ్లందరూ చేసిన తప్పేంటి?" అంటూ వైఎస్ జగన్ ప్రశ్నించారు. "కుట్రపూరితంగా నెయ్యిలో జంతువుల కొవ్వు కలిసిందని.. చంద్రబాబు అండ్ కో దుష్ప్రచారం చేస్తున్నారు. తిరుమల ప్రతిష్టతను చంద్రబాబు దెబ్బతీస్తున్నారు. ఉద్దేశపూర్వకంగా చంద్రబాబు దుష్ప్రచారంచేస్తున్నారు. దేవుడంటే చంద్రబాబుకు భక్తి, భయం లేదు. కేంద్రానికి సంబంధించిన ఎన్‌డీడీబీ, ఎన్‌డీఆర్ ల్యాబ్‌లే. నెయ్యిలో ఎలాంటి కల్తీ జరగలేదని రిపోర్టులు ఇచ్చాయి. సీబీఐ ఆధ్వర్యంలో ఈ శాంపిల్స్ అన్నీ టెస్ట్‌లు జరిగాయి" అని వైఎస్ జగన్ వివరించారు. "ఎలాంటి కల్తీ జరగలేదని సీబీఐ రిపోర్టు స్పష్టం చేసింది. చంద్రబాబు, పవన్, లోకేష్ చేసిన తప్పులకు లెంపలేసుకోవాలి. సీబీఐ స్పష్టం చేసినా మళ్లీ గోబెల్స్ ప్రచారానికి దిగారు. కుల, మతాలను రెచ్చగొట్టేలా దుష్ప్రచారం చేస్తున్నారు. మళ్లీ మళ్లీ అబద్ధాలు చెప్తూనే ఫ్లెక్సీలు పెడుతున్నారు. చంద్రబాబును ప్రశ్నిస్తే దాడులకు తెగబడుతున్నారు. గుడికెళ్లి వస్తున్న అంబటిని గూండాలు అడ్డగించారు. పోలీసులు సమక్షంలోనే కర్రలు, రాడ్లతో అంబటిని అడ్డగించారు. అంబటిని బూతులు తిడుతూ కారుపై దాడి చేశారు" అని వైఎస్ జగన్ మండిపడ్డారు.

## రూ.6 వేలు పెరిగిన బంగారం,

# రూ.14 వేలు పెరిగిన వెండి ధర

ఢిల్లీ: బంగారం, వెండి ధరలు వరుసగా రెండో రోజు పెరిగాయి. వెండి కిలో ధర రూ.14 వేలు పెరగగా, బంగారం రూ.1.60 వేలు దాటింది. అంతర్జాతీయ మార్కెట్ పరిణామాలు, పెళ్లిళ్ల సీజన్ నేపథ్యంలో విలువైన లోహాల ధరలు పెరుగుతున్నాయి. లాభాల స్వీకరణ సహా వివిధ కారణాలతో రెండు రోజుల క్రితం వరకు బంగారం, వెండి ధరలు భారీగా పతనమయ్యాయి. నిన్న బంగారం, వెండి ధరలు పెరిగాయి. హైదరాబాద్ బులియన్ మార్కెట్‌లో ఉదయం గం.11.30 గంటల సమయంలో 24 క్యారెట్ల పది గ్రాముల బంగారం ధర రూ.1,64,400 పలికింది. నిన్నటి రూ.1,58,500తో పోలిస్తే దాదాపు రూ.6 వేలు పెరిగింది. అలాగే నిన్న రూ.2,79,600 వద్ద ముగిసిన వెండి ఈరోజు రూ.14 వేలు పెరిగి రూ.2,93,900కు చేరుకుంది. అంతర్జాతీయ మార్కెట్‌లోనూ బంగారం, వెండి ధరలు పెరుగుతున్నాయి. స్పాట్ గోల్డ్ ఔన్సు 5,080 డాలర్లు, వెండి 87.95 డాలర్ల వద్ద ట్రేడ్ అవుతున్నాయి. అమెరికా, ఇరాన్ దేశాల మధ్య ఉద్రిక్తతలు మళ్లీ పెరగడంతో సురక్షిత పెట్టుబడిగా భావించే బంగారం, వెండి వైపు ఇన్వెస్టర్లు దృష్టి సారించారు.

# తెలంగాణ మున్సిపల్ ఎన్నికల్లో బీజేపీ తరపున పవన్ కల్యాణ్ ప్రచారం

మొదటి పేజి తరువాయి

బీజేపీకి జనసేన అధినేత, ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ మద్దతు ప్రకటించారని తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు రాంచందర్ రావు ప్రకటించారు. పవన్ కల్యాణ్ తో తాను, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి సమావేశమయినట్టు రాంచందర్ రావు ఎక్స్ వేదికగా తెలిపారు. తెలంగాణ మున్సిపల్ ఎన్నికలతో పాటు పలు కీలక అంశాలపై తమ మధ్య చర్చ జరిగిందని వెల్లడించారు. మున్సిపల్ ఎన్నికల్లో బీజేపీకి పవన్ పూర్తి మద్దతు ప్రకటించారని... బీజేపీ తరపున ప్రచారం చేయడానికి అంగీకరించారని పేర్కొన్నారు. పవన్ మద్దతు తెలంగాణ బీజేపీకి తిరుగులేని బలాన్ని, వేగాన్ని ఇస్తుందని అన్నారు.

## అన్ బ్రాండెడ్ ముడి పొగాకుపై

# సున్నా శాతం సుంకం

మొదటి పేజి తరువాయి

ఈ నిర్ణయం వల్ల పొగాకు వాణిజ్యంలో పారదర్శకత పెరగడమే కాకుండా, సామాన్య రైతులకు మెరుగైన ధర లభిస్తుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. గతంలో బ్రాండ్ లేని ముడి పొగాకు విక్రయాలపై సరైన నిబంధనలు లేకపోవడంతో అధికారులు, రైతుల మధ్య తరచూ వివాదాలు తలెత్తేవి. పన్ను ఎగవేత ఆరోపణలతో రైతులు ఇబ్బందులు పడేవారు. తాజా గెజిట్ (నూ కోడ్ 2401) ద్వారా కేంద్రం క్లారిటీ ఇచ్చింది. రైతులు సంచుల్లో విక్రయించే ముడి పొగాకు, ప్యాకింగ్ లేని రీటైల్ విక్రయాలపై ఎలాంటి పన్ను ఉండదు. కంపెనీ బ్రాండ్ పేరుతో ప్యాక్ చేసిన పొగాకు, చిన్న చిన్న ప్యాకెట్ల రూపంలో అమ్మే ఉత్పత్తులపై మాత్రం 18 శాతం ఎక్సైజ్ సుంకం కొనసాగుతుంది. ముడి పొగాకు పేరుతో బ్రాండెడ్ ఉత్పత్తులను అక్రమంగా విక్రయించి పన్ను ఎగ్గొట్టే వారికి ఈ కొత్త మార్గదర్శకాలు అడ్డుకట్ట వేయనున్నాయి. ఈ నోటిఫికేషన్‌ను దేశవ్యాప్తంగా కఠినంగా అమలు చేయాలని కేంద్ర పరోక్ష పన్నులు, కస్టమ్స్ బోర్డును ఏపీ ప్రభుత్వం కోరింది. ఈ ఏడాది ఫిబ్రవరి 1వ తేదీ నుంచే ఈ మార్పులు అమల్లోకి వచ్చాయి. ముడి పొగాకు సరఫరా వ్యవస్థలో అడ్డంకులు తొలగిపోవడంతో ఎగుమతులు కూడా పెరిగే అవకాశం ఉందని రాష్ట్ర ఆర్థిక శాఖ వెల్లడించింది. దీనివల్ల ముఖ్యంగా ప్రకాశం, గుంటూరు, గోదావరి జిల్లాల్లోని లక్షలాది మంది పొగాకు రైతులకు నేరుగా ప్రయోజనం చేకూరనుంది. ఈ నిర్ణయం వల్ల మార్కెట్ యార్డుల్లో పొగాకు కొనుగోళ్లు మరింత వేగవంతం అయ్యే అవకాశం ఉంది. వ్యాపారులు పన్ను భయం లేకుండా నేరుగా రైతుల నుంచి సరుకు కొనుగోలు చేయవచ్చు.

## రాజ్యసభ స్థానాలు, నామినేటెడ్

# పదవుల భర్తీపై సమాలోచనలు

మొదటి పేజి తరువాయి

అందుకు తగిన చర్యలు తీసుకోవాలని ఇరువురు నేతలు ఓ అభిప్రాయానికి వచ్చారు. ఈ భేటీలో రాజకీయ అంశాలతో పాటు పరిపాలనాపరమైన విషయాలు కూడా ప్రస్తావనకు వచ్చాయి. త్వరలో ఖాళీ కానున్న నాలుగు రాజ్యసభ స్థానాల భర్తీపై నేతలు ప్రాథమికంగా చర్చించినట్లు సమాచారం. అలాగే, చాలాకాలంగా పెండింగ్‌లో ఉన్న నామినేటెడ్ పదవుల భర్తీ ప్రక్రియను వేగవంతం చేయాలని కూడా నిర్ణయించినట్లు తెలుస్తోంది. వివిధ కార్పొరేషన్లకు ఛైర్మన్లతో పాటు డైరెక్టర్ల నియామకంపై కూడా సమాలోచనలు జరిపారు. టీడీపీ, జనసేన, బీజేపీ మధ్య క్షేత్రస్థాయిలో సమన్వయం మరింత బలోపేతం చేయాల్సిన అవసరం ఉందని ఈ సమావేశంలో అభిప్రాయానికి వచ్చినట్లు తెలుస్తోంది. తిరుమల లడ్డూ ప్రసాదం వంటి అంశాలపై వైసీపీ సోషల్ మీడియాలో చేస్తున్న విష ప్రచారాన్ని సమష్టిగా తిప్పికొట్టాలని, ఇందుకోసం కూటమిలోని మూడు పార్టీల నేతలు కలిసి ఉమ్మడి మీడియా సమావేశాలు నిర్వహించాలని పవన్ సూచించినట్లు సమాచారం. రాబోయే 15 ఏళ్లు కూటమే అధికారంలో కొనసాగేలా పటిష్టమైన భవిష్యత్ కార్యాచరణ రూపొందించుకోవాలనే దిశగా కూడా వీరి మధ్య చర్చలు సాగినట్లు తెలుస్తోంది. కేబినెట్ భేటీకి ముందు చంద్రబాబు, పవన్ క్లుప్తంగా మాట్లాడుకున్నప్పటికీ, అన్ని అంశాలపై విపులంగా చర్చించేందుకు ప్రత్యేకంగా భేటీ అయ్యారు.

## సిరిసిల్లను కేటీఆర్

# నాశనం చేశారు

మొదటి పేజి తరువాయి

ఇప్పుడు కోర్టుల నుంచి నోటీసులు పంపిస్తున్నారని దుయ్యబట్టారు. నా జోలికి వస్తే నీ బతుకును రోడ్డుకీడుస్తా అని హెచ్చరించారు. నీ అరాచకాలు, నీ నీచ పనులు బయటపెడతానని అన్నారు. తనకు భయపడి సిరిసిల్లలోనే కేటీఆర్ మకాం వేశారని ఎద్దేవా చేశారు. ఓటుకు రూ. 5 వేల నుంచి రూ. 10 వేల వరకు ఇచ్చేందుకు కూడా సిద్ధంగా ఉన్నారని ఆరోపించారు. సిరిసిల్ల మున్సిపాలిటీలో బలవంతంగా ఏడు గ్రామాలను కలిపి... అక్కడి పేదలకు ఉపాధి హామీ పనులు లేకుండా చేశారని మండిపడ్డారు. సిరిసిల్లకు కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన నిధుల వివరాలను కేటీఆర్ సహా అందరికీ పంపిస్తామని తెలిపారు. మున్సిపల్ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థులను గెలిపించాలని... మీరు ఓటు వేస్తే, తాను సిరిసిల్లను అభివృద్ధి చేసి చూపిస్తానని చెప్పారు. పార్టీ ఫిరాయింపు ఎమ్మెల్యేల విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం రాజకీయ వ్యభిచారం చేస్తోందని సంజయ్ అన్నారు. పార్టీ మారినట్టు అన్ని ఆధారాలు ఉన్నప్పటికీ... స్పీకర్ కేసు కొట్టేయడం దారుణమని చెప్పారు. రాజ్యాంగబద్ధమైన స్పీకర్ స్థానంలో ఉండి... చరిత్రహీనులు కావద్దని సూచించారు.

## ఎమ్మెల్యేకు క్లీన్ చిట్ ఇవ్వడం

# ప్రజాస్వామ్యానికి గొడ్డలిపెట్టు

మొదటి పేజి తరువాయి

బీఆర్ఎస్ తరపున గెలిచిన ఎమ్మెల్యే, గాంధీ భవన్‌కు వెళ్లి కాంగ్రెస్ పార్టీ సమావేశంలో పాల్గొంటే అది పార్టీ ఫిరాయించినట్టు కాదా? అని ఆమె సూటిగా ప్రశ్నించారు. ఇంతకంటే బలమైన ఆధారాలు ఇంకేం కావాలని కవిత స్పీకర్‌ను నిలదీశారు. ఇటీవలి మున్సిపల్ ఎన్నికల్లో జగిత్యాలలో కాంగ్రెస్ పార్టీ బీ-ఫారాలను సదరు ఎమ్మెల్యేనే పంపిణీ చేసిన విషయం అందరికీ తెలిసిందేనని, ఆ విషయం స్పీకర్ దృష్టికి రాలేదా? అని ఆమె అన్నారు. ఆధారాలు లేవంటూ పిటిషన్‌ను కొట్టివేయడం వెనుక ఆంతర్యమేమిటని ప్రశ్నించారు. "రాజ్యాంగబద్ధమైన స్పీకర్ స్థానంలో ఉండి మీరు కాంగ్రెస్ పార్టీ నాయకుడిలా వ్యవహరిస్తున్నారని అనుకోవాలా? అదే నిజమైతే భారత రాజ్యాంగాన్ని, చట్టసభల ఔన్నత్యాన్ని మీరు ఎలా కాపాడగలుగుతారు?" అంటూ కవిత స్పీకర్ తీరును తప్పుబట్టారు. ఈ మేరకు ఆమె సోషల్ మీడియాలో స్పందించారు.

# మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్‌ను గెలిపించాలి

మొదటి పేజి తరువాయి

ఏర్పాటు చేసిన 'ప్రజా పాలన - ప్రజా విజయోత్సవ' సభలో సీఎం ప్రసంగించారు. "రేషన్ కార్డుల కోసం గతంలో పదేళ్ల పాటు ఎదురుచూడాల్సిన పరిస్థితి. ప్రస్తుతం రాష్ట్రంలో 3.17 కోట్ల మందికి 6 కిలోల చొప్పున సన్న బియ్యం ఇస్తున్నాం. సన్న బియ్యం వచ్చిన వారు కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయాలి. వరి ఉత్పత్తిలో మిర్యాలగూడ ఆసియాలోనే ముందుంది. మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్‌ను గెలిపించాలి. ఎన్నికల్లో కాంగ్రెస్‌కు ఎదురే లేదు.. విజయాన్ని అడ్డుకోలేరు. మిర్యాలగూడ మున్సిపాలిటీలో బీఆర్ఎస్ బీఫాం మీద పోటీ చేస్తున్న ఆడబిడ్డలకు కూడా ఆర్టీసీలో ఉచితంగా బస్సు ప్రయాణం కల్పించాం. సంక్షేమ పథకాల అమలులో ఎక్కడా వివక్ష చూపలేదు. రైతు రుణమాఫీ కింద 25.35 లక్షల మందికి రూ.21 వేల కోట్లు ఖర్చు చేశాం. రైతులకు గిట్టుబాటు ధరతో పాటు రూ.500 బోనస్ ఇస్తున్నాం. రైతు భరోసా కింద రూ.6వేల చొప్పున రూ.9వేల కోట్లు ఇచ్చాం. మున్సిపల్ ఎన్నికలు ముగిశాక రైతు భరోసా నిధులు జమ చేస్తాం. దేశంలో అత్యధికంగా రైతుల కోసం రూ.1.10 లక్షల కోట్లు ఖర్చు చేశాం. ఏప్రిల్‌లో కొత్త బడ్జెట్‌లో లక్షలాది ఇళ్లు పేదలకు ఇస్తాం. పేదల ఆత్మగౌరవం పెంచే బాధ్యత తీసుకుంటాం. నల్గొండ జిల్లాపై కోపంతో ఎస్ఎల్‌బీసీని పక్కనపెట్టారు. ఎస్ఎల్‌బీసీ ఆగిపోతే మామ, అల్లుళ్లు దావతు చేసుకున్నారు. నల్గొండ ప్రజలు ఫ్లోరైడ్ నీళ్లు తాగడానికి కారణం బీఆర్ఎస్. రెండేళ్లలో పూర్తి చేసే లక్ష్యంతో ఎస్ఎల్‌బీసీ పనులు చేపట్టాం. కేసీఆర్‌కు పోలీసులు నోటీసు ఇస్తే.. తెలంగాణ జాతికి ఇచ్చినట్టు చెబుతున్నారు" అని సీఎం విమర్శించారు.

## మా అభ్యర్థనను చేతగానితనంగా భావిస్తున్నారా?..

# పోలీసులపై బండి సంజయ్ ఫైర్

వేములవాడ: పద్ధతి మార్చుకోకపోతే వేములవాడలోనే కూర్చుంటా.. మీ డీజీపీ, ఎస్పీని ఇక్కడికి రప్పించాల్సి ఉంటుంది అంటూ.. సిరిసిల్ల పోలీసులను కేంద్ర మంత్రి బండి సంజయ్ హెచ్చరించారు. సిరిసిల్ల, వేములవాడలో జరిగిన మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో బండి సంజయ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా పోలీసుల తీరుపై విరుచుకుపడ్డారు. "వేములవాడ ఎమ్మెల్యే భాజపా కార్యకర్తలను బెదిరిస్తుంటే పోలీసులు వంతపాడతారా? మా రిక్వెస్ట్‌ను చేతగానితనంగా భావిస్తున్నారా? ఎన్నికలు ప్రశాంతంగా జరగాలని లేదా" అని హెచ్చరించారు. సిరిసిల్ల సీఐ క్రిష్ణ.. భాజపా నాయకులు, సిబ్బందిపై దాడి చేసి ఓవరాక్షన్ చేశారని బండి సంజయ్ మండిపడ్డారు. తక్షణమే విధుల్లోంచి తప్పించకపోతే తీవ్ర పరిణామాలుంటాయని హెచ్చరించారు.

### ఆ రెండు పార్టీలను నిలదీయండి

వేములవాడ మున్సిపాలిటీని భాజపా కైవసం చేసుకోవడం ఖాయం. నిధులిచ్చేది మోదీ... తెచ్చేది నేను. మరి కాంగ్రెస్, భారాసకు ఎందుకు ఓట్లేయాలి?కాంగ్రెస్ ఇచ్చిన హామీల్లో ఒక్కటైనా అమలు చేశారా?. మహిళలకు రూ.2500, తులం బంగారం, స్కూటీ ఇచ్చారా? అవ్వాతాతలకు రూ.4 వేల పెన్షన్ ఇచ్చారా? నిరుద్యోగులకు 2 లక్షల ఉద్యోగాలు భర్తీ చేశారా? నిరుద్యోగ భృతి ఇచ్చారా? పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో ప్రజల రక్తాన్ని పీల్చి పిప్పి చేశారు. కేంద్రం నిధులిస్తే కమీషన్లు దండుకున్నారు. మళ్లీ దొంగ హామీలతో కాంగ్రెస్, బీఆర్ఎస్ నేతలు మీ ముందుకు వస్తున్నారు. ఎందుకు ఓటేయాలంటూ ఆ రెండు పార్టీలను నిలదీయండి" అని బండి సంజయ్ పిలుపునిచ్చారు.

# రంగంలోకి ఉద్దండులు

మొదటి పేజి తరువాయి

అగ్రనేతలు రంగంలోకి దిగుతున్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఐదు రోజుల పాటు బహిరంగ సభల్లో పాల్గొంటారు, అవి ఎన్నికలు జరగని గ్రామీణ ప్రాంతాల్లో ఉంటాయి. భాజపా జాతీయ అధ్యక్షుడు నితిన్ నబీన్ . కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షా 8న నిర్మల్ రానున్నారు. భారాస మాత్రం ఆయా జిల్లాల్లోని మాజీ మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, మాజీ ఎమ్మెల్యేలకే ప్రచార బాధ్యతల్ని పూర్తిగా అప్పగించింది. పార్టీ ముఖ్యనేతలు కేటీఆర్, హరీశ్‌రావులు పర్యవేక్షించే అవకాశం ఉంది.కాంగ్రెస్... 2020లో జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో అప్పుడు రాష్ట్రంలో అధికారంలో ఉన్న భారాస అత్యధిక స్థానాలు గెల్చుకోగా.. ప్రస్తుతం అధికారంలో ఉన్న కాంగ్రెస్ అన్ని కార్పొరేషన్లు, అత్యధిక పురపాలక సంఘాలను దక్కించుకోవడానికి గట్టి ప్రయత్నం చేస్తోంది. లోక్‌సభ నియోజకవర్గాల వారీగా మంత్రులకు ఇన్‌ఛార్జి బాధ్యతలు అప్పగించింది. నోటిఫికేషన్ రాకముందు నుంచే మంత్రులతో పాటు పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్ నగరపాలక, పురపాలక సంస్థల్లో వివిధ కార్యక్రమాల్లో పాల్గొని ప్రచారానికి శ్రీకారం చుట్టారు. మంత్రులకు ఇప్పటికే దిశానిర్దేశం చేసిన ముఖ్యమంత్రి.. ఇన్‌ఛార్జి మంత్రుల పనితీరుకు ఈ ఎన్నికలు నిదర్శనంగా ఉంటాయని పేర్కొన్నట్లు తెలిసింది. దాంతో తమ నియోజకవర్గాల్లోని నగరపాలక, పురపాలక సంఘాలతోపాటు ఇన్‌ఛార్జులుగా ఉన్న చోట గెలిపించుకోవడానికి పెద్ద ఎత్తున ప్రచారానికి ఏర్పాట్లు చేసుకొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఎన్నికలు జరిగే నగరపాలక, పురపాలక సంస్థల్లో కాకుండా సమీపంలోని గ్రామీణ ప్రాంతాల్లో ఐదు రోజులపాటు రోజుకో సభలో పాల్గొనే అవకాశం ఉంది. బుధవారం మిర్యాలగూడకు సమీపంలోని గూడూరు గ్రామంలో జరిగే కార్యక్రమాలు, సభల్లో పాల్గొంటారు. ఏఐసీసీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌ఛార్జి మీనాక్షి నటరాజన్ వివిధ ప్రాంతాల్లో ఎన్నికల ప్రచారంలో పాల్గొననున్నారు. రెండేళ్లలో కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన, వచ్చే మూడేళ్లలో చేపట్టే కార్యక్రమాలు, అలాగే అభివృద్ధి పనులకు కేంద్రం నిధులివ్వకపోవడం, భారాస ప్రభుత్వ వైఫల్యాలపై ఎక్కువగా ప్రచారం చేయనుంది.

భాజపా... లోక్‌సభ ఎన్నికల్లో ఎనిమిది స్థానాలు గెలుచుకొన్న భాజపా, ప్రస్తుతం జరిగే అర్బన్ ఎన్నికల్లో మంచి ఫలితాలు సాధించాలన్న ప్రయత్నాల్లో ఉంది. ఏడు నగరపాలక సంస్థలకు ఎన్నికలు జరుగుతుండగా, ఇందులో మూడు చోట్ల భాజపా ఎంపీలున్నారు. నిజామాబాద్‌లో ఎంపీతో పాటు ఎమ్మెల్యే కూడా ఉండగా, కరీంనగర్ నుంచి కేంద్రమంత్రి బండి సంజయ్, మహబూబ్‌నగర్ నుంచి పార్టీ జాతీయ ఉపాధ్యక్షురాలు డి.కె.అరుణ ప్రాతినిధ్యం వహిస్తున్నారు. ఈ మూడింటిపై భాజపా పూర్తిగా దృష్టి కేంద్రీకరించగా, జాతీయ అధ్యక్షుడు నితిన్ నబీన్ బుధవారం మహబూబ్‌నగర్ సభలో పాల్గొననున్నారు. కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి, పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్‌రావు, ఎంపీ లక్ష్మణ్ తదితరులతోపాటు కేంద్రం నియమించిన త్రిసభ్య కమిటీ సభ్యులు కూడా ప్రచారంలో పాల్గొననున్నారు. కరీంనగర్‌పై బండి సంజయ్ పూర్తిగా దృష్టి కేంద్రీకరించారు. బూటకపు హామీలు, మోసపూరిత వాగ్దానాల పేరుతో రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలపై భాజపా ఛార్జిషీటు కూడా విడుదల చేసింది. అయితే పురపాలక సంఘాల్లో మాత్రం కొన్ని జిల్లాల్లోనే ఎక్కువగా దృష్టి కేంద్రీకరించే అవకాశాలున్నాయి. భారాస ఓటు బ్యాంకుకు గండి కొట్టేందుకు భాజపా గట్టిగా ప్రయత్నించే అవకాశం ఉంది.

# ఏలూరు జిల్లాలో 500 ఎకరాల్లో కోకో సిటీ

మొదటి పేజి తరువాయి

అందులో సాగు, ప్రాసెసింగ్, మార్కెటింగ్ సహా అన్నిటికి చోటు కల్పించాలని సూచించారు. లంబసింగిలో గిరిజనుల భాగస్వామ్యంతో కుంకుమ పువ్వు సాగుకు ముందుకొచ్చే సంస్థలకు అనుమతి ఇవ్వాలని ఆదేశించారు. త్వరలోనే మామిడి ప్రాసెసింగ్ పరిశ్రమల యజమానులతో సమావేశం నిర్వహించి వారి సమస్యలు పరిష్కరిస్తామని చెప్పారు. మంగళవారం సాయంత్రం ఆయన సచివాలయంలో వ్యవసాయ అనుబంధశాఖలపై సమీక్షించారు. 'ఆంధ్రప్రదేశ్‌ను అతిపెద్ద ప్రకృతి వ్యవసాయ క్షేత్రంగా మార్చే కార్యక్రమానికి త్వరలో శ్రీకారం చుట్టాలి. ప్రస్తుతం రాష్ట్రంలో 18 లక్షల మంది రైతులు 20 లక్షల ఎకరాల్లో ప్రకృతి వ్యవసాయం చేసేందుకు ముందుకు వచ్చారు. దీన్ని 2030-31 నాటికి 40 లక్షల మంది రైతులు, 50 లక్షల ఎకరాలకు విస్తరించాలి' అని చెప్పారు. 'ప్రకృతి ఉత్పత్తుల సాగు నాణ్యత తెలిసేలా సర్టిఫికేషన్, ట్రేసబిలిటీ సౌకర్యాలను జూన్ నాటికి కల్పించాలి. ప్రకృతి వ్యవసాయంపై సుభాష్ పాలేకర్‌తో రాష్ట్రమంతా శిక్షణ తరగతులు నిర్వహించాలి' అని సూచించారు. విజయవాడలో పీపీపీ విధానంలో పూల మార్కెట్ నిర్మాణానికి చంద్రబాబు ఆమోదం తెలిపారు. డిజి రైతుబజార్ యాప్‌ను ఆయన ఆవిష్కరించారు. వ్యవసాయ యంత్ర పరికరాలకు సంబంధించి ఏపీ ఏఐఎంఎస్ యాప్, కిసాన్ డ్రోన్ యాప్‌లను ప్రారంభించారు. ఇందులో 9,512 యంత్రాలు ఉన్నాయని, రైతులు తమకు అవసరమైనవి వీటిద్వారా బుక్‌చేసి తీసుకోవచ్చన్నారు. అమెరికా, యూరోపియన్ దేశాలతో వాణిజ్య ఒప్పందాల వల్ల రాష్ట్రం నుంచి రొయ్యలు, ఎండుమిర్చి, మామిడి, వరి, ప్రాసెస్డ్ ఫుడ్ ఎగుమతులు పెంచుకునేందుకు అవకాశం కలిగిందని, అయితే నాణ్యతా ప్రమాణాలు తప్పనిసరిగా పాటించాలని చంద్రబాబు చెప్పారు. ఎంవోయూ కుదుర్చుకున్న ఆహారశుద్ధి సంస్థలు త్వరితగతిన యూనిట్లు నెలకొల్పేలా చర్యలు తీసుకోవాలన్నారు. 'మామిడి, కోకో, జీడి, కొబ్బరి తోటల్లో అంతర పంటల సాగుకు అవకాశాలున్నాయి. రైతుల్ని ఆ దిశగా ప్రోత్సహించాలి. అరటి ఎగుమతుల్లో వెనకబడ్డాం. దానిపై దృష్టి పెట్టాలి' అని ఆదేశించారు. వ్యవసాయ అనుబంధ రంగాలకు సంబంధించి కేంద్ర విధానాలకు అనుగుణంగా రాష్ట్ర పాలసీలు ఉండాలని సూచించారు. 'కుప్పంలో పూల పండగ నిర్వహించిన విధంగానే.. రాష్ట్రంలో సాగయ్యే పంటలకు సంబంధించి వివిధ ప్రాంతాల్లో పండగలు నిర్వహించాలి.

# తెలంగాణలో సనాతన ధర్మంపై జరిగే దాడులను సహించేది లేదు

మొదటి పేజి తరువాయి

'విజయ సంకల్ప్' సమ్మేళనంలో ఆయన మాట్లాడుతూ, ముస్లిం ఓటు బ్యాంకు కోసం కాంగ్రెస్ ఆరాటపడుతోందని మండిపడ్డారు. రాష్ట్రంలో హిందూ దేవాలయాలపై దాడులు జరుగుతున్నా నోరు మెదపడం లేదని, ఆలయాల భూములు ఆక్రమిస్తున్నారని ఆరోపించారు. నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా ఎందరో పోరాడారని అన్నారు. హైదరాబాద్ విముక్తి కోసం సర్దార్ వల్లభాయ్ పటేల్ కృషి చేశారని అన్నారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం బుజ్జగింపు రాజకీయాలు చేస్తోందని ఆరోపించారు. వక్ఫ్ బోర్డును బలోపేతం చేసేందుకు చూస్తోందని అన్నారు. బలహీనవర్గాలకు న్యాయం జరగలేదని, ఎస్సీ, ఎస్టీ సంక్షేమ పథకాల నిధుల్లో ప్రభుత్వం కోత విధిస్తోందని ఆరోపించారు. ఇచ్చిన హామీలను అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని ఆరోపించారు.

## బడ్జెట్‌లో లోపాలు చెప్పగలరా?

# రాహుల్‌గాంధీకి నిర్మలా సీతారామన్ సవాల్

ఢిల్లీ: కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ కి కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ సవాల్ విసిరారు. కేంద్రం ప్రవేశపెట్టిన బడ్జెట్ సమగ్రంగా లేదని రాహుల్ చేసిన వ్యాఖ్యలపై సీతారామన్ మాట్లాడుతూ.. ఆయన చేసిన వ్యాఖ్యలకు ఎటువంటి ఆధారం లేదని అన్నారు. బడ్జెట్‌లో లోపాలు ఉన్నాయని చేస్తున్న ఆరోపణలను నిరూపించే అంశాలను కాంగ్రెస్ నేత తన ముందు నిలబడి చెప్పగలరా?అని సవాల్ చేశారు. ఆయన చేసిన వ్యాఖ్యలకు తగిన ఆధారాలు చూపించాలన్నారు. తమ ప్రభుత్వం యువత నైపుణ్యం, వ్యవస్థాపకత, కృత్రిమ మేధస్సు వంటి అభివృద్ధి చెందుతున్న సాంకేతికతలపై బడ్జెట్ లో ప్రధానంగా దృష్టి సారించిందని నిర్మలా సీతారామన్ తెలిపారు. దేశంలో అభివృద్ధి చెందుతున్న కార్మిక మార్కెట్ అవసరాలను తీర్చడానికి వ్యవసాయం, గ్రామీణ ఉపాధి, యువతకు ఉపాధి శిక్షణ కేంద్రాలు వంటి వాటి ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. కేంద్ర ప్రభుత్వం ఇటీవల ప్రవేశపెట్టిన బడ్జెట్‌పై రాహుల్ గాంధీ ఇటీవల తీవ్ర వ్యాఖ్యలు చేశారు. కేంద్రం ప్రవేశపెట్టిన బడ్జెట్ సమగ్రంగా లేదని.. దేశం ఎదుర్కొంటున్న నిజమైన సంక్షోభాలపై దృష్టి సారించలేకపోయిందని పేర్కొన్నారు. యువతకు ఉద్యోగాలు లేవని, తయారీ రంగం పతనమవుతోందని ఆరోపించారు. పెట్టుబడిదారులు పెట్టుబడులను ఉపసంహరించు కుంటున్నారన్నారు. రైతుల ఇబ్బందులు, ప్రపంచ దేశాల నుంచి తగులుతున్న ఎదురు దెబ్బలు వంటి అంశాలను ప్రభుత్వం పట్టించుకోలేదన్నారు.

## ఏపీ హైకోర్టులో అంబటి రాంబాబు

# క్వాష్ పిటిషన్.. విచారణ వాయిదా

ముఖ్యమంత్రి చంద్రబాబుపై అనుచిత వ్యాఖ్యల కేసులో అరెస్టయిన మాజీ మంత్రి అంబటి రాంబాబు ఏపీ హైకోర్టును ఆశ్రయించారు. తనపై నమోదు చేసిన కేసును రద్దు చేయాలని (క్వాష్) కోరుతూ ఆయన దాఖలు చేసిన పిటిషన్‌పై గురువారం న్యాయస్థానం విచారణ చేపట్టింది.విచారణ సందర్భంగా అంబటి తరఫు న్యాయవాది వాదనలు వినిపిస్తూ.. ఆయనపై నమోదు చేసిన కేసును కొట్టివేయాలని, రిమాండ్ విధించడం చట్టవిరుద్ధమని కోర్టుకు తెలిపారు. వాదనలు విన్న న్యాయస్థానం, ఈ పిటిషన్‌పై పూర్తి వివరాలతో కౌంటర్ దాఖలు చేయాలని పోలీసులను ఆదేశించింది. అనంతరం, తదుపరి విచారణను ఈ నెల 11వ తేదీకి వాయిదా వేసింది.మరోవైపు, అంబటి కస్టడీ, బెయిల్, జైలులో సౌకర్యాలకు సంబంధించిన పిటిషన్‌పై గుంటూరు కోర్టులో కూడా విచారణ జరిగింది.

## రేవంత్ రెడ్డికి ఇచ్చిన సర్టిఫికెట్ వెనక్కి తీసుకోవాలని

# హార్వర్డ్ వర్సిటీకి లేఖ పంపాను: ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ప్రపంచ ప్రఖ్యాత హార్వర్డ్ యూనివర్సిటీ ఇటీవల జారీ చేసిన సర్టిఫికెట్‌పై తీవ్ర వివాదం రేగింది. ఈ సర్టిఫికెట్‌ను తక్షణమే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేస్తూ, అదే యూనివర్సిటీ పూర్వ విద్యార్థి, బీఆర్ఎస్ నేత డాక్టర్ ఆర్.ఎస్. ప్రవీణ్ కుమార్ గురువారం హార్వర్డ్ అధ్యక్షుడికి, డీన్‌కు ఘాటైన ఈ-మెయిల్ పంపారు. దేశంలోనే అత్యధికంగా 89 క్రిమినల్ కేసులు ఎదుర్కొంటున్న, ఓటుకు నోటు కేసులో ఏసీబీకి రెడ్ హ్యాండెడ్‌గా దొరికి జైలు జీవితం గడిపిన వ్యక్తికి హార్వర్డ్ సర్టిఫికెట్ ఇవ్వడంపై ఆయన తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.ప్రవీణ్ కుమార్ తన లేఖలో సీఎం రేవంత్ రెడ్డి ట్రాక్ రికార్డును ప్రస్తావిస్తూ తీవ్రమైన ఆరోపణలు చేశారు.

## భూసార పరీక్షా ఫలితాల కార్డుపై అవగాహనా కార్యక్రమం



**యర్రగొండపాలెం ఫిబ్రవరి 05 (అఖండ భూమి న్యూస్):** యర్రగొండపాలెం మండలంలోని బోయలపల్లి, కాశి కుంట తండా, మొగుళ్లపల్లి, మిల్లంపల్లి గ్రామాల్లో మండల వ్యవసాయధికారి కె. నీరజ ఆధ్వర్యంలో ఒంగోలు జిల్లా వనరుల కేంద్రం వ్యవసాయాధికారి వి.వి. శేషమ్మ భూసార పరీక్షా ఫలితాల కార్డుపై అవగాహనా కార్యక్రమం నిర్వహించినారు. వ్యవసాయాధికారి వి. వి. శేషమ్మ మాట్లాడుతూ భూసార పరీక్షా ఫలితాల కార్డు మరియు నేల ఆరోగ్యం గురించి వివరించి వీటి ఆధారంగా వివిధ పంటలలో ఎరువుల యాజమాన్యం, సేంద్రియ మరియు జీవన ఎరువుల ప్రాముఖ్యత, వాటి వాడకం, పంట అవశేషాలను కాల్చడం వలన కలిగే నష్టాలు గురించి వివరించారు. భూసార పరీక్షల ఆధారం గా రసాయనిక ఎరువులు వాడాలని, పంటలు వేసేముందు పచ్చిరొట్ట ఎరువులు జనము, జీలుగ, పిల్లిపెసర వేసుకొని పూత సమయంలో భూమిలో కలియ దున్నుకొంటే భూసారం వృద్ధి చెంది కర్బన శాతం పెరిగి నేల సారవంతం అవుతుందని తెలిపారు. మండల వ్యవసాయాధికారి కె. నీరజ వ్యవసాయ పథకాలు, ఎ. పి. ఎఫ్. ఆర్ మొబైల్ యాప్ గురించి వివరించారు. అనంతరం నేల ఆరోగ్యం, భూసార పరీక్షా విధానం, ఫలితాల వివరణ,సమస్యత్మక భూములను బాగు చేయుట, జీవన ఎరువుల గురించిన కరదీపికలను రైతులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ాజుా టి. పొట్టయ్య, ఆ యా గ్రామాల వి. ఎ. ఎ.లు, మరియు రైతులు పాల్గొన్నారు.

## శ్రీశైల దేవస్థానం నిర్వహిస్తున్న అన్న ప్రసాదం వితరణ పథకానికి భక్తుల విరాళం



**శ్రీశైలం ఫిబ్రవరి 05 (అఖండ భూమి న్యూస్):** దేవస్థానం నిర్వహిస్తున్న అన్న ప్రసాద విత రణ పథకానికి,లక్ష్మి నారాయణ రెడ్డి , హైదరాబాద్ వారు ఈ విరాళం రూ. 1,00,000/-లను అందజేశారు. ఈ మొత్తాన్ని పర్యవేక్షకులు కె. శివప్రసాదుకు అందజేయడం జరిగింది. దాతకు తగు రశీదు, ప్రసాదాలు, శేషవస్త్రం అందజేయబడ్డాయి.

## రైతులకుపట్టాదారు పాసు పుస్తకాలను అందజేసిన గోవిందు



**పుల్లల చెరువు ఫిబ్రవరి 05 (అఖండ భూమి న్యూస్):** పుల్లలచెరువు మండలం ఐటివరం గ్రామపంచాయతీ పరిధిలోని చౌటపాచర్ల గ్రామంలో ఎర్రగొండపాలెం నియోజకవర్గ టిడిపి ఇన్చార్జి- గూడూరి ఎరిక్షన్ బాబు ఆదేశాల మేరకు ప్రభుత్వ రాజముద్రలతో ఉన్న పట్టాదారు పాసు పుస్తకాలను రైతులకు అందజేసిన పుల్లలచెరువు మండల టిడిపి అధ్యక్షులు పోట్ల గోవిందుఈ కార్యక్రమం లో టిడిపి నాయకులు నల్లపాటి ఏడుకొండలు (మందులు కొట్టు ) సిద్ధన పాలెం సుబ్బారావు, సంజీవరెడ్డి, మాకం గోవిందయ్య, సబగాని పెద్దఈశ్వరయ్య, మాకం నారాయణ, మాకం వాసు, నరేందర్ రెడ్డి, తదితర టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆర్థిక ,సైబర్ నేరాలు, ఆన్లైన్ మోసాలు, అక్షరాస్యత పట్ల అవగాహన అవసరం

సామాజిక కార్యకర్త అర్జున్ రెడ్డి



**కొయ్యూరు అల్లూరు జిల్లా ఫిబ్రవరి 05 (అఖండ భూమి న్యూస్):,** కొయ్యూరు మండలం, బంగారంపేట పంచాయతీ కేంద్రంలో 6 రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన అక్షరాంధ్ర, కొయ్యూరు ఆర్బీఐ ఆర్థిక అక్షరాస్యత కేంద్రం సొసైటీ ఫర్ సోషల్ ట్రాన్స్ఫర్మేషన్ సంస్థ బంగారంపేట సచివాలయం ఆవరణలో గురువారం అవగాహన కార్యక్రమాలను వెల్ఫేర్ అసిస్టెంట్ కె రాజుబాబు, అధ్యక్షతన నిర్వహించారు ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి, సామాజిక కార్యకర్త అర్జున్ రెడ్డి మాట్లాడుతూ... ప్రజలు సైబర్ నేరాలు, ఆన్లైన్ మోసాలు, ఆర్థిక మోసాల పట్ల విధిగా అవగాహన అవసరం అని, డ్వాక్రా రుణాల ద్వారా చిరు వ్యాపారాలు చేసినట్లయితే, ఆర్థికంగా ఎదిగేందుకు అవకాశం ఉంటుందని అన్నారు. 18 నిండిన ప్రతీ ఒక్కరూ ప్రధానమంత్రి జీవన్ జ్యోతి బీమా యోజన, ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన ఈ రెండు ఇన్సూరెన్స్ పాలసీలను విధిగా చేయించుకున్నట్లయితే, ఏ కారణం చేతనైనా మరణించినా... కుటుంబానికి 2 లక్షల రూపాయలు ఆర్థిక భరోసా కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో బ్యాంకులు కల్పిస్తాయని అన్నారు. అదే విధంగా ప్రజల నుంచి నిరక్షరాస్యత రూపుమాపేందుకు అక్షరాస్యతపై అవగాహన కార్యక్రమాలు రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వం ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతుందని వెల్ఫేర్ అసిస్టెంట్ కె రాజు బాబు అన్నారు. ప్రతీ ఒక్కరికీ అక్షర జ్ఞానం ఉండాలని, రాయడం, చదవడం రావాలని, అందుచేత నిరక్షరాస్యులైన ప్రజల డేటా సేకరణ చేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్థిక అక్షరాస్యత కేంద్రం కొయ్యూరు ఆర్బీఐ ఆర్థిక అక్షరాస్యత కేంద్రం, సొసైటీ ఫర్ సోషల్ ట్రాన్స్ఫర్మేషన్ సంస్థ కౌన్సిలర్స్ కె లోవరాజు, ఎస్ శోభన్ బాబు, మహిళా పోలీస్ మణి, సర్వేయర్ రామరాజు, 6 గ్రామాల నుంచి వందమందికి పైగా ప్రజలు కార్యక్రమంలో పాల్గొన్నారు.

## అమరావతి బయలుదేరిన నీటి సంఘాల నాయకులు



**కాట్రేనికోన ఫిబ్రవరి 05 (అఖండ భూమి న్యూస్):** ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గురువారం మధ్యాహ్నం అమరావతిలో నీటి సంఘాల నాయకులను ఉద్దేశించి ప్రసంగించనున్నారు. ఈ మేరకు అందిన ఆహ్వానంతో కాట్రేనికోన మండలంలోని నీటి సంఘాల అధ్యక్షులు ఈ సమావేశానికి బయలుదేరి వెళ్లారు. కాట్రేనికోన నీటి సంఘం చైర్మన్ ఆకాశం శ్రీనివాస్ ఆధ్వర్యంలో వాసంశెట్టిరాజేశ్వరరావు, బండారు ఏసు, ఇసుకపట్ల వెంకటరమణ, రంగరాజు మొదలైన వారు తరలి వెళ్లారు.

## గో సంరక్షణ పథకానికి భక్తుల విరాళం



**శ్రీశైలం ఫిబ్రవరి 05 (అఖండ భూమి న్యూస్):** సి .శ్రీరామమూర్తి, గన్నవరం, కృష్ణా జిల్లా వారు గోసంరక్షణ పథకానికి విరాళం రూ. 1,23,456/-లను అందజేశారు. ఈ మొత్తాన్ని పర్యవేక్షకులు టి హిమబిందుకు అందజేయడం జరిగింది. దాతకు తగు రశీదు, ప్రసాదాలు,శేషవస్త్రం అందజేయబడ్డాయి. ఈ కార్యక్రమములో పర్యవేక్షకులు పి. దేవిక కూడాఉన్నారు.

## గిరిజనులకు నివేశ స్థలాలు మంజూరు చేయాలి సిపిఐ డిమాండ్



**పుల్లల చెరువు ఫిబ్రవరి 05 (అఖండ భూమి న్యూస్):** పుల్లలచెరువు మండలంలోని చిన్న పిఆర్సి తండా గిరిజనులకు ఇంటి స్థలాలు మంజూరు చేయాలనీ గురువారం నాడు మండల తాసిల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు ఈ సందర్భంగా చిన్న పిఆర్సి తండా నివాసులు భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ మండల కార్యదర్శి జి గురునాథం నాయకత్వంలో నిర్వహించారు చిన్న పిఆర్సి తండా సిపిఐ శాఖ కార్యదర్శి దేవసోతు మంత్ర నాయక్ మాట్లాడుతూ అనేక సంవత్సరాలుగా నివాసముంటున్నప్పటికీ మా గ్రామ ప్రజలకు ఇంటి స్థలాలు లేక సరైన ఇల్లు లేక పూరి గుడిసెల్లో ఎండకు ఎండుతూ వానకు తడుస్తూ దుర్భార జీవితాలు గడుపుతున్నామని ఆయన ఈ సందర్భంగా మాట్లాడారు రెండు సంవత్సరాల నుండి జిల్లా కలెక్టర్ గారికి విన్నవించుకున్నప్పటికి ని ఎలాంటి ఫలితం లేదని ఇప్పుడైనా ప్రభుత్వం స్పందించే మా బాధలు గుర్తించే మాకు నివాసయోగమైన ఇంటి స్థలాలు మంజూరు చేయాలని మరియు నిలువ నీడలేని మాకు ప్రభుత్వం బిల్డింగులు నిర్మించి ఇవ్వాలని ఆయన అన్నారు .ఈ సందర్భంగా దళిత హక్కుల పోరాడు సమితి జిల్లా కార్యదర్శి పూర్ణకంటి తిరుమలయ్య మాట్లాడుతూ చిన్న పిఆర్సి తండా నివాసులకు ఇంటి స్థలాలు వెంటనే మంజూరు చేసి ప్రభుత్వమే వాళ్లకు ఇల్లు నిర్మించి ఇవ్వాలని దళిత హక్కులు పోరాట సమితి డిమాండ్ చేయడం చేశారు, ఈ సందర్భంగా గ్రామస్తులతో కలిసి భారత కమ్యూనిస్టు పార్టీ నాయకులు డిప్యూటీ తాసిల్దార్ పుల్లారెడ్డి కి సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని అందచేశారు ఈ సందర్భంగా డిప్యూటీ తాసిల్దార్ మాట్లాడుతూ ఉన్నతాధికారులతో మాట్లాడి త్వరలో మీ సమస్యను పరిష్కరిస్తామని 10వ తేదీ గ్రామాన్ని సందర్శించి అర్హులైన వారికి ఇంటి స్థలాలు మంజూరు చేస్తామని అన్నారు ఈ కార్యక్రమంలో చిన్న పిఆర్సి తండా నివాసులు బాణావత్ మేగ్లీ భాయ్ భారతి భాయ్ పీకే బాయ్ ఆత్మా నాయక్ వస్త్రం నాయక్ హనుమాన్ నాయక్ చిన్న పిఆర్సి తండావాసులు తదితరులు పాల్గొన్నారు

## 9న ఏపీఓ ఆఫీస్ ల ముందు జరిగే ధర్నా కార్యక్రమాన్ని జయప్రదం చేయండి



**యర్రగొండపాలెం ఫిబ్రవరి 05 (అఖండ భూమి న్యూస్):** ఉపాధి కూలీలకు నష్టం చేసే విబి జి-రామ్-జి చట్టాన్ని రద్దు చేసి, పాత చట్టాన్ని కొనసాగించాలని కోరుతూ ఈ నెల 9న ఏపీఓ ఆఫీస్ లో ముందు నిర్వహించే ధర్నా కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి బాణాల రామయ్య పిలుపునిచ్చారు. గురువారం స్థానిక సీపీఐ కార్యాలయంలో గోడ పత్రికలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రామయ్య మాట్లాడుతూ ఫిబ్రవరి 1 నుంచి 8 వరకు సీపీఐ, వ్యవసాయ కార్మిక సంఘం, మహిళా సమైక్య ఆధ్వర్యంలో గ్రామాల్లో ప్రచారం ఆందోళనలు నిర్వహిస్తామని తెలిపారు. ప్రతి గ్రామంలో ఉపాధి హామీ పనులు కల్పించి వలసలు ఆపాలన్నారు. ఉపాధి హామీని వ్యవసాయంతో పాటు ఇతర రంగాలకు అనుసంధానం చేయరాదు. కుటుంబ జాబ్ కార్డుతో నిమిత్తం లేకుండా ప్రతి వయోజనుడికి విడిగా జాబ్ కార్డు ఇవ్వాలన్నారు. పని అడిగిన వారికి 200 రోజులు పనిదినాలు కల్పించాలన్నారు. రోజు కూలి 700/- రూపాయలు ఇవ్వాలన్నారు. వేతనాల చెల్లింపులు అలస్యం అయితే వడ్డీతో చెల్లించాలన్నారు. ప్రతి గ్రూపుకు పని కల్పించాలన్నారు. పని కల్పించకపోతే ఉపాధి భృతిగా సంవత్సరంలో ప్రతి కూలీకి రూ.12 వేలు అందించాలన్నారు. ఉపాధి హామీలో యంత్రాలను, కాంట్రాక్టర్లను నిషేధించాలన్నారు. 100 రోజులు పని పూర్తిచేసుకున్న ప్రతి ఉపాధి కూలీకి పథకంలో చూపెట్టిన విధంగా పనిముట్లు ఇవ్వాలన్నారు. పని ప్రదేశాలలో టెంట్లు, మెడికల్ కిట్లు అందుబాటులో ఉంచాలన్నారు. ఎండాకాలంలో మజ్జిగ సరఫరా చేయాలన్నారు. మేట్ల వ్యవస్థ తీసుకువచ్చి వారికి గుర్తింపు కార్డులు అందజేసి రోజుకు 5 రూపాయలు పారితోషికం ఇవ్వాలన్నారు. పెండింగ్లో ఉన్న పాత బకాయిలు తక్షణం విడుదల చేయాలన్నారు. పని ప్రదేశంలో ప్రమాదాల్లో మరణిస్తే 10 లక్షల రూపాయలు ఎక్స్గ్రేషియా ఇవ్వాలన్నారు. వడదెబ్బపాలైతే మెరుగైన ఆరోగ్య సేవలు అందించి కోలుకునే వరకు ఉపాధి వేతనాలు అందించాలన్నారు. ఉపాధి హామీలో రాష్ట్ర మానిటరింగ్ కమిటీ ఏర్పాటుచేసి, పథకం అమలుకు కృషిచేస్తున్న వ్యవసాయ కార్మిక సంఘాల ప్రతినిధులను చేర్చాలన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కెవి కృష్ణ గౌడ్, మండల కార్యదర్శి మన్నె సాంబశివరావు, వై వెంకట శివయ్య, దోర్నాల మండల కార్యదర్శి పి. తిరుమలయ్య, యోగయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఎడ్ల పెంపకం, బలప్రదర్శన పోటీలంటే రైతులకు ఎంతో మక్కువ : ప్రత్తిపాటి

అంతరించిపోతున్న ఒంగోలు జాతి ఎడ్ల పోషణ భారమైనప్పటికీ ఒక లక్ష్యంతో కొనసాగిస్తున్నారు...

నాదెండ్లలో నిర్వహిస్తున్న ఎడ్ల బండ్ల లాగు పోటీలకు ముఖ్య అతిథిగా మాజీమంత్రి ప్రత్తిపాటి.





**చిలకలూరిపేట ఫిబ్రవరి 05 (అఖండ భూమి న్యూస్):** నాదెండ్లలో వేంచేసి ఉన్న శ్రీ నందికుంట విఘ్నేశ్వర స్వామి దేవస్థానం వార్షికోత్సవం సందర్భంగా కనుల పండువగా ఏర్పాటు చేసిన ఎడ్ల బలప్రదర్శన పోటీలకు బుధవారం రాత్రి ముఖ్య అతిథిగా మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నందికుంట విఘ్నేశ్వర స్వామి వారిని దర్శించుకొని అనంతరం ఎడ్ల నిర్వాహకులకు జ్ఞాపికలు అందజేసి అభిమానులు తెలిపారు. ప్రత్తిపాటి మాట్లాడుతూ మాట్లాడుతూ... ఎడ్ల పోషణ, వాటి బలప్రదర్శన పోటీలంటే ముఖ్యమంత్రి చంద్రబాబుకి ఎంతో మక్కువన్నారు. గతంలో ఎడ్ల పందేలపై నిషేధం కోరుతూ కొందరు కోర్టులను ఆశ్రయించి, వాటిని నిలిపివేయించారన్నారు. రైతులు అమితంగా ఇష్టపడే పోటీల నిలుపుదలను సవాల్ చేస్తూ, తాను వ్యవసాయమంత్రిగా ఉన్నప్పుడు ముఖ్యమంత్రి చంద్రబాబు సూచనలు, సహకారంతో ఎడ్ల పందేలను తిరిగి కొనసాగించేలా చేసినట్టు, నాటి అంశాలు తలుచుకుంటే నేటికీ గర్వకారణంగా ఉంటుందని ప్రత్తిపాటి పేర్కొన్నారు. పందేలపై న్యాయస్థానాలు విధించిన న్యాయపరమైన అడ్డంకుల్ని అధిగమించి మరలా రైతుల సంతోషం కోసం అవి నిర్వహించేలా చేసినట్టు ప్రత్తిపాటి తెలిపారు. ఎడ్ల పోషణలో వ్యయప్రయాసలు అధికంగా ఉన్నప్పటికీ ఒక లక్ష్యంతో ఒంగోలు జాతి ఎద్దు అంతరించిపోకుండా కాపాడుతున్న ప్రతి ఒక్కరికీ ప్రత్తిపాటి కృతజ్ఞతలు తెలిపారు. పల్లెలు మెచ్చే, రైతులకు నచ్చే ఎడ్ల బలప్రదర్శన పోటీలకు మరింత ప్రాచుర్యం, ప్రాధాన్యం దక్కేలా తమవంతు కృషి చేస్తామని ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టిడిపి సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు, సొసైటీ చైర్మన్ నల్లమోతు హరిబాబు, వలేటి హిమవంతరావు, కోటేశ్వరరావు, తుబాటి శ్రీహరి, గ్రామ నాయకులు, నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

## కొండవీడును ప్రపంచ ప్రసిద్ధ పర్యాటక కేంద్రంగా మార్చాలన్నదే ముఖ్యమంత్రి ఆశయం : ప్రత్తిపాటి

7, 8 తేదీల్లో నిర్వహించే ఉత్సవాలకు ప్రత్యేక అతిథులుగా కేంద్ర రాష్ట్ర మంత్రులు, పలువురు శాసనసభ్యులు.

రెండురోజులు పర్యాటకులకు గొప్ప అనుభూతినిచ్చే వినోద, సాంస్కృతిక కార్యక్రమాలు

జిల్లా కలెక్టర్, ఇతర ప్రధానాధికారులు, కూటమి నాయకులతో కలిసి కొండవీడు ఫెస్ట్ : 2026 2కె రన్ లో పాల్గొన్న మాజీమంత్రి.







**చిలకలూరిపేట ఫిబ్రవరి 05 (అఖండ భూమి న్యూస్):** ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడి ఆధ్వర్యంలో 2019 ఫిబ్రవరిలో కొండవీడు ఉత్సవాలు నిర్వహించామని, మరలా ఇన్నేళ్ల తర్వాత అప్పటికంటే ఘనంగా భావితరాలకు కొండవీడు చారిత్రక గొప్పతనం తెలిసేలా 7, 8 తేదీల్లో ఉత్సవాలకు శ్రీకారం చుట్టామని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు. గురువారం కొండవీడు ఫెస్ట్ -2026 ప్రచార కార్యక్రమంలో భాగంగా చిలకలూరిపేట పట్టణంలో నిర్వహించిన 2కె రన్ లో ప్రత్తిపాటి పాల్గొన్నారు. పల్నాడు జిల్లా కలెక్టర్ కృతికాశుక్లా, డీ.ఎఫ్.ఓ, ఇతర ప్రధానాధికారులు, కూటమినాయకులతో కలిసి రన్ లో పాల్గొన్న అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. రెడ్డిరాజుల ఘనచరిత్రకు ప్రతీక అయిన కొండవీడు కోట గొప్పతనం భావితరాలకు తెలియచేయాలన్న ఆలోచనతోపాటు, కోటను ప్రపంచ ప్రసిద్ధ పర్యాటక, ఆధ్యాత్మిక కేంద్రంగా మార్చాలన్న ముఖ్యమంత్రి చంద్రబాబు ఆశయంలో భాగంగా భారీ ఎత్తున కొండవీడు ఉత్సవాలను నిర్వహించనున్నట్టు ప్రత్తిపాటి పేర్కొన్నారు. గతంలో ఎన్నడూ చూడని, అనుభూతి చెందని ప్రత్యేక కార్యక్రమాలు ఉత్సవాల్లో ఏర్పాటు చేశామన్నారు. కొండ పైన, దిగువన పర్యాటకుల ఆనందమే లక్ష్యంగా వివిధ వినోద, సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేసినట్టు ప్రత్తిపాటి చెప్పారు.

**ఉత్సవాల ప్రారంభ వేడుకలకు ప్రత్యేక అతిథులుగా...**

కొండవీడు ఉత్సవాల ప్రారంభ వేడుకలకు ప్రత్యేక అతిథులుగా కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, రాష్ట్ర దేవాదాయ శాఖమంత్రి ఆనం రామనారాయణ రెడ్డి రానున్నారని ప్రత్తిపాటి చెప్పారు. వారితో పాటు ఎంపీ లావు శ్రీ కృష్ణదేవరాయలు కార్యక్రమంలో ప్రత్యేక ఆకర్షణగా నిలవనున్నారని ప్రత్తిపాటి తెలిపారు. 7వ తేదీ సాయంత్రం చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు, పలువురు శాసనసభ్యులు వేడుకల్లో సందడి చేస్తారన్నారు.

8వ తేదీ ఉదయం రాష్ట్ర పర్యాటక శాఖమంత్రి కందుల దుర్గేశ్, రోడ్లు భవనాల శాఖా మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి విచ్చేస్తారని, సాయంత్రం డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణరాజు, రెవెన్యూ శాఖమంత్రి అనగాని సత్యప్రసాద్, మాజీమంత్రి గంటా శ్రీనివాసరావులు ప్రత్యేక అతిథులుగా విచ్చేయనున్నట్టు ప్రత్తిపాటి పేర్కొన్నారు. వీరే కాకుండా మరికొందరు ప్రజాప్రతినిధులు ఉత్సవాల్లో పాల్గొని సందడి చేస్తారని ఆయన చెప్పారు. డైనమిక్ కలెక్టర్ కృతికా శుక్లా ఆధ్వర్యంలో, కొండవీడు ఉత్సవాలతో పాటు కోటప్పకొండ తిరునాళ్ల కార్యక్రమాలు ప్రజలు మెచ్చేలా ఈ ఏడాది భారీస్థాయిలో జరగనుందని ప్రత్తిపాటి తెలిపారు. 2 కె మారథాన్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్, ఇతర అధికారులు, వివిధ విద్యాసంస్థల విద్యార్థులు, ప్రజలకు ప్రత్యేక అభినందనలు తెలియచేస్తున్నట్టు ప్రత్తిపాటి చెప్పారు.

**పర్యాటకుల ఆనందానికి లోటు లేకుండా కార్యక్రమాలు : జిల్లా కలెక్టర్ కృతికా శుక్లా**

సీఆర్డీఏ పరిధిలో మంచి పర్యాటక ప్రాంతంగా కొండవీడు కోట నిలవనుందని, 7, 8 తేదీల్లో నిర్వహించే కొండవీడు ఉత్సవాల విశిష్టతను తెలియచేసేలా నేడు పట్టణంలో భారీస్థాయిలో 2కె రన్ నిర్వహించామని జిల్లా కలెక్టర్ శ్రీమతి కృతికా శుక్లా తెలిపారు. హెలికాప్టర్ రైడ్, బోటింగ్, హర్స్ రైడింగ్, కయాకి, ఫ్లవర్ షో, కల్చరల్ షోలు ఏర్పాటు చేశామని, పర్యాటకుల ఆనందానికి లోటులేకుండా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని కలెక్టర్ చెప్పారు. 2కె రన్ లో ప్రారంభించిన ప్రత్తిపాటి, కలెక్టర్ బుల్లెట్ లపై కూర్చొని విద్యార్థుల్ని ఉత్సాహపరిచారు. రన్ ప్రారంభానికి ముందే కొండవీడు ఫెస్ట్ -2026 ప్రచార స్టిక్కర్స్, గోడ ప్రతుల్ని ప్రత్తిపాటి, కలెక్టర్, వివిధ విభాగాల అధికారులు ఆవిష్కరించారు.

**ఈ కార్యక్రమంలో డిఎఫ్ వో**

కృష్ణప్రియ, ఆర్డీవో మధులత, మార్కెట్ యార్డ్ చైర్మన్ షేక్ కరిముల్లా, రాష్ట్ర సాంస్కృతిక విభాగ నాయకులు కందిమల్ల సాంబశివరావు, మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని, మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ తేళ్ల సుబ్బారావు, పట్టణ అధ్యక్షులు పఠాన్ సమాధ్ ఖాన్, ప్రధాన కార్యదర్శి మద్దుమాల రవి, మున్సిపల్ కమిషనర్ పతి శ్రీహరిబాబు , డిఇ అబ్దుల్ రహీమ్, టీడీపీ నాయకులు,ఇనగంటి జగదీష్, అమరా రమాదేవి, బేరింగ్ మౌలాలి, మద్దిబోయిన శివ, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ పిల్లి కోటేశ్వరరావు, బీజేపీ నాయకులు నెల్లూరి రంజిత్, ప్రముఖ వైద్యులు కొమ్మినేని వీరశంకరరావు, మున్సిపల్ కౌన్సిలర్లు, కూటమి నాయకులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## సింగల్ విండో చైర్మన్ గా ఎన్నికైన చనుగొండ్ల శ్రీరాములు





**డోన్ ప్రతినిధి గణేష్, ఫిబ్రవరి 05 (అఖండ భూమి న్యూస్):** డోన్ ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన సింగిల్ విండో చైర్మన్గా ఎన్నికైన శ్రీ చనుగొండ్ల శ్రీరాములు గారు మరియు కమిటీ సభ్యుల ప్రమాణ స్వీకార కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గౌరవనీయులు డోన్ శాసనసభ్యులు శ్రీ కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి హాజరై, నూతనంగా బాధ్యతలు చేపట్టిన చైర్మన్ మరియు కమిటీ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, రైతుల అభివృద్ధే లక్ష్యంగా సహకార సంఘాలు పనిచేయాలని, ప్రభుత్వం రైతు సంక్షేమానికి అనేక కార్యక్రమాలు అమలు చేస్తోందని తెలిపారు. డోన్ ప్రాంత రైతులు ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. సింగిల్ విండో ద్వారా రైతులకు రుణాలు, ఎరువులు, విత్తనాలు సకాలంలో అందేలా కమిటీ కృషి చేయాలని కోరారు.

అఖండ భూమి



# బీసీవై పార్టీ రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ కమిటీ నెంబర్ గా పులిమి.ఆత్మ రాములు

మంగళగిరిలో బిసి సింహగర్జన పోస్టర్ ఆవిష్కరణ... కమిటీల ప్రమాణ స్వీకారంలో బిసివై అధినేత బోడె రామచంద్రయాదవ్

ఫిబ్రవరి 22న జరగనున్న చారిత్రాత్మక "బీసీ సింహగర్జన"

బీసీల స్వాతంత్ర్య పోరాటానికి నాంది "బీసీ సింహగర్జన"

- బిసిల డిమాండ్లు నెరవేర్చకపోతే ఉద్యమమే

- సింహగర్జన రోజున శ్రీకృష్ణుడు-జాంబవతుల కళ్యాణ మహోత్సవం






**యర్రగొండపాలెం ఫిబ్రవరి 05 (అఖండ భూమి న్యూస్):** రాష్ట్రంలో 50 శాతానికి పైగా ఉన్న బీసీలను దశాబ్దాలుగా మోసం చేస్తూ, వారి ఐక్యతను దెబ్బతీస్తున్న టీడీపీ, వైసీపీ పార్టీల రెండు నాల్కల ధోరణికి చరమగీతం పాడే సమయం ఆసన్నమైందని భారతచైతన్య యువజన పార్టీ జాతీయ అధ్యక్షులు బోడె రామచంద్రయాదవ్ ఉద్ఘాటించారు. మంగళగిరిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో, ఫిబ్రవరి 22న జరగనున్న చారిత్రాత్మక "బీసీ సింహగర్జన" మహాసభ పోస్టర్‌ను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, బీసీల ఆత్మగౌరవం, అధికారం కోసం జరిగే ఈ స్వాతంత్ర్య పోరాటంలో ప్రతి బీసీ బిడ్డ భాగస్వామి కావాలని పిలుపునిచ్చారు.

### బిసిలను వంచిస్తున్న టిడిపి, వైసిపి

ప్రతిపక్షంలో ఉన్నప్పుడు బీసీలపై ప్రేమ ఒలకబోయడం, అధికారంలోకి వచ్చాక వారిని అణచివేయడం ప్రధాన పార్టీలకు అలవాటుగా మారిందని రామచంద్రయాదవ్ విమర్శించారు. రాష్ట్రం విడిపోయిన తర్వాత బీసీలను పూర్తిస్థాయిలో వంచించే కార్యక్రమం జరిగిందే తప్ప, వారికి మేలు చేసింది శూన్యమన్నారు. తమ పార్టీ, బీసీ సంఘాలతో కలిసి డిసెంబర్ 11న బీసీల ప్రధాన సమస్యలపై చర్చించి, ప్రభుత్వానికి డిమాండ్లు సమర్పించినా, వాటిని పరిష్కరించాల్సింది పోయి, బీసీ ఉద్యమాన్ని నీరుగార్చేందుకు, కుట్రపూరితంగా చీలికలు తెచ్చేందుకు అధికార పార్టీ ప్రయత్నిస్తోందని ఆరోపించారు.

### "బీసీ సింహగర్జన" - ఐదు ప్రధాన డిమాండ్లు

విజయవాడ-గుంటూరు హైవేలో, నాగార్జున యూనివర్సిటీ ఎదురుగా, "పూలే-అంబేద్కర్ ప్రాంగణం"గా నామకరణం చేసిన వేదికపై లక్షలాది మందితో జరగనున్న "బీసీ సింహగర్జన" ద్వారా ఐదు ప్రధాన డిమాండ్లతో ప్రభుత్వానికి అల్టిమేటం జారీ చేస్తున్నట్లు ఆయన ప్రకటించారు. బీసీ రక్షణ చట్టం:లి బీసీలపై జరుగుతున్న దాడులు, హత్యలపై కనీస స్పందన లేని ఈ ప్రభుత్వానికి వ్యతిరేకంగా, తక్షణమే "బీసీ రక్షణ చట్టం" అమలు చేయాలనేది మొదటి డిమాండ్ అని రామచంద్రయాదవ్ తెలిపారు.రాజధానిలో బీసీల వాటా:లి అమరావతిలో సేకరించిన 33 వేల ఎకరాల భూమిని చంద్రబాబు తన బినామీలకు కట్టబెట్టాలని చూస్తున్నారని, 50% ఉన్న బీసీలకు అందులో వాటా ఎంత అని ప్రశ్నించారు. బీసీ పారిశ్రామికవేత్తలకు, కుల సంఘ భవనాలకు కనీసం వెయ్యి ఎకరాల భూమి కేటాయించాలని డిమాండ్ చేశారు. తన బినామీలకు ఎంత రేటుకు కేటాయిస్తున్నారో బిసిలకు కూడా అదే ధరకు కేటాయించాలనేది రెండో డిమాండ్ అని రామచంద్రయాదవ్ తెలిపారు. బీసీ కార్పొరేషన్లకు నిధులు:లి నిర్వీర్యం చేయబడిన బీసీ కులాల కార్పొరేషన్లకు తక్షణమే నిధులు విడుదల చేసి, చేతివృత్తుల వారికి అండగా నిలవాలనేది తమ మూడో డిమాండ్ అని రామచంద్రయాదవ్ తెలిపారు.సమగ్ర కులగణన:లి రాష్ట్రంలో వెంటనే సమగ్ర కులగణన చేపట్టాలని, రాష్ట్ర ప్రభుత్వం పారదర్శకంగా కులగణన చేయాలనేది తమ నాలుగవ డిమాండ్ అని తెలిపారు. 5. 44% రిజర్వేషన్లు:లి కులగణన ఆధారంగా విద్య, ఉద్యోగాలు, స్థానిక సంస్థలు, చట్టసభల్లో బీసీలకు 44% రిజర్వేషన్లు అమలు చేసి తీరాలని... ఈ ప్రక్రియ పూర్తయ్యే వరకు స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించకూడదనేది తమ అయిదో డిమాండ్ అని ఆయన స్పష్టం చేశారు. చరిత్రలో నిలిచిపోయేలా శ్రీకృష్ణుడు-జాంబవతుల కళ్యాణమహోత్సవం... సాంస్కృతిక, ఆధ్యాత్మిక కార్యక్రమాలు.. బిసి కులదేవతలకు పూజలు, బిసి మహనీయులకు నివాళులులిమహాసభ కేవలం రాజకీయ ప్రసంగాలకే పరిమితం కాదని, బీసీల సంస్కృతి, సంప్రదాయాలకు పెద్దపీట వేస్తున్నామని రామచంద్రయాదవ్ తెలిపారు. మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 7 గంటల వరకు జరిగే ఈ కార్యక్రమంలో, చరిత్రలో ఎన్నడూ లేని విధంగా, సామాజిక న్యాయానికి ప్రతీకగా నిలిచిన శ్రీకృష్ణుడు-జాంబవతిల కల్యాణ మహోత్సవాన్ని యాదవ, మాదిగ దంపతులతో అంగరంగ వైభవంగా నిర్వహించనున్నట్లు ప్రకటించారు. అనంతరం, బీసీల ఆరాధ్య దైవాలైన రేణుక ఎల్లమ్మ, పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి, కాటమరాజు, వాల్మీకి మహర్షి, భగీరథ మహర్షి, జాషువా రుషి, భావనా రుషి, ధన్వంతరి, పోచమ్మ, వీరభద్ర స్వామి, శాలివాహన చక్రవర్తి, కాలవేలుడు, దేవన మహర్షి, నాగార్జునాచార్యులు, కనక మహర్షి, కౌండిన్య మహర్షి, త్యాగరాజు వంటి దేవతలకు, మహనీయులకు పూజా కార్యక్రమాలు ఉంటాయన్నారు. ఆ తర్వాత, పొట్టి శ్రీరాములు, శ్రీకృష్ణదేవరాయలు, ఛత్రపతి శివాజీ, వడ్డె ఓబన్న, సుభాష్ చంద్రబోస్, దామోదరం సంజీవయ్య, తాండ్ర పాపారాయుడు, పూలే దంపతులు, చాకలి ఐలమ్మ, మాడపాటి హనుమంతరావు, బాబూ జగ్జీవన్ రామ్, భగత్ సింగ్, అంబేద్కర్, అల్లూరి సీతారామరాజు, సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్, మల్లాడి సత్యలింగ నాయకర్, గౌతు లచ్చన్న వంటి చారిత్రక పురుషులకు నివాళులు అర్పించడం జరుగుతుందని రామచంద్రయాదవ్ తెలిపారు.

### ప్రమాణ స్వీకార కార్యక్రమం

పోస్టర్ ఆవిష్కరణ అనంతరం, పార్టీలో నూతనంగా నియమితులైన వివిధ కమిటీల సభ్యులచే బోడె రామచంద్రయాదవ్ ప్రమాణ స్వీకారం చేయించారు. పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి, బీసీల రాజ్యాధికార సాధనే లక్ష్యంగా పనిచేయాలని ఆయన నూతన నాయకులకు దిశానిర్దేశం చేశారు.

# సీ.ఎం చంద్రబాబు పై బ్లేమ్ గేమ్ కోసం ఇక్కడ వై.సీ.పీ సభ..!

నందికొట్కూరు మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి.రాజశేఖర్ రెడ్డి..

అది రాయలసీమ ఎత్తిపోతల కాదు, నెల్లూరు ఎత్తిపోతల పథకం...!

రాయలసీమ పేరుతో వై.సీ.పీ ప్రజా ధనం దోసుకునేందుకే నెల్లూరు ఎత్తిపోతల..!

వైసీపీ లూట్ మార్ రాజకీయం చేస్తోంది..!

మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి. రాజశేఖరరెడ్డి.



**నందికొట్కూరు ఫిబ్రవరి 05 (అఖండ భూమి న్యూస్):** రాయలసీమ పేరుతో నెల్లూరు కు నీళ్ల తరలించేందుకు వైసీపీ ప్రజా ధనం దోసుకుందని,రాయలసీమను వై.సి.పి నయవంచన చేసిందని,రాయలసీమకు ద్రోహం చేసి ఛిగ్గులేకుండా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుపై అబండాలు వేస్తూ వైసీపీ బ్లేమ్ గేమ్ ఆడుతుందని టీడీపీ సీనియర్ నేత,మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి.రాజశేఖరరెడ్డి అన్నారు.గురువారం నంద్యాల జిల్లా,నందికొట్కూరు నియోజకవర్గం,మిడ్తూరు మండలం అలగనూరు రిజర్వాయర్ కట్ట తెగిన చోట విలేకరుల సమావేశం నిర్వహించారు.జగన్ నిర్వాకం వల్ల కేవలం కోటిన్నర రూపాయల నిధులు అలగనూరు రిజర్వాయర్ కు ఇవ్వనందుకు ప్రస్తుతం రూ.60 కోట్ల కు మరమ్మాతులకు ఖర్చు చేయాల్సి వస్తుందని బైరెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు.జగన్ పాలన నిర్లక్ష్యం కు సాక్ష్యం గా ఉన్న తెగి రిపేరుకు ఎదురు చూస్తున్న అలగనూరు రిజర్వాయర్ లో వై.సి.పి సభ పెట్టింటే బాగుండేదని బైరెడ్డి అన్నారు.సీమ ఎత్తిపోతల పథకం వద్ద వైసిపి నేతల మీటింగ్ పెట్టడం పై బైరెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు.వై.సి.పిలో ఒక్క నాయకుడికి వ్యవసాయం పై అవగాహన లేదనీ, ఉన్న వాళ్ళందరు రియల్ ఎస్టేట్ వ్యాపారులేనని,అలగనూరు తెగిపోయి గత ఐదేళ్ళలో వై.సి.పి పట్టించుకోలేదనీ, క్యూసెక్కులు అంటే తెలియని వాళ్లు వైసిపిలో ఉన్నారనీ,సీమ ప్రజలను నయవంచన చేయడానికి లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాంతంలో మీటింగ్ పెట్టారని బైరెడ్డి మండిపడ్డారు.ఎవరిని మభ్యపెట్టాలని ఈ సభ పెటారని ఆయన నిలదీశారు.రాయలసీమ ఎత్తిపోతల అనుమతులు లేకుండా జగన్ మొదలు పెట్టి ఆయన పాలనలోనే గ్రీన్ ట్రిబ్యునల్ నిలిపివేస్తే ఇప్పుడు సీ.ఎం చంద్రబాబు ఆపారని నిందలు వేయడం వైసీపీ నాయకులకే చెందిందన్నారు.రాయలసీమలో ఏ ప్రాజెక్టు పూర్తి చేయలేదని,వై.సీ.పీ లో క్యూసెక్కు,టీ.ఎం. సి లకు తేడా తెలియని వారు ఉన్నారని బైరెడ్డి ఏద్దేవ చేశారు.రాయలసీమ పేరుతో జగన్ దోసుకున్న నిధులు జగన్ నుంచి రికవరీ చేసి పెండింగ్ రాయలసీమ ప్రాజెక్టు లు పూర్తి చేయాలని బైరెడ్డి డిమాండ్ చేశారు.దివంగత ముఖ్యమంత్రి నందమూరి.తారక రామారావు రాయలసీమ కరువు కష్టాలు చూసి వలస నివారణ తెలుగుగంగ, ఎస్.ఆర్.బి.సి,జి.ఎన్ ఎస్.ఎస్,హెచ్.ఎన్ ఎస్.ఎస్ ప్రాజెక్టులు చేపట్టారని బైరెడ్డి గుర్తు చేశారు.మన రాయలసీమ బిడ్డ,పులివెందుల బిడ్డ న్యాయం చేస్తారు అనుకుంటే జగన్ పాలనలోనే రాయలసీమ ఎక్కువ మోసపోయిందని,నయవంచనకు గురైందని,రాయలసీమ పేరుతో వైసీపీ దోపిడీకి పాల్పడిందని బైరెడ్డి తీవ్ర ఆరోపణ చేశారు.గుండ్రేవుల ప్రాజెక్టు పూర్తి చేస్తానని జగన్ మరచిపోయారని,కడప జిల్లా లోని సర్వరాయ సాగర్ ప్రాజెక్టు నీళ్ల ఒక్క ఎకరాకు పారుదల లేకుండా చేసి తన పర్యవేక్షణలోని భారతీ సిమెంట్ పరిశ్రమకు,జగన్ మామ రవీంద్రనాథ్ రెడ్డి సుమారు 700 ఎకరాల బత్తాయి తోటలకు సాగు ఇస్తుందని జగన్ ఇది రైతులను మోసం చేయడం కాదా అని బైరెడ్డి నిలదీశారు.రాయలసీమ ప్రజల ఓట్లతో అధికారం లోకి వచ్చి వారిని విస్మరించడం వల్లే రాయలసీమ లో వైసీపీ దారుణంగా ఓడిపోయిందని బైరెడ్డి అన్నారు.ఇప్పటికైన వైసీపీ నాయకులు సిద్దేశ్వరం వద్ద తీగల వంతెన బదులు బ్రిడ్జి కం బ్యారేజ్ నిర్మాణం కోసం తమ పోరాటంలో కలిసి రావాలని కోరారు.ఈ కార్యక్రమంలో నందికొట్కూరు మున్సిపల్ చైర్మన్ డి.సుధాకర్ రెడ్డి,టీడీపీ నాయకులు రోళ్లపాడు గ్రామ సర్పంచ్ వెంకటరామిరెడ్డి,జలకనూరు స్వామిరెడ్డి,కోట మురళి,కౌన్సిలర్ చాంద్ బాషా తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో అరాచకాలు సృష్టించేలా కుల విభేదాలు తీసుకొచ్చేలా వైసీపీ కుట్రలు చేస్తోంది

ఆ పార్టీ అధ్యక్షుడు వై.ఎస్.జగన్ వ్యాఖ్యలు

నామన వెంకట శివన్నారాయణ, జనసేన పార్టీ సమన్వయకర్త, బాపట్ల నియోజకవర్గం



**బాపట్ల జిల్లా క్రైమ్ బ్యూరో బడుగు కృష్ణ ఫిబ్రవరి 05 (అఖండ భూమి న్యూస్):** రాష్ట్రంలో అభివృద్ధి సంక్షేమాలతో కూడిన పరిపాలన నడుస్తుంటే ఓర్వలేక... గతంలో తాము చేసిన ఘోరాలు బయటకు వస్తుంటే జగన్ భయపడి తప్పుడు రాజకీయాలకు సిద్ధపడ్డాడు అని బాపట్ల నియోజకవర్గం జనసేన పార్టీ సమన్వయకర్త నామన వెంకట శివన్నారాయణ అన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తిరుమల లడ్డూలో కల్తీ నెయ్యి వాడారు అనేది ముమ్మాటికీ నిజం. సిట్ నివేదిక స్పష్టంగా చెబుతున్నా బుకాయిస్తున్నారు. ఎన్.డి.డి.బి. ఇచ్చిన రిపోర్టులో జంతు కొవ్వు ఆనవాళ్ళు ఉన్నాయని చెప్పారు. ఆ విషయం బయటకు వచ్చాక ప్రభుత్వం విచారణ చేపట్టింది. విచారణలో కూడా కల్తీ నెయ్యి వాడారు అని తేలింది.
ప్రభుత్వం కచ్చితంగా దోషులను చట్టం ముందు నిలబెడుతుంది. దాన్ని డైవర్ట్ చేసేందుకే అంబటి రాంబాబును జగన్ ఒక పావుగా వాడుకున్నారు. సి.బి.ఐ. మాకు క్లీన్ చిట్ ఇచ్చేసింది ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ క్షమాపణలు చెప్పాలి అంటూ జగన్ గోల చేస్తున్నారు. ఎక్కడ క్లీన్ చిట్ ఇచ్చిందో చూపించండి. ఆ నివేదిక చూస్తే జనం మీ చెంపలు వాయగొడతారు. ప్రజలకు వాస్తవాలు తెలియచేసేలా ఒక ఫ్లెక్స్ వేయగానే గగ్గోలుపెడుతున్నారు అంటే వీళ్ళకు భయం ఏ స్థాయిలో పుట్టిందో జనానికి అర్థమయింది. ఫ్లెక్సీ వేస్తే గోల చేస్తున్న జగన్ వైసీపీ సిద్ధం సభల్లో చంద్రబాబు గారు, పవన్ కళ్యాణ్ పోలిన బొమ్మలు పెట్టి వాటిని వైసీపీ గంజాయి బ్యాచ్ తో కొట్టించి, కాళ్లతో తన్నించినపుడు ఏమైందో నీ సంస్కారం, మీ విలువలు. అప్పుడు రాక్షసానందం పొందింది జగన్ కాదా అని అడుగుతున్నాము ఆ ఫ్లెక్స్ లో వాస్తవాలు ప్రజలకి చెప్పేలా ఉండటంతో జగన్ అర్జెంట్ గా సంస్కారం గుర్తుకు వచ్చింది అంబటి రాంబాబు తిట్టినవి తిట్లే కాదు... అవి బూతులే కాదు అంటూ జగన్ సర్టిఫికేట్ ఇస్తున్నాడు అంటే అతను మానసికంగా ఎంత దిగజారిపోయాడో తెలుస్తోంది. లండన్ మందులు కూడా పని చేయడం లేదు. డోస్ పెంచాల్సిన అవసరం ఉంది జగన్ కి బూతులు అంటే మహా ఇష్టం... అవే పవిత్ర వాక్యాలు మాదిరి వినిపిస్తాయి. అంబటి రాంబాబు, కొడాలి నాని, జోగి రమేశ్, వంశీ, పేర్ని నాని వాడే బూతులు ఆయనకు వినసొంపుగా ఉంటాయి. జగన్ దిగజారుడుతనం ఏ స్థాయిలో ఉంటుందంటే -- ఆయన తన సొంత చెల్లెలు పసుపు చీర ధరిస్తే కూడా ఓర్చుకోలేక అవాకులు చెవాకులు మాట్లాడించి అతని రోత మీడియాలో చెండాలపు రాతలు రాయించాడు. అలాంటి నీచ మనస్తత్వం ఉన్న వ్యక్తికి సభ్య సమాజంలో తిరిగే అర్హత ఉందా అంబటి రాంబాబు అనే వ్యక్తి సంస్కారం ఉన్నవాడు అంట. నిజమే... రాష్ట్రం అంతా అతన్ని ట్రిపుల్ ఎక్స్ రాంబాబు అంటారు. ట్రిపుల్ ఎక్స్ రాంబాబు అని జగన్ ఇచ్చిన సర్టిఫికేట్ కాదు సంజనా, సుకన్యా ఇచ్చారు. ఆ సర్టిఫికేట్ కి జగన్ కూడా అండార్స్ మెంట్ ఇచ్చాడు. అంటే రాంబాబు ట్రిపుల్ ఎక్స్ పెర్ఫార్మెన్స్ బాగా నచ్చి ఉంటుంది. పైగా రాంబాబుని కాపు టైగర్ అని పొగిడి కాపు సామాజిక వర్గాన్ని అవమానించారు. కాపు కుల ప్రతిష్టను నిలబెట్టే పని ఒకటైనా రాంబాబు చేశాడా? పైగా రాంబాబు అనే వ్యక్తి కాపులను తీవ్రంగా అవమానించిన వాడు. కాపులు తాగుబోతులు తిరుగుబోతులు అంటూ తిట్టినవాడు ఈ రోజు కాపు టైగర్ ఎలా అయ్యాడు. సి.కె.నాయుడు మన దేశ క్రికెట్ జట్టు మొదటి టెస్ట్ కెప్టెన్. కూర్మా వెంకట రెడ్డి నాయుడు మద్రాసు ప్రెసిడెన్సీ ముఖ్యమంత్రిగా చేశారు. కోడి రామ్మూర్తి గొప్ప మల్లయోధుడు. తోట నరసయ్య నాయుడు బ్రిటిష్ వాళ్ళను ఎదిరించి మచిలీపట్నం కోనేరు సెంటర్లో స్వరాజ్ జెండా ఎగరవేసిన స్వతంత్ర సమరయోధుడు. గన్నబత్తుల పెదతాత దానశీలి. ఇలాంటి మహానుభావులు కాపు సామాజిక వర్గంలో ఉన్నారు. వీళ్ళ గురించి మాట్లాడాలిగానీ - సత్తెనపల్లిలో ఒక మైనర్ బాలుడు చనిపోతే వచ్చిన పరిహారం సగం లంచంగా తినేసిన అంబటి రాంబాబును గురించి పొగిడి అతనో సంస్కారవంతుడు, టైగరు, పొగడాలి, సన్మానాలు చేయాలిలి అంటే ఎలా కచ్చితంగా మీకు, మీరు అనుకొంటున్న టైగర్ కి చెప్పులతో సన్మానం చేస్తారు జగన్ అనే వ్యక్తి వీకెండ్ పొలిటీషియన్. ఈ రోజు గురువారం. ఈ రోజు సాయంత్రమో.రేపు ఉదయాన్నో ఇండిగో ఫ్లైట్ ఎక్కేసి బెంగళూరు వెళ్ళిపోతాడుఅతనికి రాష్ట్ర ప్రజల గురించి, వారి అభివృద్ధి, సంక్షేమం గురించి ఆలోచించే బాధ్యత లేదు నిజంగా జగన్ కి బాధ్యత ఉంటే అసెంబ్లీ సమావేశాలకు వెళ్లాలి. అక్కడ తిరుపతి లడ్డూ గురించి చర్చించాలి. బాధ్యత కలిగినవాడు అయితే అతనే తిరుపతి లడ్డూ గురించి చర్చిద్దాం అని కోరాలి. గెలిచాక ప్రమాణ స్వీకారానికి వచ్చారు తప్ప ఒక్కసారైనా అసెంబ్లీ ముఖం చూసారా? అసెంబ్లీ వెళ్లకుండా ఉన్న జగన్ క్రికెట్ టీంకి ఎమ్మెల్యే జీతాలు ఎందుకు, ప్రోటోకాల్స్ ఎందుకు? కూటమి ప్రభుత్వం కచ్చితంగా చట్టబద్ధమైన పాలన చేస్తోంది. ప్రజల మధ్య విభేదాలు సృష్టించేలా కుట్రపూరిత రాజకీయాలు చేసేవారిని కట్టడి చేస్తాము. మన రాష్ట్రాని అభివృద్ధి చేసుకోవాలి, ఆర్థికంగా బలోపేతం చేసుకోవాలి, మన యువతకు ఉపాధి ఉద్యోగ అవకాశాలు పెంచాలి, గ్రామీణ ప్రాంతాల్లో కూడా మౌలిక వసతులు కల్పించాలి అనే దిశగానే ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి ముందుకు వెళ్తున్నారు. జగన్ అరాచకంతో ముందుకు వెళ్ళాలి అనుకొంటే కచ్చితంగా అడ్డుకొంటాము. ఆయనకు మాదిరి ఆటవిక పాలన చేయడం మా కూటమి ప్రభుత్వానికి తెలియదు. మాది అభివృద్ధి పాలన.

## దాసరి వారి వివాహ వేడుకలో పాల్గొన్న డాక్టర్ చల్లా



**ఆలమూరు, ఫిబ్రవరి 5(అఖండ భూమి న్యూస్):** ఆలమూరులో గురువారం ఎస్సీ పేటలో జరిగిన దాసరి వారి వివాహ వేడుకలో పాల్గొని నూతన వధువరులైన అజయ్ వెడ్స్ గౌతమి లను ఆశీర్వదించిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఐక్య కాపునాడు ట్రెజరర్,డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కాపు సంఘం అధ్యక్షులు,ప్రముఖ వ్యాపారవేత్త, జాతీయ సేవా పురస్కార్ అవార్డు గ్రహీత డాక్టర్ చల్లా ప్రభాకర్ రావు చిలక గోరింకల్లా నిండు నూరేళ్లు సుఖ సంతోషాలతో చల్లాగా ఉండాలని వారిని దీవించారు.ఈ కార్యక్రమంలో ఎలుగుబంటి బూరయ్య,శ్రీపతి వీర్రాజు, వాసంశెట్టి సాయిబాబు, ఎరుకొండ గణేష్, నార్గని వీరబాబు,నార్గని సెంథిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## కేజీబీవీ బాలికల పాఠశాల దగ్గర ఏర్పాటు చేస్తున్న స్మశాన వాటిక తక్షణమే మరో చోటికి మార్చాలి

విద్యార్థి,ప్రజా సంఘాల డిమాండ్




**కొయ్యూరు (పాడేరు ) అల్లూరి జిల్లా ఫిబ్రవరి 05 (అఖండ భూమి న్యూస్):** పాడేరు మండలం లగిసిపల్లి కేజీబీవీ బాలికల పాఠశాలకు అనుకుని కొత్త స్మశాన వాటికకు ఏర్పాటు చేయడం చాలా దుర్మార్గమని ఆంధ్రప్రదేశ్ గిరిజన సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి కూడ రాధాకృష్ణ ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు: వారు మాట్లాడుతూ: ఎన్ హెచ్ 516 ఈ, హైవే రోడ్డు రావడంతో లగిసిపల్లి స్మశాన వాటిక పూర్తిగా లేకుండా పోతుంది. కనుక కేజీబీవీ బాలికల ఆశ్రమ పాఠశాల ఆనుకొని సర్వే నెంబర్ 47, ఐదు ఎకరాలు, మొత్తం 50 సెంట్లు భూమి కొత్త స్మశాన వాటిక ఏర్పాటు కోసం బాలికల స్కూల్ (హాస్టల్) ప్రహరీ గోడ కు ఆనుకొని స్థలం కేటాయించడంతో విద్యార్థినిలు భయభ్రాంతులకు గురికావడం, విద్యార్థులు చదువుకి దూరం అయ్యే ప్రమాదం ఉందని, స్కూలు కనుక్కొని స్మశాన వాటిక ఉండటం వలన అనేక ఇబ్బందులు వస్తాయని వారన్నారు. విద్యార్థులను డ్రాప్ అవుట్స్ సంఖ్య పెరుగుతుందని, వేరే దగ్గర ప్రభుత్వ స్థలాల్లో, స్మశాన వాటిక కేటాయించాలి. ప్రభుత్వ స్థలాలు లేని పక్షంలో అధికారులు, ప్రభుత్వం వేరే చోట భూమి కొనుగోలు చేసి అయినా స్మశాన వాటిక స్థలం కేటాయించాలని అలా కాకుండా బాలికల పాఠశాల కు కానుకొని స్మశాన వాటిక పెట్టడం ఏంటని అధికారులకు సూటిగా ప్రశ్నించారు. అధికారులు తక్షణమే విరమించుకొని వేరే చోటికి మార్చాలి. లేనిపక్షంలో విద్యార్థినిలు విద్యార్థినుల తల్లిదండ్రులతో ఉద్యమం తీవ్రతరం చేస్తామని వారు హెచ్చరించారు ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి కార్తీక్ శ్రీను, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు కృష్ణ, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు జీవన్ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## సీఎం సహాయనిధి పేదలకువరంఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర రెడ్డి!





**ఆత్మకూర్, శ్రీశైలం ఫిబ్రవరి 05 (అఖండ భూమి న్యూస్):** ఆత్మకూరు పేద ప్రజలకు సీఎం సహాయ నిధి ఒక వరం అని శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర రెడ్డి గారు అన్నారు. గురువారం ఆత్మకూరు పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు వివిధ మండలాలకు చెందిన 66 మంది లబ్ధిదారులకు మంజూరైన రూ. 29 లక్షల విలువగల చెక్కులను ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బుడ్డా మాట్లాడుతూ. పార్టీలకు అతీతంగా సహాయం కోరిన ప్రతి ఒక్కరికి సాయం మంజూరు అవుతుందని అన్నారు. గతంలోనూ రికార్డు స్థాయిలో సీఎం రిలీఫ్ ఫండ్ ను ప్రజలకు అందించామని..ఇప్పుడు కూడా నెలలో రెండు పర్యాయాలు పేద ప్రజల వైద్య చికిత్సలకు ముఖ్యమంత్రి నారాచంద్రబాబు నాయుడు సహకారంలో లక్షలలో సహాయం అందిస్తున్నామన్నారు.,,,

## రాష్ట్ర ఉత్తమ పాడి రైతు "నెక్కంటి" మృతి.



**ఆలమూరు, ఫిబ్రవరి 5(అఖండ భూమి న్యూస్):** రాష్ట్ర ఉత్తమ పాడి రైతు అవార్డు గ్రహీత,రాజమహేంద్రవరం గోదావరి డైయిరీ మాజీ డైరెక్టర్ నెక్కంటి ఆదినారాయణ(85) గురువారం వృద్ధాప్యంతో మృతి చెందారు. ఈయన ఆలమూరు పాల ఉత్పత్తిదారుల సహకార సంఘానికి మూడు దశాబ్దాలపాటు అధ్యక్షులుగా పని చేశారు. పాడి రైతుల పక్షాన నిలిచారు.రాష్ట్ర ఉత్తమ పాడి రైతు అవార్డును ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు చేతుల మీదుగా అందుకున్నారు. ఈయనకు ఇద్దరు కుమారులు, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. పెద్ద కుమారుడు శ్రీనివాసరావు ఈనాడు తాడేపల్లిగూడెం యూనిట్ మేనేజరుగా పనిచేస్తున్నారు. చిన్న కుమారుడు ఆనంద్ ఆలమూరులో ఇటుక బట్టీలు నిర్వహిస్తున్నారు. నెక్కంటి ఆదినారాయణ మృతి పట్ల కొత్తపేట,మండపేట ఎమ్మెల్యేలు బండారు సత్యానందరావు, వేగుళ్ల జోగేశ్వరరావు తదితరులు సంతాపం వ్యక్తం చేశారు.


## స్వామివారి దివ్య కళ్యాణానికి ముమ్మర ఏర్పాట్లు



**కళ్యాణ ఏర్పాట్లలో నిమగ్నమైన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ**

**జగ్గంపేట ఫిబ్రవరి 05 (అఖండ భూమి న్యూస్):** బిబిస్వామి వార్ల కళ్యాణం లో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చిన ఎమ్మెల్యే ,టిటిడి బోర్డు మెంబర్ జ్యోతుల నెహ్రూ జగ్గంపేట నియోజకవర్గం ఇర్రిపాక గ్రామంలో ఈనెల 7 ,8 ,9 తేదీలలో జరగబోవు శ్రీదేవి భూదేవి సమేత శ్రీ ప్రసన్న వేంకటేశ్వర స్వామి కళ్యాణం, శ్రీ సత్యదేవుని కళ్యాణం మరియు శ్రీ భ్రమరాంబిక సమేత మల్లికార్జున స్వామి వారి మహోత్సవములకు భక్తులు భారీగా హాజరై కనులారా తిలకించాలని జగ్గంపేట శాసనసభ్యులు, టిటిడి బోర్డు మెంబర్ జ్యోతుల నెహ్రూ ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం పై ఎమ్మెల్యే నెహ్రూ ఇర్రిపాకలో ప్రత్యేకంగా విలేకర్ల సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన స్వగ్రామైన ఇర్రిపాకలో ఏలేరు నది ఒడ్డున సుమారు 8 ఎకరాల ప్రాంగణంలో స్వామి వార్ల దివ్య కళ్యాణానికి సుప్రసిద్ధ వేదపండలు పండితులు వస్తున్నారని, ఈ కళ్యాణ కార్యక్రమాలు ఎంతో భక్తి శ్రద్ధలతో అంగరంగ వైభవంగా జరుగుతాయన్నారు. మొదటి రోజు శ్రీ శ్రీనివాస కళ్యాణానికి టిటిడి బోర్డు చైర్మన్ బి ఆర్ నాయుడు హాజరుకానున్నారని వారితో దేవాదాయ ధర్మదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి, బోర్డు మెంబర్లు , ప్రజా ప్రతినిధులు హాజరుకానున్నారని తెలిపారు. రెండవ రోజు ఉదయం సత్యనారాయణ స్వామి వ్రతం జరగనున్నదని ఈ వ్రతంలో దంపతులతో కలిసి ప్రతి ఒక్కరూ పాల్గొనాలని తెలిపారు. మూడవరోజు శ్రీశైలం వేద పండితులచే శ్రీ శివపార్వతుల కళ్యాణం అంగరంగ వైభవంగా జరగనున్నదని ఈ కళ్యాణాన్ని కనులారా తిలకించాలని ఎమ్మెల్యే నెహ్రూ భక్తులకు పిలుపునిచ్చారు. రానున్న రోజుల్లో ఇర్రిపాక ఏలేరు నదీ తీరం ఒక ఆధ్యాత్మిక కేంద్రంగా విరాజిల్లుతుందని తిరుమల తిరుపతి దేవస్థానం ఇక్కడున్న ఆలయాలను దత్తత తీసుకోవడం జరిగిందని ,ఇది మంచి శుభ పరిణామమని అన్నారు. ఈ కార్యక్రమంలో జగ్గంపేట మార్కెట్ యార్డ్ చైర్మన్ అడపా భరత్ కుమార్, రాష్ట్ర ఆర్యవైశ్య బోర్డ్ మెంబర్ కొత్త కొండబాబు, గోకవరం మాజీ జెడ్పిటిసి పాలూరి బోసు బాబు, కాకినాడ జిల్లా గో సంరక్షణ అధ్యక్షులు పాలచర్ల నాగేంద్ర చౌదరి తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు కళ్ళజోళ్ళ పంపిణీ




**గోకవరం ఫిబ్రవరి 05 (అఖండ భూమి న్యూస్):** గోకవరం మండలం గుమ్మళ్ళదొడ్డి గ్రామం జిల్లా ప్రజ పరిషత్ ఉన్నత పాఠశాల నందు కమ్యూనిటీ పారామెడిక్స్ అండ్ ప్రైమరీ హెల్త్ కేర్ (ప్రొవైడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్( ది పిఎంపి అసోసియేషన్) గోకవరం మండలం ఆధ్వర్యంలో గత జనవరిలో నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరంలో అవసరమైన విద్యార్థులకు జిల్లా కోశాధికారి,మండల కన్వీనర్ పి చిన్ని సారథ్యంలో కళ్ళజోళ్ళ పంపిణీ జరిగింది. ఈ కార్యక్రమంలో శ్రీ కిరణ్ కంటి ఆసుపత్రి వారి చే ముప్పై మందికి మందికి కళ్ళజోళ్ళ సమకూర్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు,రాష్ట్ర మీడియా కన్వీనర్ బళ్ళా శ్రీనివాసరావు, జిల్లా కార్యదర్శి పి దేవానందం, జి వెంకటేష్, ఎస్ సూరిబాబు,కాసాని వెంకటేశ్వరరావు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు కే లక్ష్మీకాంతం,ఆసుపత్రి వీసీ కోఆర్డినేటర్ రమా సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## దేవస్థానం,గో సంరక్షణ పథకానికి భక్తుల విరాళం



**శ్రీశైలం ఫిబ్రవరి 05 (అఖండ భూమి న్యూస్):** శ్రీశైలందేవస్థానం గో సంరక్షణ పథకానికి బి.రూపేష్ సింగ్, అనంతపురం వారు ఈ పథకానికి విరాళం రూ. 5,00,000/-లను అందజేశారు. ఈ మొత్తాన్ని పర్యవేక్షకులు కె.శివప్రసాదుకు అందజేయడం జరిగింది. దాతకు తగు రశీదు, ప్రసాదాలు,శేషవస్త్రం అందజేయబడ్డాయి

## “బాల్య వివాహాల ప్రసారశీ.”



**యర్రగొండపాలెం ఫిబ్రవరి 05 (అఖండ భూమి న్యూస్):** యర్రగొండపాలెం మండలం లోని అన్ని గ్రామాలలో సార్డ్స్ సంస్థ అద్యోర్యంలో బాల్య వివాహము ప్రసారా రధం మండల ఎవశీ సార్ జండా ఊపి ప్రారంభించడం జరిగింది. ఈ ప్రసారా రధం కాన్వాస్ అన్ని గ్రామాలలో ప్రజలకు అవగాహనా కల్పించుటా కొరకు రాష్ట్ర ప్రభుత్వం అదేశాల మేరకు ఈ కార్యక్రమం సెపట్టడం జరిగింది. సార్డ్స్ సంస్థ సహాయ సహకారంతో అన్ని ఎజూజూ స్కూల్స్. మరియు ఓజూష్ట్రం స్కూల్స్. లల్లో అవగాహనా కల్పించి బాల్య వివాహం వల్ల కలిగే నష్టాలు గురించి తెలియ పరుస్తూ. కాన్వాస్ చేయడం జరిగింది. 18సం”లోపు పెండ్లి చేయకూడదు అని ఆలా చేస్తే చట్టం ప్రకారం శిక్ష పడుతుంది అని. విద్యార్థులు ఆలా ఎక్కడైనా జరిగితే 1098 టతీవవ ఝశ్రీశ్రీ చేసి బాల్యన్ని కాపాడుకోవాలని తెలియ జేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో నయోమి.ఖజూఎ మంద మరియబాబు స్కూల్స్. ఎఎం. టీచర్స్. విద్యార్థిని విద్యార్థుల. గ్రామ ప్రజలు పాల్గొన్నారు. గొప్ప కార్యక్రమం అని ప్రజలు ఆనందం వెక్తపరిచారు.

## మహా శివరాత్రి పురస్కరించుకొని వ్యాపారాలు చేసుకునేందుకుబయటి నుంచి వచ్చే వారికి అనుమతులు ఇవ్వద్దు





**శ్రీశైలం ఫిబ్రవరి 05 (అఖండ భూమి న్యూస్):** శ్రీశైలం,మహాశివరాత్రి సందర్భంగా శ్రీశైలంలో బయటి ప్రాంతాల నుండి వచ్చిన వ్యక్తులు వ్యాపారాలు నిర్వహించడం వల్ల స్థానిక వ్యాపారులు తీవ్ర ఆర్థిక నష్టాన్ని ఎదుర్కొంటున్నారని తెలియజేస్తూ, ఈ విషయంపై తక్షణమే తగిన చర్యలు తీసుకోవాలని కోరుతూ, స్థానిక వ్యాపారస్తుల అభ్యర్థన మేరకు కూటమి నాయకులు దేవస్థానం చైర్మన్ పోతు గుంట రమేష్ నాయుడు, కి మరియు కార్యనిర్వాహన అధికారి,యం శ్రీనివాస రావుకి స్థానిక ఎస్.ఐ సుబ్బారెడ్డికివినతిపత్రం సమర్పించడం జరిగింది. దీనిపై సానుకూలంగా స్పందిస్తూ వెంటనే చర్యలు తీసుకోవాల్సిందిగా సంబంధిత అధికారులకు తెలియజేశారు

## వేసవిలో తాగునీటి ఎద్దడికి నివారణకు చర్యలు

ఎంపీడీవో ఎంఎస్ శ్రీనివాస్



**అనకాపల్లి జిల్లా నాతవరం మండలం ఫిబ్రవరి 05 (అఖండ భూమి న్యూస్):** అనకాపల్లి జిల్లా నాతవరం మండలంలో వేసవిలో తాగునీటి ఎద్దడి నివారణకు ముందస్తు చర్యలు చేపట్టామని నాతవరం ఎంపీడీవో ఎంఎస్ శ్రీనివాస్ తెలిపారు గురువారం నాతవరం ఎంపీడీవో కార్యాలయంలో బోర్ల మరమ్మతులకు చేపట్టిన ప్రత్యేక కార్యక్రమాన్ని ఎంపీపీ సాగిన లక్షణామూర్తి జడ్పిటిసి కాపర్ పప్పల నరస మండల టిడిపి అధ్యక్షులు నందిపల్లి వెంకటరమణ ప్రారంభించారు ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఈ కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నామన్నారు వేసవిలో ఎక్కడ నీటి ఎద్దడి లేకుండా ఉండాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమం ద్వారా ఎక్కడైనా మరమ్మతులకు గురైన బోర్లకు రిపేర్లు చేయడం జరుగుతుందన్నారు మండలంలో మొత్తం 457 బోర్లు ఉన్నాయని తెలిపారు ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ పారుపల్లి కొండబాబు ఆర్డబ్ల్యూఎస్ ఏ ఈ దేవ దత్తు మండల పరిషత్తు ఏవో పోలిపర్తి పార్థసారథి బోర్లు మెకానిక్లు రామకృష్ణ నాయుడు శ్రీను తదితరులు పాల్గొన్నారు

## విలేకరి సత్యనారాయణ ను నవలా రచయిత యండమూరి పరామర్శ.

నేను సైతం చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షులు కుసిరెడ్డి శివప్రసాద్



**కొయ్యూరు, అల్లూరి జిల్లాఫిబ్రవరి 05 (అఖండ భూమి న్యూస్):** ఇటీవల కారు ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన కొయ్యూరు మండల ఆంధ్రవాస్ దినపత్రిక విలేకరి పాలపర్తి సత్యనారాయణ ను ప్రముఖ నవలా రచయిత యండమూరి వీరేంద్రనాథ్, నేను సైతం ట్రస్ట్ ఛైర్మెన్ కె శివప్రసాద్ తదితరులు గురువారం పరామర్శించారు. ఇటీవల రాజమండ్రిలో తన పిల్లలను పాఠశాలలో దింపి తిరుగు ప్రయాణంలో కారు ప్రమాదం సంభవించడంతో తీవ్రంగా గాయపడి ప్రస్తుతం ఆయన స్వగ్రామమైన నడింపాలెం లో విశ్రాంతి తీసుకుంటున్నారు. గురువారం విలేకరి సత్యనారాయణ ను యండమూరి వీరేంద్రనాథ్, నేను సైతం ట్రస్ట్ ఛైర్మెన్ కె శివప్రసాద్, లోకుల కిరణ్ మాష్టర్ లు పరామర్శించి ప్రమాదం చోటు చేసుకున్న పరిస్థితి పై అడిగి తెలుసుకున్నారు. డాక్టర్లు సలహాలు తప్పనిసరిగా పాటించాలన్నారు అలాగే సత్యనారాయణ త్వరగా కోలుకోవాలని ఈ సందర్భంగా వారు ఆకాంక్షించారు.

## శెట్టి వారి వనములో అడవి రాజుల బాబు 9వ వార్షికోత్సవం



**అనకాపల్లి జిల్లా నాతవరం మండలం ఫిబ్రవరి 05 (అఖండ భూమి న్యూస్):** అనకాపల్లి జిల్లా నాతవరం గ్రామంలో శెట్టి వారి వనములో వెలసిన శ్రీ శ్రీ శ్రీ అడవి రాజులు బాబు తొమ్మిదవ వార్షికోత్సవం నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు స్వామివారికి యధావిధిగా అభిషేకములు పూజలు వేకు వ జాము నుండి జరుగుతాయని భక్తుల సౌకర్యార్థం అన్ని ఏర్పాట్లు చేసినట్లు వారు తెలిపారు భక్తులు అడవి రాజులు బాబుకి మ్రొక్కులు చెల్లించుకొని స్వామివారి ప్రసాదం స్వీకరించి స్వామివారి ప్రాంగణంలో సాంస్కృతిక ఆధ్యాత్మిక కార్యక్రమంలో పాల్గొని స్వామి వారి ఆశీస్సులు పొందాలని కమిటీ సభ్యులు తెలిపారు

## పోలవరంలో జర్నలిస్ట్ యూనియన్ సమావేశం



**ఫిబ్రవరి 05 (అఖండ భూమి న్యూస్):** ఏలూరు జిల్లా ఇంచార్జ్ ( పసుపులేటి సత్యనారాయణ ).5 ఫిబ్రవరి 2026. ఏలూరు జిల్లా పోలవరం నియోజకవర్గ పోలవరంలో గురువారం జర్నలిస్ట్ యూనియన్ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో రాష్ట్ర ట్రైకార్ సంస్థ చైర్మన్, మండల జనసేన పార్టీ అధ్యక్షుడు వనపర్తి చిన్ని తెలుగుదేశం పార్టీ పోలవరం మండల అధ్యక్షుడు నందిని వెంకటరమణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జర్నలిస్టులు సమాజం పట్ల బాధ్యతతో పనిచేయాలని ప్రజా సమస్యల పరిష్కారానికి వారు చేస్తున్న కృషి ఎంతో అభినందనీయమని తెలిపారు.

# గత ప్రభుత్వం లో తిరుమల లడ్డు లో కల్తీ నెయ్యి వాడకంపై తుమ్మలపల్లి రమేష్ ప్రెస్ మీట్

పవిత్ర తిరుమల లడ్డు లో కల్తీ నెయ్యి వాడి హిందువుల మనోభావాలు దెబ్బతీసారని జగన్ రెడ్డి పై మండి పడిన తుమ్మలపల్లి రమేష్



**కాకినాడ జిల్లా జగ్గంపేట ఫిబ్రవరి 05 (అఖండ భూమి న్యూస్):** గత వైసిపి ప్రభుత్వం లో అప్పటి ముఖ్య మంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఎన్నో రకమైన స్కామ్లు చేసి కోట్ల రూపాయలు దోచేశారన్నారు.. అంతటితో ఆగకుండా హిందువుల పవిత్ర దైవమైన తిరుమల శ్రీవారి లడ్డును సైతం కల్తీ నెయ్యి ద్వారా అవినీతికి పాల్పడ్డాడని జగ్గంపేట నియోజకవర్గ జనసేన పార్టీ ఇన్చార్జి తుమ్మలపల్లి రమేష్ ఆరోపించారు.. గురువారం జగ్గంపేటలోని కాపు కళ్యాణమండపం నందు తుమ్మలపల్లి రమేష్ మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీట్ నివేదికలో కెమికల్ యాసిడ్ శ్రీవారి లడ్డులో వాడినట్లు నివేదికలు వచ్చిన సరే వైసీపీ ప్రభుత్వం ఇంకా తామేమి తప్పు చేయలేదంటూ బు కాయిస్తుందన్నారు... దమ్ముంటే మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డికి, అప్పటి టీటీడీ చైర్మన్ కరుణాకర్ రెడ్డి అండ్ వైసీపీ బ్యాచ్ కి ఏ మాత్రం చిత్తశుద్ధి ఉన్న తిరుపతి లడ్డులో మేము ఏ విధమైన అవినీతి, కల్తీకి పాల్పడలేదని ఆ దేవునిపై ప్రమాణం చేయాలని సవాల్ విసిరారు... క్రైస్తవ మతస్థుడైన జగన్మోహన్ రెడ్డి అన్ని మతాలను గౌరవించవలసిన బాధ్యత తనపై ఉందని హిందువుల మనోభావాలు దెబ్బ తినే విధంగా వ్యవహరించడం సరికాదని తుమ్మలపల్లి రమేష్ అన్నారు.. ఈ కార్యక్రమంలో జనసేన జగ్గంపేట మండల అధ్యక్షులు మరిసే రామకృష్ణ, జగ్గంపేట టౌన్ అధ్యక్షులు గవర సుధాకర్, కిర్లంపూడి మండల అధ్యక్షులు గంధం ప్రభాకర్, గండేపల్లి మండల అధ్యక్షుడు గోన శివ, రామవరం ఎంపీటీసీ దొడ్డా శ్రీను, తామరాడ ఎంపీటీసీ గోకేడ రాజా, తిరుమలాయపాలెం ఎంపీటీసీ చక్రారావు, మాదారపు వీరబాబు, కురుమల్ల నాగేశ్వరరావు, సత్తి సోమరాజు,కాయల మణికంఠ, గోకేడ ప్రసాద్,పల్లా ప్రసాద్, మల్లేపల్లి రాజు, పాలెం బాబి,గోకేడ పండు, దూది శ్రీనివాస్, నేదూరి సతీష్ తదితరులు పాల్గొన్నారు

## విధ్యార్థులు ఉత్సాహంగా చదివితే భవిష్యత్ లో మంచి ఫలితాలు సాధ్యం

ప్రముఖ నవలా రచయిత యండమూరి వీరేంద్రనాథ్






**కొయ్యూరు అల్లూరి జిల్లా ఫిబ్రవరి 05 (అఖండ భూమి న్యూస్):** ప్రతి విద్యార్థి చదువు పట్ల కష్టపడి కాకుండా ఇష్టపడి ఉత్సాహంగా ముందుకు వెళితే భవిష్యత్ లో ఆశించిన లక్ష్యం సాధ్యం అవుతుందని ప్రముఖ నవలా రచయిత యండమూరి వీరేంద్రనాథ్ అన్నారు. కొయ్యూరు మండలంలో కేజీబీవీ పాఠశాలలో అల్లూరి జిల్లా పోలీస్ శాఖ సౌజన్యంతో స్థానిక సర్కిల్ ఇన్స్పెక్టర్ బి శ్రీనివాసరావు, ఎస్ ఐ లు కిషోర్ వర్మ, శ్రీనివాస్ నేను సైతం చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షులు కుసిరెడ్డి శివప్రసాద్ ఆధ్వర్యంలో గురువారం ఇక్కడ విద్యార్థులకు వ్యక్తిత్వ వికాస సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రముఖ నవలా రచయిత యండమూరి వీరేంద్రనాథ్ మాట్లాడుతూ ప్రతి విద్యార్థి చదువు పట్ల ఆసక్తి కలిగి ఉండాలని అన్నారు. ముఖ్యంగా చదువు ను కష్టపడి కాదని ఇష్టపడి చదివితే భవిష్యత్ కార్యాచరణ ప్రణాళిక రూపొందించుకోవచ్చు అన్నారు. విద్యార్థుల పట్ల తల్లిదండ్రులు కూడా తగిన జాగ్రత్తలు తీసుకొని ప్రోత్సహించాలని ఆయన సూచించారు. సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాసరావు మాట్లాడుతూ విద్యకు ప్రభుత్వం అనేక ప్రోత్సాహకరమైన పేకాల్టి కల్పించి ప్రోత్సాహం అందిస్తుందని విద్యార్థులు వీటిని అంది పుచ్చుకుని సద్వియోగ పర్చుకోవాలని అన్నారు. ఆ దిశగా ఉన్నానాడే ముందుకు వెళ్లగలమని సూచించారు. నేను సైతం ట్రస్ట్ ఛైర్మెన్ శివప్రసాద్ మాట్లాడుతూ విద్యార్థులు చదువులో లక్ష్య సాధనకు కృషి చేయాలని కోరారు. నేటి కాలంలో ఒక గోల్ గా ఆశించిన విద్య ను చదువుకుని ఉంటే ఉద్యోగ, ఉపాధి అవకాశాలు అనేకంగా ఉన్నట్టు తెలిపారు. ఈ విజ్ఞాన సదస్సు లో కొయ్యూరు ఎస్ ఐ కిషోర్ వర్మ, మంప ఎస్ ఐ శ్రీనివాస్, తదితరులు పాల్గొని ప్రసంగించారు. పలువురు విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులు అందజేశారు.

## కిసాన్ మార్చ జిల్లా మార్కెట్ యార్డ్ సెల్ కన్వీనర్ గా నియమితులైన గొ శీ ప సత్యనారాయణ



**అనకాపల్లి జిల్లా నాతవరం మండలం ఫిబ్రవరి 05 (అఖండ భూమి న్యూస్):** అనకాపల్లి జిల్లా నాతవరం మండలంలో గల మర్రిపాలెం గ్రామపంచాయతీ శివారు వెన్నలపాలెం గ్రామానికి చెందిన గొశీ ప సత్యనారాయణ భారతీయ జనతా పార్టీ అనకాపల్లి జిల్లా కిసాన్ మోర్చా జిల్లా మార్కెట్ యార్డ్ సెల్ కన్వీనర్ గా నియమితులు అయ్యారు ఈ సందర్భంగా అనకాపల్లి జిల్లా భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు ద్వారపు రెడ్డి పరమేశ్వర రావు కిసాన్ మార్చ జిల్లా అధ్యక్షులు సరిగడం శంకర్రావు చేతుల మీదుగా నియామక పత్రం ఇవ్వడం జరిగింది ఈ సందర్భంగా సత్యనారాయణ మాట్లాడుతూ నాపై ఎంతో నమ్మకం ఉంచి పార్టీ నాకు ఇచ్చిన బాధ్యతను పూర్తిగా నెరవేరుస్తానని పార్టీకి అనుగుణంగా పనిచేస్తానని నాకు ఈ బాధ్యతను అప్పజెప్పిన రాష్ట్ర భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు పివిఎన్ మాధవ్ గౌరవ రాష్ట్ర కిసాన్ మార్చ అధ్యక్షులు కుమారస్వామి అనకాపల్లి పార్లమెంటు సభ్యులు సీఎం రమేష్ రాష్ట్ర నాయకులు గాదె శ్రీనివాసరావు తదితర జిల్లా రాష్ట్ర పదాధికారులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ అన్నానని ఆయన అన్నారు

## ఏపీ జేఏసీ అమరావతి నాలుగో మహాసభ ర్యాలీ

వైస్ ప్రెసిడెంట్ ఆలేటి నాగయ్య




**యర్రగొండపాలెం ఫిబ్రవరి 05 (అఖండ భూమి న్యూస్):** గురువారం రోజు ఏపీ జేఏసీ అమరావతి నాలుగో మహాసభ ర్యాలీలో పాల్గొన్న రాష్ట్ర అధ్యక్షుడు గౌరవనీయులు కళాధర్ మరియు వైస్ ప్రెసిడెంట్ ఆలేటి నాగయ్య ఆర్ అండ్ బి మార్కాపురం డివిజన్ అధ్యక్షుడు ఎం సుబ్బయ్య సంఘ సభ్యులు కే రాము నాయక్ ఆగుంటి అబ్రహం నలుమూలల నుంచి విచ్చేసిన ఒకసారి సంఘ సభ్యులు కార్యక్రమంలో పాల్గొని ర్యాలీలో పాల్గొన్న ఏపీ జెఎసి రాష్ట్ర అధ్యక్షుడు బొప్పరాజు గారికి సంఘీభావం తెలిపిన వర్క్ చార్జ్ సంఘ సభ్యులు.

## హోప్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పలు సేవా కార్యక్రమాలు

ప్రత్తిపాడు హోప్ అధినేత బిషప్ ఇమ్మానీలుమసా









**రౌతులపూడి ఫిబ్రవరి 05 (అఖండ భూమి న్యూస్):** కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గం రౌతులపూడి మండలంలో గత కొద్ది రోజుల క్రితం సార్లంక గ్రామంలో అగ్ని ప్రమాదాంలో కాలిన బాధిత కుటుంబాలకు ప్రత్తిపారు నియోజవర్గ ఎమ్మెల్యే సత్య ప్రభ రాజా సూచనలతో హోప్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ముఖ్య అతిథులుగా కాకినాడ జిల్లా పాస్టర్స్ ఫెలోషిప్ అధ్యక్షులు. బిషప్ డాక్టర్.దొమ్మేటి సామ్యూల్ సాగర్ తాళ్ళరేవు జడ్పిటిసి బాధితులకు. ట్రంకు పెట్టెలు. నిత్యవసర వస్తువులు కంచాలు సబ్బులు వంటివి. అయన చేతుల మీదుగా బాధితులకు అందజేయడం జరిగింది ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ ఇటీవల సార్లంక గిరిజన గ్రామం లో జరిగిన అగ్ని ప్రమాదనికి ఎన్నో ఇల్లు కాలిపోయాయని గుర్తించి నష్టాన్ని కూడా దృష్టిలో పెట్టుకుని ప్రత్తిపాడు కేంద్రంగా హోప్ ఫౌండేషన్ ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తున్నటువంటి హోప్ ఫౌండేషన్ అధినేతలు బిషఫ్ ఇమ్మానియేలు మాస. బిషప్ జాన్ మసా. బిషఫ్ ఏసుదాసు మాస. సోదరులు స్పందించి ఆపదలో ఉన్నవారికి ఆకలితో ఉన్నవారికి హోఫ్ ఫౌండేషన్ తరపున సహకారం చేయటం లో భాగంగా ఈరోజు సార్లంక గ్రామస్తులకు ఇక్కడ నిత్యవసర సరుకులు అందజేయడం జరిగిందని అన్నారు రోడ్డు మార్గం ఎంతో ఇబ్బందికరంగా ఉన్నప్పటికీ నన్ను ముఖ్య అతిథులుగా ఆహ్వానించి నాతో ఈ యొక్క గొప్ప కార్యక్రమాన్ని జరిపించినందుకు నాకెంతగానో సంతోషంగా ఉందని ఆయన అన్నారు.అదే విదంగా హోఫ్ పౌడేషన్. సోదరులు మాట్లాడుతూ గత రెండు వారాల క్రితం జరిగిన ఘోరాన్ని న్యూస్ ఛానల్లో వచ్చిన వార్తను చూసి మేము ఎంతగానో బాధింపబడ్డం వెంటనే స్పందించి వరుపుల సత్యప్రభ రాజా స్ఫూర్తి సూచనలతో బాధితులకు ఏమి ఇవ్వాలి అని ఆలోచనలో కొన్ని చెప్పటం జరిగిందని అవి వీళ్ళకు అందించడం ఇప్పుడు జరిగిందని అన్నారు అంతేకాకుండా హోప్ ఫౌండేషన్ రానున్న కాలంలో ఎన్నో సేవా కార్యక్రమాలు చేయాలని మా గురించి మీరు ప్రార్థన చేయాలని మిమ్మ లను ఎంతగానో వేడుకుంటూ ఆ దేవుని ఆశీస్సులు మీకు ఎల్లప్పుడూ మీకు ఉండాలని మళ్లీ ఆ దేవుని తోడు ఉంటే మళ్ళీ వస్తావని అన్నారు

## ఎమ్మెల్యే నరేంద్ర వర్మ నాడు ఇచ్చిన మాట నేడు నెరవేర్చారు

డాక్టర్ గ్లోరి యానెట్ సాపాటి







**బాపట్ల జిల్లా క్రైమ్ బ్యూరో బడుగు కృష్ణ ఫిబ్రవరి 05 (అఖండ భూమి న్యూస్):** బాపట్ల ఎమ్మెల్యే వేగేసిన నరేంద్ర వర్మ ఆ నాడు ఇచ్చిన మాట నేడు నెరవేర్చి చూపించారు అని బాపట్ల పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి డాక్టర్ గ్లోరి యానెట్ సాపాటి హర్షం వ్యక్తం చేశారు ఈ సందర్భంగా మాట్లాడుతూ గత ప్రభుత్వంలో పొన్నూరు నుండి చందోలు మెయిన్ రోడ్డు అధ్వానంగాగుంతలమయం వర్షం వచ్చినప్పుడు జలమయం. అయ్యి ప్రయాణికులు వాహన చోదకులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటూ పడరాని పాట్లు పడేవారు అప్పుడు శాసనసభ్యులు నరేంద్ర వర్మ ఆ రోడ్డు పరిస్థితిని చూసి చలించి చాలా ఆవేదనతో వచ్చేది మన దేశం ప్రభుత్వం రాగానే వెంటనే రోడ్డు వేయించే బాధ్యత నాది అని ఆరోజు మాట ఇచ్చారు ఈరోజు ఆ మాట నెరవేర్చారు దానికి ఇదే నిదర్శనం. మన శాసనసభ్యులు వర్మ మాటలు చెప్పరు పనులు చేసి చూపిస్తారు ఒకసారి వచ్చి చూడండి అన్న విధంగా పొన్నూరు - చందోలు మెయిన్ రోడ్డు ఉంది అనుటలో ఎలాంటి సందేహం లేదు. ఈ సందర్భంగా డాక్టర్ గ్లోరి గౌరవ శాసనసభ్యులు వారికి కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలుపుతూ హర్షం వ్యక్తం చేశారు

# లోన్ కట్టలేదని వేధిస్తే బ్యాంకులపై కఠిన చర్యలు..!! సుప్రీంకోర్టు వార్నింగ్..!!




**నందికొట్కూరు ఫిబ్రవరి 05 (అఖండ భూమి న్యూస్):** సామాన్యులకు అర్థమయ్యేలా చాలా మంది బ్యాంకుల్లో (లేదా)ఫైనాన్స్,యాప్,లులో లోన్ తీసుకున్నప్పుడు, వాయిదాలు (ఈ.ఎం. ఐ.యస్) కట్టడం ఆలస్యమైతే రికవరీ ఏజెంట్లు ఇంటికి వచ్చి గొడవ చేయడం,ఫోన్లలో బూతులు తిట్టడం టలేదాఊ బంధువులకు ఫోన్ చేసి పరువు తీయడం వంటివి చేస్తుంటారు. తాజా తీర్పు అప్పు కట్టలేదని ఎవరినీ మానసికంగా వేధించకూడదు. రికవరీ ఏజెంట్లు గూండాల్లా ప్రవర్తిస్తే ఆ బ్యాంక్ లైసెన్స్ రద్దు చేసే అధికారం ఆర్.బి.ఐకి ఉందని కోర్టు హెచ్చరించింది. మీ హక్కురికవరీ ఏజెంట్ ఉదయం 8 గంటల ముందు,రాత్రి 7 గంటల తర్వాత ఫోన్ చేయకూడదు. మీ అనుమతి లేకుండా ఇంటికి రాకూడదు. ఏం చేయాలి?ఎవరైనా వేధిస్తే. భయపడకుండా వారి మాటలను రికార్డ్ చేసి పోలీసులకు టలేదాఊ నేరుగా ఆర్బిఐ.వెబ్సైట్లో ఫిర్యాదు చేయవచ్చు. జూనియర్ అడ్వకేట్స్ కోసం ఈ తీర్పు రైట్ టూ ప్రైవసీ (ఆర్టికల్ 21) మరియు ఆర్బిఐ ఫెయిర్ ప్రాక్టీసెస్ కోడ్ ఆధారంగా ఇవ్వబడింది. లీగల్ పాయింట్ బ్యాంకులు తమ రికవరీ ప్రక్రియను అవుట్ సోర్స్ చేసినంత మాత్రాన,ఏజెంట్లు చేసే అక్రమాలకు బ్యాంకులు బాధ్యత వహించనక్కర్లేదని అనడం కుదరదు (విక్యారియస్ లైబిలిటీ) బి.ఎన్.యస్ సెక్షన్లు ఏజెంట్లు బూతులు తిడితే బి.ఎన్.యస్.సెక్షన్ 296 (అబ్సనే యాక్ట్స్),బెదిరిస్తే సెక్షన్ 351(క్రిమినల్ ఇంటిమిడేషన్) కింద కేసులు నమోదు చేయవచ్చు.?కోర్టు వ్యాఖ్య..అప్పు తీసుకోవడం నేరం కాదు,అది ఒక ఒప్పందం మాత్రమే. రికవరీ అనేది చట్టబద్ధమైన పద్ధతిలో జరగాలి తప్ప భయపెట్టి కాదు. ముఖ్యమైన జడ్జిమెంట్(ల్యాండ్మార్క్ జడ్జమెంట్..ఫిబ్రవరి 3వ తారీకు,2026),కేసు పేరు:శాంతి ప్రసాద్ వర్సెస్ యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఠ అన్.ఆర్,కేసు నెంబర్: సివిల్ అప్పీల్ చీశీ.1045/2026,తేదీ: 3 ఫిబ్రవరి,2026,కోర్టు: గౌరవ సుప్రీంకోర్టు (బెంచ్ ఆఫ్ జస్టిస్ విక్రమ్ నాథ్ అండ్ జస్టిస్ కె.వి.విశ్వనాథన్), ?తీర్పుసారాంశం:రికవరీ ఏజెంట్లు బాధితుడి వ్యక్తిగత స్వేచ్ఛకు భంగం కలిగిస్తే,అది ప్రాథమిక హక్కుల ఉల్లంఘనే అవుతుంది. బ్యాంకులు తమ ఏజెంట్లకు క్రమశిక్షణ నేర్పాలి. లేని పక్షంలో భారీ జరిమానాలు విధిస్తాం అని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. వేధింపులకు గురైన పిటిషనర్ కు 5,00,000 లక్షల పరిహారం చెల్లించాలని బ్యాంకుని ఆదేశించింది.

అఖండ భూమి



# లోకకళ్యాణార్ధం లక్ష్మి గణపతి హోమం: గోకవరంలో భక్తిశ్రద్ధలతో నిర్వహణ

## పర్వదిన వేడుకలకు ఆరంభం

**గోకవరం, ఫిబ్రవరి 05 (అఖండ భూమి న్యూస్):** తూర్పుగోదావరి జిల్లా సంకష్టహర చతుర్ధి పర్వదినాన్ని పురస్కరించుకుని గోకవరం పట్టణంలో ఆధ్యాత్మిక వాతావరణం వెల్లివిరిసింది. ఈ సందర్భంగా స్థానిక తంటికొండ రోడ్డులోని సీఎండీ కార్యాలయం వద్ద లక్ష్మి గణపతి హోమం ఘనంగా నిర్వహించారు.



**కంబాల ఆధ్వర్యంలో హోమం**

విశ్వహిందూ ధర్మపరిరక్షణ రామసేన అధ్యక్షుడు, బీజేపీ నాయకుడు కంబాల శ్రీనివాసరావు, శ్రీమతి పద్మావతి దేవి గంగారత్నం దంపతుల ఆధ్వర్యంలో ఈ పూజా కార్యక్రమం భక్తిశ్రద్ధలతో జరిగింది.

**అర్చకులచే వైదిక విధానంలో నిర్వహణ**

అర్చకుడు డాక్టర్ వల్లూరి జగన్నాధరావు శర్మ శాస్త్రోక్తమైన వైదిక మంత్రోచ్చారణలతో లక్ష్మి గణపతి హోమాన్ని నిర్వహించారు. హోమంలో పాల్గొన్న భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రసాద స్వీకరణ చేశారు.

**లోకకళ్యాణ సంకల్పం**

ప్రజలందరూ సుఖసంతోషాలతో జీవించాలని, రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని, ఏటా పాడి పంటలు సమృద్ధిగా పండాలని సంకల్పంతో ఈ హోమం నిర్వహించామని కంబాల శ్రీనివాసరావు తెలిపారు.

**అన్ని వర్గాల శ్రేయస్సే లక్ష్యం**

అన్నదాతలు, వ్యాపారస్తులు, కార్మికులు, కర్షకులు సహా అన్ని రంగాల ప్రజలు ఆయురారోగ్యాలతో ఉండాలనే ఆకాంక్షతో ప్రతి నెలా లోకకళ్యాణార్థం లక్ష్మి గణపతి హోమం నిర్వహిస్తున్నామని ఆయన పేర్కొన్నారు.

**విశేషంగా పాల్గొన్న నాయకులు, కార్యకర్తలు**

ఈ కార్యక్రమంలో రామసేన సభ్యులు, బీజేపీ నాయకులు, రామసేన సిబ్బంది, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని హోమంలో ఆహుతులు సమర్పించారు.

**భక్తులతో కిటకిటలాడిన ప్రాంగణం**

హోమం సందర్భంగా సీఎండీ కార్యాలయ పరిసరాలు భక్తులతో కిటకిటలాడగా, ఆధ్యాత్మిక శాంతి, భక్తి భావాలు వెల్లివిరిశాయి. కార్యక్రమం విజయవంతంగా ముగియడంతో పాల్గొన్నవారు సంతృప్తి వ్యక్తం చేశారు.

# కూనవరం పంచాయతీలో నిధుల దుర్వినియోగం: సర్పంచ్‌పై చర్యలు తీసుకోవాలని ఆదివాసి సంక్షేమ పరిషత్ డిమాండ్



ఆరోపణలకు నాంది

**రంపచోడవరం, ఫిబ్రవరి 05 (అఖండ భూమి న్యూస్):** పోలవరం జిల్లా కూనవరం మండలం కూనవరం మేజర్ పంచాయతీలో నిధుల దుర్వినియోగం జరిగిందని ఆదివాసి సంక్షేమ పరిషత్ తీవ్ర ఆరోపణలు చేసింది. ఈ వ్యవహారంపై సర్పంచ్‌పై ఎస్సీ--ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని, చెక్ పవర్ రద్దుతో సరిపెట్టకుండా కఠిన చర్యలు తీసుకోవాలని సంఘం డిమాండ్ చేసింది.

**మొదటి ఫిర్యాదు వివరాలు**

నిధుల దుర్వినియోగం అంశాన్ని మొట్టమొదటిగా ఆదివాసి సంక్షేమ పరిషత్ వెలుగులోకి తీసుకువచ్చిందని సంఘం నాయకులు తెలిపారు. ఈ విషయమై స్థానిక ఐటిడిఏ ప్రాజెక్ట్ అధికారి, జిల్లా కలెక్టర్, జిల్లా పంచాయతీ శాఖ అధికారులకు ఫిర్యాదులు అందజేశామని పేర్కొన్నారు.

**లోపభూయిష్టమైన విచారణపై విమర్శలు**

ఫిర్యాదుల అనంతరం నిర్వహించిన విచారణ సరైన రీతిలో జరగలేదని, లోపభూయిష్టంగా సాగిందని సంఘం ఆరోపించింది. దీంతో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, పంచాయతీరాజ్ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ, గిరిజన సంక్షేమ శాఖ ప్రధాన కార్యదర్శి కార్యాలయాలకు మరోసారి ఫిర్యాదు చేసినట్లు వెల్లడించింది.

**ప్రాథమికంగా నిధుల దుర్వినియోగం నిర్ధారణ**

ఎట్టకేలకు అధికారులు కూనవరం పంచాయతీలో నిధుల దుర్వినియోగం జరిగినట్లు ప్రాథమికంగా ప్రకటించినప్పటికీ, పూర్తి స్థాయి సమగ్ర విచారణ ఇంకా జరగాల్సి ఉందని ఆదివాసి సంక్షేమ పరిషత్ స్పష్టం చేసింది.

**సీబీ--సీఐడీ విచారణ డిమాండ్**

నిధుల దుర్వినియోగం మొత్తం కోటికి పైగా ఉన్నట్లు అనుమానం ఉందని పేర్కొన్న ఆదివాసి సంక్షేమ పరిషత్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుంజ శ్రీను, ఈ వ్యవహారంపై సీబీ--సీఐడీ ఎంక్వయిరీ నిర్వహించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

**చట్టపరమైన అంశాల ప్రస్తావన**

షెడ్యూల్డ్ ప్రాంతాల్లో పెసా చట్టం, ఐదో షెడ్యూల్ ప్రకారం గిరిజనులకు ప్రత్యేక రక్షణలు ఉన్నాయని గుర్తు చేశారు. నాన్-ట్రైబల్ సర్పంచ్ నిధుల దుర్వినియోగానికి పాల్పడితే చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

**పదవి నుంచి తొలగింపు డిమాండ్**

నిధుల దుర్వినియోగం రుజువైన నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్ పంచాయతీ రాజ్ చట్టంలోని సెక్షన్ 249 ప్రకారం జిల్లా కలెక్టర్ సదరు సర్పంచ్‌ను పదవి నుంచి తొలగించాలని, మళ్లీ ఎన్నికల్లో పోటీ చేయకుండా అనర్హత వేటు వేయాలని ఆయన కోరారు.

**క్రిమినల్ కేసుల కోసం పిలుపు**

నిధుల గోల్‌మాల్‌కు పాల్పడ్డ వారిపై భారతీయ న్యాయ సంహితలోని సెక్షన్లు 316, 318, 336 కింద క్రిమినల్ కేసులు నమోదు చేయాలని, అలాగే ఎస్సీ--ఎస్టీ అట్రాసిటీ చట్టం కింద కూడా కేసులు పెట్టాలని డిమాండ్ చేశారు. దుర్వినియోగం చేసిన నిధులను వడ్డీతో సహా రికవరీ చేయాలని ప్రభుత్వాన్ని కరారు.

**గత విచారణలపై అనుమానాలు**

గతంలో జరిగిన విచారణల్లో కూడా అధికారుల చేతివాటాలు కొనసాగాయని, అందువల్లే నిధుల దుర్వినియోగంపై విచారణ నత్తనడకన సాగిందని కుంజ శ్రీను ఆరోపించారు.

**రాజకీయ నాయకులపై ప్రశ్నలు**

ఈ వ్యవహారంపై మొదట మీడియా సమావేశం నిర్వహించినప్పుడు ఎటువంటి అవకతవకలు లేవని చెప్పిన వారు, తప్పుడు ఆరోపణలు చేస్తున్న వారిపై కేసులు పెడతామని బెదిరించిన వారు ఇప్పుడు ఏమంటారని ఆయన ప్రశ్నించారు.

**జాతీయ కమిషన్‌కు ఫిర్యాదు హెచ్చరిక**

ప్రభుత్వం ఈ నిధుల దుర్వినియోగాన్ని తీవ్రంగా పరిగణలోకి తీసుకోకపోతే, జాతీయ షెడ్యూల్డ్ తెగల కమిషన్‌కు ఫిర్యాదు చేస్తామని ఆదివాసి సంక్షేమ పరిషత్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుంజ శ్రీను హెచ్చరించారు.

# గిరిజనులకు న్యాయం లక్ష్యం విజయవాడలో కేసులపై విచారణ చేపట్టిన రాష్ట్ర ఎస్‌టీ కమిషన్

## విచారణకు శ్రీకారం

**రంపచోడవరం, ఫిబ్రవరి 05 (అఖండ భూమి న్యూస్):** గురువారం నాడు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర షెడ్యూల్డ్ ట్రైబ్స్ కమిషన్ చైర్మన్ శ్రీ బొజ్జి రెడ్డి విజయవాడలోని స్టేట్ కమిషన్ కోర్టులో జడ్జి హోదాలో పలు కీలక కేసులపై విచారణ ప్రారంభించారు. గిరిజనులకు సంబంధించిన ఫిర్యాదులు, అట్రాసిటీ కేసులపై ప్రత్యేక దృష్టి సారించారు.

అధికారుల హాజరు

ఈ విచారణకు సంబంధించి కంకిపాడు డీఎస్పీ, విజయవాడ సీఐ, వెటర్నరీ డైరెక్టర్ తదితర అధికారులు కమిషన్ ఎదుట హాజరై, తమకు సంబంధించిన కేసుల్లో వాదనలు వినిపించారు.

కీలక అంశాల వెలుగులోకి రావడం

విచారణలో భాగంగా విజయవాడ సీఐ కొన్ని షెడ్యూల్డ్ ట్రైబ్స్ అట్రాసిటీ కేసులను నమోదు చేయకపోవడం, అలాగే కొన్ని సందర్భాల్లో గిరిజనులను అనవసరంగా ఇబ్బందులకు గురి చేసినట్టు స్పష్టమైన ఆధారాలు బయటపడ్డాయి.

**కఠిన ఆదేశాలు**

ఈ అంశాలను తీవ్రంగా పరిగణించిన కమిషన్ చైర్మన్, సంబంధిత అధికారిపై తగిన చర్యలు తీసుకోవాలని డీజీపీకి లేఖ రాయాలని ఆదేశించారు. విధుల్లో నిర్లక్ష్యం వహించిన అధికారులపై కఠిన చర్యలు తప్పవని స్పష్టం చేశారు.

**గిరిజనుల హక్కులపై స్పష్టత**

గిరిజనులకు ఎక్కడైనా అన్యాయం జరిగితే రాష్ట్ర షెడ్యూల్డ్ ట్రైబ్స్ కమిషన్ ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించదని కమిషన్ తేల్చి చెప్పింది. బాధ్యులైన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించింది.



**తదుపరి చర్యలు**

విచారణలో భాగంగా కొన్ని కేసుల్లో తదుపరి విచారణ తేదీలను నిర్ణయించగా, మరికొన్ని కేసుల్లో తుది తీర్పులు వెలువరించారు.

**కమిషన్ లక్ష్యం**

షెడ్యూల్డ్ ట్రైబ్స్ హక్కుల పరిరక్షణే ప్రధాన లక్ష్యంగా రాష్ట్ర ఎస్‌టీ కమిషన్ న్యాయబద్ధంగా, కఠినంగా వ్యవహరిస్తోందని కమిషన్ స్పష్టం చేసింది. గిరిజనులకు న్యాయం జరిగే వరకు పోరాటం కొనసాగుతుందని తెలిపింది.

**దత్తాత్రేయస్వామివారికి విశేషపూజలు**

శ్రీశైలం ఫిబ్రవరి 05 (అఖండ భూమి న్యూస్): లోకకల్యాణంకోసం దేవాలయ ప్రాంగణం నందు త్రిఫలవృక్షం క్రింద నెలకొని ఉన్న శ్రీ దత్తాత్రేయస్వామివారికి విశేషపూజలను నిర్వహించింది. ప్రతి గురువారం దేవస్థానసేవగా సర్కారీసేవగాఈ కైంకర్యం జరిపించబడుతోంది. ఈ పూజాకార్యక్రమం నిర్విఘ్నంగా జరిగేందుకు ముందుగా మహాగణపతిపూజను జరిపించబడింది. ఆ తరువాత దత్తాత్రేయస్వామివారికి పంచామృతాభిషేకం, విశేషపూజలు నిర్వహించబడ్డాయి. లోకోద్ధరణకోసమై బ్రహ్మ,విష్ణు,మహేశ్వరులు ఒకే స్వరూపములో దత్తాత్రేయునిగా అవతరించారు. అందుకే త్రిమూర్తి స్వరూపునిగా దత్తాత్రేయుడు ప్రసిద్ధుడు. కాగా శ్రీశైలక్షేత్రానికి దత్తాత్రేయుల వారికి ఎంతో దగ్గర సంబంధం ఉంది. ఆలయ ప్రాంగణంలోని త్రిఫలవృక్షం క్రింద దత్తాత్రేయులవారు తపస్సు చేశారని ప్రతీతి. అందుకే ఈ వృక్షానికి దత్తాత్రేయ వృక్షమని పేరు. కాగా దత్తాత్రేయస్వామివారు కలియుగంలో గోదావరితీరాన పిఠాపురంలో శ్రీపాదవల్లభునిగా జన్మించారు. వీరు ఒకసారి శ్రీశైలక్షేత్రంలోనే చాతుర్మాస్య వ్రతాన్ని ఆచరించినట్లుగా గురుచరిత్రలో చెప్పబడింది. కాగా శ్రీపాదవల్లభుడు తమ శిష్యులకు ఆయా తీర్థక్షేత్రాల మహిమావిశేషాలను పేర్కొనే సందర్భంలో కూడా శ్రీశైలాన్ని పలుసార్లు ప్రస్తావించారు. శ్రీపాదవల్లభుల జన్మ తరువాత మహారాష్ట్రలోని కరంజినగరములో నృసింహసరస్వతి స్వామిగా దత్తాత్రేయస్వామివారు జన్మించారు.వీరు ఒకసారి మహాశివరాత్రి రోజున శ్రీశైలమల్లికార్జునుని సేవించినట్లుగా కూడా గురుచరిత్ర చెబుతోంది. నృసింహసరస్వతి వారు తమ అవతార సమాప్తిని శ్రీశైలంలోని పాతాళగంగలోనే చేశారు. కలియుగ ప్రభావం రోజు రోజుకు ఎక్కువకావడముతో, నృసింహసరస్వతీస్వామి అదృశ్య రూపములో ఉండి తన భక్తులను రక్షించాలని నిర్ణయించారు. దాంతో భౌతికదేహాన్ని త్యజించేందుకు నలుగురు శిష్యులతో కలిసి శ్రీశైలానికి వచ్చారు. శ్రీశైలంలోని కదళీవనం దగ్గర తమ శిష్యులు చూస్తుండగానే నృసింహసరస్వతిస్వామివారు అరటి ఆకులతో చేసిన ఒక ఆసనంపై కూర్చొని, కృష్ణానదిలో ప్రవేశించి, కొంతదూరం ఆ అరటిఆకులపైనే పయనిస్తూ, అదృశ్యమైనట్లు గురుచరిత్ర చెబుతోంది.

# అక్షరాస్యతే సమాజ..!! అభివృద్ధికి పునాది..!! కమిషనర్ జి.వెంకట రామిరెడ్డి..



**నందికొట్కూరు ఫిబ్రవరి 05 (అఖండ భూమి న్యూస్):** నందికొట్కూరు పట్టణంలోని నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా తీర్చిదిద్దేందుకు సమిష్టి కృషి అవసరమని నందికొట్కూరు మున్సిపల్ కమిషనర్ జి.వెంకట రామిరెడ్డి పేర్కొన్నారు.పట్టణంలోని హాజినగర్ ఉర్దూ పాఠశాలలో గురువారం నిర్వహించిన “ఉల్లాస్ -- అక్షర ఆంధ్ర” కార్యక్రమం భాగంగా వలంటీర్లకు ఒకరోజు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు.సమాజంలోని అందరికీ జీవితకాల అభ్యసన అవకాశాలు కల్పించడమే ఈ కార్యక్రమం లక్ష్యమని అధికారులు తెలిపారు.నిరక్షరాస్యులకు చదువు నేర్పడం ద్వారా వారి జీవన ప్రమాణాలను మెరుగుపరచవచ్చని అభిప్రాయపడ్డారు.ఈ సందర్భంగా నందికొట్కూరు కమిషనర్ జి.వెంకట రామిరెడ్డి మాట్లాడుతూ పట్టణంలో చదువు రాని వారిని గుర్తించి,వారికి ప్రతిరోజూ సాయంత్రం ఒక గంటపాటు పాఠాలు చెప్పేలా వలంటీర్లు బాధ్యతగా పనిచేయాలని సూచించారు.అక్షరాస్యత పెంపొందితే కుటుంబ స్థాయి నుంచి సమాజ స్థాయి వరకు అభివృద్ధి సాధ్యమవుతుందని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో నందికొట్కూరు మున్సిపల్ కమిషనర్ వెంకట రామిరెడ్డి,ప్రమీలమ్మ,సి.ఓ అర్చన,జయంతి, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సీమ వైసీపీ నేతల చలో పోతిరెడ్డిపాడు పై ఘాటుగా స్పందించిన శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖరరెడ్డి





**శ్రీశైలం ఫిబ్రవరి 05 (అఖండ భూమి న్యూస్):** ఐదేళ్ల వైసీపీ పాలనలో రాయలసీమ ప్రాజెక్టుల ఏమి వెలగబెట్టారో చర్చకు సిద్ధమా.. నాడు పోతిరెడ్డి పాడు నుంచి తెలుగుగంగ ద్వార సీమకు సాగునీరు అందించిన మహానుభావుడు స్వర్గీయ ఎన్టీఆర్ నేడు చంద్రబాబు నాయుడు ప్రాజెక్టులన్నింటి గాడిలోపెట్టారు... ప్రతి ప్రాజెక్టులో పుష్కలంగా పూర్తిస్థాయిలో నీటి నిల్వ ఉంది, ఖరీఫ్ లో పుష్కలంగా సాగునీరు అందించాం.. ఇప్పుడు రబీలో కూడా అందిస్తాం. ఎన్డీయే కూటమి ప్రభుత్వంలో రైతులు కానీ, వైసీపీ కార్యకర్తలు కానీ సాగునీటికి ఇబ్బంది ఉందని ధర్నాలు చేశారా... రెండు కార్లపంటలకు సాగునీరు అందిస్తున్నాం.. పొలాలకు ఆయకట్టు రోడ్లు వేశాం..తద్వారా పొలాల విలువలు పెంచాం.. మరి సీమకు ఏమి ద్రోహం జరిగిందని తప్పుడు కూతలతో ప్రజలను మోసం చేస్తారు.వైసీపీ నేతల జీవితమే అబద్దాల మయం.రైతులు, ప్రజలు వైసీపీ నేతలను నిలదీసి అడగండి.. వారి కళ్లకు పంటపొలాల్లో పారె సాగునీటిని చూపించడం.

# సంకటహర చతుర్ధి సందర్బంగా అయ్యప్ప ఆలయంలో ప్రత్యేక పూజలు, హోమం



**డోన్ ప్రతినిధి గణేష్, ఫిబ్రవరి 05(అఖండభూమి న్యూస్):** డోన్ పట్టణంలోని స్థానిక తత్వమసి అయ్యప్ప ఆలయంలో ప్రధాన అర్చకులు ప్రహ్లద శర్మ ఆధ్వర్యంలో వెంకటాచలం గురుస్వామి దంపతులు మరియు లక్ష్మీనారాయణ దంపతులు ప్రత్యేక పూజలు చేసి గణపతి హోమం చేశారు, అనంతరం భక్తాధులకు అల్పాహారం బిక్ష ఏర్పాటు చేశారు..

# ఘనంగా రెయిన్బో ఉన్నత పాఠశాలలో వీడ్కోలు వేడుకలు



**యర్రగొండపాలెం ఫిబ్రవరి 05 (అఖండ భూమి న్యూస్):** పట్టణంలోని స్థానిక రెయిన్బో ఉన్నత పాఠశాలలో ప్రిన్సిపాల్ నిఖిలా అధ్యక్షతన గురువారం పదోవ తరగతి చదువుతున్న విద్యార్థులకు వీడ్కోలు కార్యక్రమ వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా మండల విద్యాశాఖ అధికారి పి ఆంజనేయులు పాల్గొన్నారు.పదవ తరగతి పరీక్షలు రాయనున్న విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు.క్రమశిక్షణ, విధేయతలతో కష్టపడి పరీక్షలు రాసి ఉత్తమ ఫలితాలు సాధించాలని ఆకాంక్షించారు.భవిష్యత్ లో ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు.పాఠశాల చైర్మన్ దొంతా కిరణ్ గౌడ్ మాట్లాడుతూ బంగారు భవిష్యత్ కి చదివే చక్కటి మార్గం అన్నారు.ప్రతి విద్యార్థి ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలని చెప్పారు.పదవ తరగతి పరీక్షలు రాసేందుకు సిద్ధం అవుతున్న విద్యార్థినీ, విద్యార్థులకు పాఠశాల యాజమాన్యం ద్వారా యంఈఓ ఆంజనేయులు,ఎంపిపి కిరణ్ గౌడ్ చేతుల మీదుగా పరీక్ష అట్టలు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది,విద్యార్థులు పాల్గొన్నారు.

# భద్రవరంలో పలు అభివృద్ధి పనులకు శంఖుస్థాపన చేసిన ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ..





**ఏలేశ్వరం, ఫిబ్రవరి 05 (అఖండ భూమి న్యూస్):** కాకినాడ జిల్లా ఏలేశ్వరం మండలం భద్రవరం గ్రామంలో పలు అభివృద్ధి పనుల ప్రారంభోత్సవం,పలు అభివృద్ధి పనులకు శంఖుస్థాపన స్థానిక ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ చేశారు.గ్రామానికి విచ్చేసిన ఎమ్మెల్యే సత్యప్రభకు టిడిపి నాయకులు ఘన స్వాగతం పలికారు.భద్రవరం గ్రామంలో రూ. 42 లక్షల రూపాయల వ్యయంతో చేపట్టిన అభివృద్ధి పనులను నాయకుల చేతుల మీదుగా ప్రారంభించారు.జలజీవన్ మిషన్ ద్వారా రూ 37 లక్షల రూపాయలతో నూతనంగా నిర్మించిన వాటర్ ట్యాంక్ ను రూ 5 లక్షల రూపాయల నిధులతో నూతనంగా నిర్మించిన సి సి రోడ్డును స్థానిక నాయకుల సమక్షంలో ఎమ్మెల్యే సత్యప్రభ చేతుల మీదుగా ప్రారంభోత్సవం జరిపించారు.గ్రామంలో కొత్త లే అవుట్ నందు లక్షా ఇరవై వేల రూపాయలతో నూతనంగా నిర్మించనున్న చేతి పంపుకి శంకుస్థాపన చేపట్టారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే సత్యప్రభ మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధి సంక్షేమం దిశగా కూటమి పాలన కొనసాగుతోందని తెలిపారు.ఈ కార్యక్రమంలో జనసేన రాష్ట్ర సంయుక్త కార్యదర్శి మేడిశెట్టి బాబీ,ఎంపీపీ గొల్లపల్లి బుజ్జి,లింగంపల్లి సొసైటీ అధ్యక్షులు పెంటకోట మోహన్,ఏలేశ్వరం టౌన్ నాయకులు బొదిరెడ్డి గోపి,సర్పంచ్ సుబ్బారావు,టీడీపీ నాయకులు జిగటాపు సూరిబాబు,కొప్పుల బాబ్జీ,చిక్కాల లక్ష్మణరావు, నీలి సత్తిబాబు తదితరులు పాల్గొన్నారు.

# జీపు--బైక్ ఢీ : ఇద్దరికీ తీవ్ర గాయాలు



**జి.మాడుగుల, ఫిబ్రవరి 05 (అఖండ భూమి న్యూస్):** జి.మాడుగుల మండలంలోని భిరం పంచాయతీ పరిధి అనర్భ గ్రామం సమీపంలో జీపు--ద్విచక్ర వాహనం ఢీకొన్న ఘటనలో ఇద్దరు యువకులకు తీవ్ర గాయాలయ్యాయి. ఈ ప్రమాదంలో ఇద్దరి కాళ్లు విరిగిపోయి పరిస్థితి విషమంగా మారింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం, కిల్లంకోట పంచాయతీ కే.బందవీధి గ్రామానికి చెందిన తీపూరి తిరుపతిరావు, ఎంద్రపల్లి మురళి సొంత పనిపై ద్విచక్ర వాహనంపై జి.మాడుగుల వెళ్లి తిరిగి వస్తున్నారు. ఈ క్రమంలో భిరం పంచాయతీ అనర్భ గ్రామం సమీపానికి రాగానే మద్దిగరువు వారపు సంత నుంచి ప్రయాణికులతో వస్తున్న జీపు ఎదురెదురుగా ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో బైక్‌పై ప్రయాణిస్తున్న ఇద్దరికీ తీవ్ర గాయాలు కాగా, రెండు కాళ్లు విరిగిపోయినట్లు సమాచారం. స్థానికులు వెంటనే స్పందించి క్షతగాత్రులను ప్రాథమిక చికిత్స నిమిత్తం జి.మాడుగుల పీహెచ్సీకి తరలించారు. అక్కడి నుంచి మెరుగైన చికిత్స కోసం పాడేరు జిల్లా ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టాల్సి ఉంది.

# జి.మాడుగుల ణ= డిపోలో తహసీల్దార్ రాజ్‌కుమార్ ఆకస్మిక తనిఖీ.

**జి మాడుగుల ఫిబ్రవరి 05 (అఖండ భూమి న్యూస్):** జి.మాడుగుల మండల కేంద్రంలోని డీఆర్ డిపోలో తహసీల్దార్ రాజ్‌కుమార్ ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా డిపోలో ఉన్న రికార్డులు, నిల్వల రిజిస్టర్లను పరిశీలించారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం రేషన్ సరఫరా సక్రమంగా జరుగుతున్నదీ లేనిదీ పరిశీలించిన తహసీల్దార్, ఎలాంటి అవకతవకలకు ఆస్కారం లేకుండా పారదర్శకంగా వ్యవహరించాలని సిబ్బందికి సూచించారు. ప్రజలకు అవసరమైన సరుకులు సమయానికి అందేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ తనిఖీల్లో వీఆర్వో సింహాచలం, జి.మాడుగుల సెల్స్‌మన్ గండేరు నిరీక్షణ రావు తదితరులు పాల్గొన్నారు.

# పంట అవశేషాలను కాల్చడం వలన కలిగే నష్టాలు పై అవగాహన



**యర్రగొండపాలెం ఫిబ్రవరి 05 (అఖండ భూమి న్యూస్):** యర్రగొండపాలెం మండలంలోని బోయలపల్లి, కాశి కుంట తండా, మొగుళ్లపల్లి, మిల్లంపల్లి గ్రామాల్లో మండల వ్యవసాయధికారి కె. నీరజ ఆధ్వర్యంలో ఒంగోలు జిల్లా వనరుల కేంద్రం వ్యవసాయాధికారి వి.వి. శేషమ్మ భూసార పరీక్షా ఫలితాల కార్డుపై అవగాహనా కార్యక్రమం నిర్వహించినారు.వ్యవసాయాధికారి వి.వి.శేషమ్మ మాట్లాడుతూ భూసార పరీక్షా ఫలితాల కార్డు మరియు నేల ఆరోగ్యం గురించి వివరించి వీటి ఆధారంగా వివిధ పంటలలో ఎరువుల యాజమాన్యం, సేంద్రియ మరియు జీవన ఎరువుల ప్రాముఖ్యత, వాటి వాడకం, పంట అవశేషాలను కాల్చడం వలన కలిగే నష్టాలు గురించి వివరించారు. భూసార పరీక్షల ఆధారం గా రసాయనిక ఎరువులు వాడాలని, పంటలు వేసేముందు పచ్చిరొట్ట ఎరువులు జనుము, జీలుగ, పిల్లిపెసర వేసుకొని పూత సమయంలో భూమిలో కలియ దున్నుకొంటే భూసారం వృద్ధి చెంది కర్బన శాతం పెరిగి నేల సారవంతం అవుతుందని తెలిపారు. మండల వ్యవసాయాధికారి కె. నీరజ వ్యవసాయ పథకాలు, ఎ. పి. ఎఫ్. ఆర్ మొబైల్ యాప్ గురించి వివరించారు. అనంతరం నేల ఆరోగ్యం, భూసార పరీక్షా విధానం, ఫలితాల వివరణ,సమస్యాత్మక భూములను బాగు చేయుట, జీవన ఎరువుల గురించిన కరదీపికలను రైతులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ~ాజుూ టి. పొట్టయ్య, ఆ యా గ్రామాల వి. ఎ. ఎ.లు, మరియు రైతులు పాల్గొన్నారు.

# గ్రామంలో ప్రతి ఇంటికి తాగునీరు అందిస్తాం:కొనకాల రవి కిరణ్.



**ఫిబ్రవరి 05 (అఖండ భూమి న్యూస్):** ( రేపల్లె నియోజకవర్గ ఇన్చార్జ్ సిహెచ్ రాంబాబు. చెరుకుపల్లి, ఫిబ్రవరి 5. అఖండ భూమి న్యూస్ ) గ్రామపంచాయతీ పరిధిలో ప్రతి ఇంటికి త్రాగునీరు అందించేందుకు త్వరితగతిన చర్యలు చేపట్టనున్నట్లు గ్రామపంచాయతీ సర్పంచ్ కొనకాల నాగమల్లేశ్వరి తనయుడు కొనకాల రవి కిరణ్ తెలిపారు. పాలెం గ్రామపంచాయతీ పరిధిలో మెట్ట గౌడ పాలెం, గంజిరబోయినవారిపాలెం, పొదిలివారిపాలెం, ఆట్ల వెంకటరెడ్డి పాలెం త్రాగునీటి సరఫరా పై స్థానికలతో సమీక్ష జరిపారు. కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వ పథకాల ద్వారా త్వరలో ప్రతి ఇంటికి త్రాగునీరు అందే విధంగా కార్యాచరణ రూపొందించినట్లు ఆయన గ్రామస్తులకు తెలిపారు.

## ఇర్రిపాకలో శివ కేశవుల సన్నిధిలో జరగబోయే కళ్యాణ మహోత్సవ ఏర్పాట్లలో ఎమ్మెల్యే నెహ్రూ



**జగ్గంపేట,ఫిబ్రవరి 05 (అఖండ భూమి న్యూస్):** కాకినాడ జిల్లా జగ్గంపేట మండలం ఇర్రిపాక గ్రామంలో ఏలేరు నది తీరాన కొలువై ఉన్న శివ కేశవుల ఆలయంలో ఎమ్మెల్యే,టిటిడి బోర్డు మెంబర్ జ్యోతుల నెహ్రూ,కాకినాడ జిల్లా టీడీపీ అధ్యక్షులు జ్యోతుల నవీన్ ఆధ్వర్యంలో చూసిన కనులదే భాగ్యం అన్నట్టు టీటీడీ,అన్నవరం,శ్రీశైలం దేవస్థానాల అర్చకులు,వేద పండితులు ఆధ్వర్యంలో శ్రీనివాస కళ్యాణం,శ్రీ వీర వెంకట సత్యనారాయణ స్వామి వారి కళ్యాణం,శ్రీ భ్రమరాంబికా సమేత మల్లికార్జున స్వామి వారి కళ్యాణ మహోత్సవాలను నిర్వహిస్తున్నారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఎమ్మెల్యే నెహ్రూ మాట్లాడుతూ ఈ లోక కళ్యాణానికి ప్రతి ఒక్కరూ ఆహ్వానితులేనని,కళ్యాణ మహోత్సవాలను తిలకించడానికి వచ్చిన భక్తులకు అన్ని రకాల ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. దూరప్రాంతాల నుండి వచ్చే భక్తులకు బస్సుల సదుపాయం కల్పిస్తున్నట్లు ఆయన మీడియా ద్వారా ప్రజలకు తెలియజేశారు.ఈ సందర్భంగా ఆయన టిడిపి నాయకులతో కలిసి కళ్యాణ మహోత్సవ ఏర్పాట్లు పరిశీలించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ డైరెక్టర్ కొత్త కొండబాబు,జగ్గంపేట మార్కెట్ కమిటీ చైర్మన్ అడపా భరత్,కిర్లంపూడి మండల టిడిపి అధ్యక్షుడు వీరంరెడ్డి కాశీబాబు,జగ్గంపేట నియోజకవర్గం అభివృద్ధి కమిటీ మెంబర్ భూపాలపట్నం ప్రసాద్,మార్కెట్ కమిటీ డైరెక్టర్ బొదిరెడ్ల సుబ్బారావు,యువ నాయకులు బొడ్డేటి సుమన్,పాలచర్ల నాగేంద్ర చౌదరి,నెహ్రూ వ్యక్తిగత కార్యదర్శులు ప్రసాద్,బుజ్జి తదితరులు ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రు పాటు పాల్గొని ఏర్పాట్లను పర్యవేక్షించారు.

## వ్యవసాయ రంగాన్ని మరింత అభివృద్ధి చేసేందుకు కృషి




**పూషడుపు కుమారస్వామి ఫిబ్రవరి 05 (అఖండ భూమి న్యూస్):** ( రేపల్లె నియోజకవర్గ ఇంచార్జ్ సిహెచ్ రాంబాబు చెరుకుపల్లి, ఫిబ్రవరి 5, అఖండ భూమి న్యూస్ ) రానున్న కాలంలో రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం వ్యవసాయ రంగాన్ని మరింత అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తుందండటంలో ఎలాంటి సందేహం లేదని టిడిపి సీనియర్ నాయకులు పొలిటికల్ మేనేజర్ పూషడుపు కుమారస్వామి అన్నారు. రాష్ట్ర తెలుగుదేశం పార్టీ పిలుపుమేరకు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అధ్యక్షతన అమరావతి నిర్వహిస్తున్న నీటి సంరక్షణ- భద్రత - భవిష్యత్తు కార్యక్రమానికి తరలి వెళ్లే సాగునీటి సంఘాల అధ్యక్ష ఉపాధ్యక్షుల ర్యాలీని ఆయన జెండా ఊపి ప్రారంభించారు. వెల్లటూరి ఛానల్ పరిధిలోని డిసి చైర్మన్, వైస్ చైర్మన్ నీటి సంఘాల అధ్యక్షులు ఉపాధ్యక్షులు చెరుకుపల్లి నుండి బయలుదేరి వెళ్లారు.ఈ కార్యక్రమంలో నీటి సంఘాల డిస్ట్రిబ్యూషన్ కమిటీ అధ్యక్షులు ఎర్రం శెట్టి వెంకట కరుణ శ్రీనివాసరావు, వైస్ చైర్మన్ వెలగపూడి రవి ప్రసాద్, ఏఈ నీలం సువర్చల, విశ్వం శెట్టి శ్రీనివాసరావు, లచ్చి రామారావు ఛానల్ పరిధిలోని అధ్యక్షులు ఉపాధ్యక్షులు పాల్గొన్నారు. ప్రారంభించారు.

## శ్రీ నెట్టికంటుడికి 25 లక్షల గల ఆస్తిని విరాళం



**గుంతకల్లు ప్రతినిధి కసాపురం సురేష్ ఫిబ్రవరి 05 (అఖండ భూమి న్యూస్):** అనంతపురం జిల్లా గుంతకల్లు పట్టణానికి చెందిన చెందిన పువ్వాడ చంద్రశేఖర్ గారి కుమారులు 1. శ్రీనివాసులు 2. గురుప్రసాద్ లు తమ స్వార్జితము లో గల కసాపురం గ్రామం నందలి స్రా నెంబర్ 04/2009 దాఖలా ప్లాట్ నంబర్లు 16,24 మరియు 25 లో మొత్తం 269.35 చదరపు గజాలు స్థలము ను దేవస్థానం కార్యనిర్వహణాధికారి శ్రీ మేడేపల్లి విజయరాజు గారికి గుంతకల్లు సబ్ రిజిస్ట్రేషన్ కార్యాలయము నందు రిజిస్ట్రేషన్ నంబర్ 722/2026 ద్వారా చేసి దేవస్థానం ప్రధాన అర్చకులు శ్రీ కె.రాఘవాచార్యులు , ఉప ప్రధాన అర్చకులు శ్రీ కె.ప్రశాంత్ , సహాయ కార్యనిర్వహణాధికారి శ్రీ ఓ.వెంకటేశ్వరుడు మరియు కసాపురం గ్రామం పెద్దలు శ్రీ హనుమన్న , మనోహర్, ప్రసాదరెడ్డి, తిక్కస్వామి, రామాంజనేయులు వారి సమక్షంలో అందచేసియున్నారు . ఇట్టి స్థలం మార్కెట్ విలువ ప్రకారం దాదాపు 25 లక్షలు వరకు ఉండగలదని అంచనా.

## కోరుకొండ సమీపంలో పెద్దపులి సంచారం: అప్రమత్తంగా ఉండాలని సూచిస్తున్న అధికారులు



**గోకవరం, ఫిబ్రవరి 05;(అఖండ భూమి న్యూస్)**తూర్పుగోదావరి జిల్లా సీతానగరం మండలం కోరుకొండ పరిసర ప్రాంతాల్లో పెద్దపులి సంచారం కనిపించడంతో స్థానిక ప్రజలు అప్రమత్తమయ్యారు. ఇటీవల గ్రామాలకు సమీపంలోని రహదారులు, మెట్ట ప్రాంతాల్లో పెద్దపులి సంచరిస్తున్న దృశ్యాలు గ్రామస్తులకు కనిపించడంతో ఈ విషయం చర్చనీయాంశంగా మారింది. గత నెల రోజులుగా రాజమండ్రి, తోర్రేడు ప్రాంతాలు సహా చుట్టుపక్కల కొన్ని గ్రామాల్లో ఈ పెద్దపులి సంచారం ఉన్నట్లు స్థానికులు చెబుతున్నారు. అడవికి ఆనుకుని ఉన్న ప్రాంతాల్లో తిరుగుతున్న ఈ పెద్దపులి అప్పుడప్పుడు గ్రామాల వైపు రావడం వల్ల ప్రజల్లో సహజంగానే ఆందోళన నెలకొంది. ఈ విషయమై సమాచారం అందిన వెంటనే అటవీ శాఖ అధికారులు పరిస్థితిని గమనిస్తున్నట్లు తెలుస్తోంది. పెద్దపులి కదలికలను అంచనా వేసేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయని, ప్రజలు ఎవరూ భయపడకుండా జాగ్రత్తలు పాటించాలని అధికారులు సూచిస్తున్నారు. ముఖ్యంగా రాత్రి వేళల్లో ఒంటరిగా బయటకు వెళ్లకుండా ఉండాలని, పశువులను భద్రంగా ఉంచాలని సూచనలు ఇస్తున్నారు. గ్రామస్తులు వ్యవసాయ పనులు, రోజువారీ అవసరాల కోసం బయటకు వెళ్లే సమయంలో అప్రమత్తంగా ఉండాలని, పిల్లలను ఒంటరిగా బయటకు పంపకుండా జాగ్రత్తలు తీసుకోవాలని కోరుతున్నారు. పెద్దపులి సంచారం సహజ అటవీ పరిధిలో భాగమేనని, మానవ నివాసాలకు ముప్పు కలగకుండా తగిన చర్యలు తీసుకుంటామని అధికారులు తెలియజేస్తున్నారు. అవసరమైతే ట్రాప్ కెమెరాలు ఏర్పాటు చేయడం, గస్తీ పెంచడం, పరిస్థితిని బట్టి పెద్దపులిని అటవీ ప్రాంతంలోనే నిలుపుదల చేయడం వంటి చర్యలు చేపట్టే అవకాశం ఉందని అధికారులు పేర్కొంటున్నారు. ప్రజలు సహకరించాలని, ఎలాంటి అపోహలకు లోనుకాకుండా అధికారులకు సమాచారం అందించాలని కోరుతున్నారు. కోరుకొండ, సీతానగరం పరిసర గ్రామాల్లో పెద్దపులి సంచారం నేపథ్యంలో ప్రజల భద్రతే ప్రధాన లక్ష్యంగా అటవీ శాఖ అప్రమత్తంగా వ్యవహరిస్తోందని, పరిస్థితిని నిరంతరం పర్యవేక్షిస్తున్నామని సంబంధిత అధికారులు స్పష్టం చేస్తున్నారు.

## బిఆర్ఎస్ అభ్యర్ధుల తోనే అభివృద్ధి సాధ్యం

మాజీ ఎమ్మెల్యే బిక్షమయ్య...



**యాదగిరిగుట్ట ఫిబ్రవరి 5. (అఖండభూమి న్యూస్):** బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులతోనే మున్సిపల్ వార్డులు అభివృద్ధి చెందుతాయని ఆలేరు మాజీ ఎమ్మెల్యే, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బూడిద బిక్షమయ్య గౌడ్ అన్నారు. గురువారం నాడు యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట మున్సిపాలిటీ పరిధిలోని 2,3 వార్డుల అభ్యర్థులు పాపట్ల నరహరి, కోలా కావేరి వెంకటేష్ ల కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరుతూ ఆయన మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి, భువనగిరి పార్లమెంటు నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జి క్యామ మల్లేశం, రాష్ట్ర నాయకులు కల్లూరి రామచంద్రారెడ్డి, టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు కర్ర వెంకటయ్యతో కలిసి ఇంటింటికి వెళ్లి, ఓటర్లను కలిసి, కారు గుర్తుకు ఓటు వేసి, వార్డుల అభివృద్ధి కోసం కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో అభ్యర్థులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు....

## 15 కేజీల ఎండు గంజాయి పట్టివేత



**భద్రాచలం, ఫిబ్రవరి 05 (అఖండ భూమి న్యూస్):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా,భద్రాచలం ఆర్టీఏ ఆఫీస్ వద్ద అక్రమంగా తరలిస్తున్న 15 కేజీల ఎండు గంజాయిని ఎక్సైజ్ ఎన్ఫోర్స్మెంట్ అధికారులు స్వాధీనం చేసుకున్నారు.దాని విలువ సుమారు రూ.10.73 లక్షలు ఉంటుందని అధికారులు పేర్కొన్నారు.గంజాయితో పాటు కారు,రెండు సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకుని ఇద్దరు నిందితులను అదుపులోకి తీసుకున్నారు.ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ...యువత సులభంగా డబ్బులు సంపాదించాలని ఉద్దేశంతో గంజాయి,ఇతరత్ర మత్తు పదార్థాలను అమ్మడం వంటి మార్గాలు ఎన్నుకోవడం వల్ల యువత భవిష్యత్తును పూర్తిగా నాశనం చేసుకుంటున్నాయని ఇలాంటి చట్ట వ్యతిరేక మార్గాలను విడిచి మంచి మార్గాన్ని ఎన్నుకొని మంచి జీవితాన్ని గడపాలని కోరారు.

# వై.యస్.ఆర్.సి.పార్టీ పోతిరెడ్డిపాడులో జరిగిన భారీ బహిరంగ సభ విజయవంతం...!!




**నందికొట్కూరు ఫిబ్రవరి 05 (అఖండ భూమి న్యూస్):** వైఎస్ఆర్సిపి పార్టీ ఆదేశాల మేరకు రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు పనులపై పోతిరెడ్డిపాడులో భారీ బహిరంగ సభ వైయస్సార్సీపి నంద్యాల జిల్లా అధ్యక్షులు కాటసాని.రాంభూపాల్ రెడ్డి అధ్యక్షతన జరిగింది.వైఎస్ఆర్సిపి పార్టీ రాష్ట్ర యువజన విభాగం అధ్యక్షుడు బైరెడ్డి.సిద్ధార్థ రెడ్డి మరియు నందికొట్కూరు వైఎస్ఆర్సిపి ఇంచార్జ్ డాక్టర్.దారా.సుధీర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేయడం జరిగింది.ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా వైఎస్సార్సీపీ పార్టీ ప్రధాన కార్యదర్శి సజ్జల.రామకృష్ణారెడ్డి,పెద్దిరెడ్డి. రామచంద్రారెడ్డి, హాజరయ్యారు.రాయలసీమ వై.యస్.ఆర్.సి.పార్టీ నేతలు,అందరూ అతిధులుగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రివర్యులు వైయస్ జగన్మోహన్ రెడ్డి రాయలసీమ ఎడారి ప్రాంతమని రాయలసీమ ప్రాంత ప్రజల కోసం సాగునీరు త్రాగునీటి కోసం రాయలసీమ ఎత్తిపోతల పథకాన్ని ప్రారంభించడం జరిగిందన్నారు. వైఎస్ఆర్సిపి ప్రభుత్వం లోనే 80% శాతం పనులు పూర్తి చేయడం జరిగింది.అయితే ఏ.పీ ముఖ్యమంత్రి నారా.చంద్రబాబునాయుడు,తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,ఇద్దరూ కలిసి చీకటి ఒప్పందాన్ని చేసుకుని రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు నిర్మాణాన్ని పూర్తి చేయకుండా నిలిపివేయడం జరిగింది.అని ఆరోపించారు.రైతుల సంక్షేమం కోసం వై.యస్ రాజశేఖర్ రెడ్డి,వై. యస్.జగన్మోహన్ రెడ్డి,ఇద్దరూ ఎల్లప్పుడూ కష్టపడి పని చేసేవారు. వైఎస్ఆర్సిపి పార్టీ అంటే బడుగు బలహీన వర్గాల పార్టీ,రైతు శ్రామికుల పార్టీ అని అన్నారు.రాయలసీమ ప్రాంతానికి రావలసిన సాగునీటి,త్రాగునీటి హక్కుల కోసం వైఎస్ఆర్సిపి పార్టీ నిరంతరము పోరాటం చేస్తుంది అని అన్నారు.రాయలసీమ లిఫ్టు ఇరిగేషన్ ప్రాజెక్టు పూర్తి చేసేందుకు రాయలసీమ ప్రాంత ప్రజలు,రైతాంగం భారీగా తరలివచ్చి రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ కోసం ప్రతి ఒక్కరూ పోరాటాలకు సిద్ధం కావాలని అని పిలుపునిచ్చారు.2029 సంవత్సరంలో వైఎస్ఆర్సిపి పార్టీ వచ్చిన తర్వాత రాయలసీమ లిఫ్టు ఇరిగేషన్ పనులు పూర్తిగా చేస్తామని హామీ ఇవ్వడం జరిగింది.భవిష్యత్తు తరాలను దృష్టిలో ఉంచుకొని స్వర్గీయ దివంగత నేత డాక్టర్.వై.యస్. రాజశేఖర్ రెడ్డి,మాజీ ముఖ్యమంత్రి వై.యస్ జగన్మోహన్ రెడ్డి ఇద్దరూ నిజమైన విజినారి నాయకులు అని పేర్కొన్నారు.ప్రస్తుతం పాలకులు వ్యక్తిగత లాభాల కోసం రాష్ట్రాన్ని తాకట్టు పెట్టారు అని విమర్శించారు.రాయలసీమ ఎత్తిపోతల పథకంపై రాజకీయాల కతీతంగా అందరూ ఏకమై కలిసికట్టుగా పోరాటం చేయాలని పిలుపునిచ్చారు.వై.యస్.జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి అయిన తర్వాత రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ ఎత్తిపోతల పథకానికి పూర్తి చేస్తాము అని అన్నారు.సాగు నీరు,త్రాగునీరు హక్కుల కోసం ప్రజలు ఉద్యమించవలసిన అవసరం ఎంతైనా ఉంది అని అన్నారు. రాయలసీమ ఎత్తిపోతల పథకాన్ని పున:ప్రారంభించాలి అంటే మనమందరము కలిసి వైయస్ జగన్మోహన్ రెడ్డిని మరొకసారి ముఖ్యమంత్రిగా చేయాలని పిలుపునిచ్చారు.మనకు న్యాయం జరిగే వరకు పోరాటం కొనసాగించాలని నేతలు రాయలసీమ రైతాంగానికి పిలుపును ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి మాజీ మంత్రులు,మాజీ ఎమ్మెల్యేలు,ఎమ్మెల్సీలు,మేయర్లు,మాజీ మేయర్లు,ప్రజా ప్రతినిధులు,అభిమానులు,కార్యకర్తలు, తదితరులు, పాల్గొనడం జరిగింది.

# కామారెడ్డి మున్సిపల్ పై కాంగ్రెస్ జెండా ఎగురవేయడం కాయం

మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో షబ్బీర్ అలీ గర్జన..





**కామారెడ్డి జిల్లా ప్రతినిధి; ఫిబ్రవరి 05 (అఖండ భూమి న్యూస్):** మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో3, 4, 5, 8, 26, 29, 30, 31 వార్డులలో షబ్బీర్ అలీ పర్యటనకు ప్రజలు గురువారం బ్రహ్మరథం పట్టారు. మహిళలుహారతులతో, యువత గజమాలలతో ఆయనకు ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా షబ్బీర్ అలీ మాట్లాడుతూ. అందరూ వచ్చి అభివృద్ధి చేస్తామని వాగ్దానాలు చేస్తారు.. కానీ మేము అభివృద్ధి చేసి, చేసిన అభివృద్ధిని చూపించి ఓట్లు అడుగుతున్నాం అన్నారు. ముఖం చాటేసిన నాయకులకు బుద్ధి చెప్పండి ప్రజలకు పిలుపునిచ్చారు.ఎన్నికల్లో గెలిచిన తర్వాత రెండున్నర ఏళ్లు ప్రజలకు ముఖం చాటేసిన నాయకులు, మళ్లీ ఇప్పుడు ఓట్ల కోసం వస్తున్నారు. కేవలం రెచ్చగొట్టే మాటలతో, కుల మతాల మధ్య చిచ్చు పెట్టి ఓట్లు దండుకోవాలని చూస్తున్నారు. అలాంటి వారి పట్ల జాగ్రత్తగా ఉండాలన్నారు.

మానవత్వమే మా మతం: మనుషులంతా ఒక్కటే. మానవత్వం తర్వాతే మతాలు, కులాలు వస్తాయి. మనకు కావాల్సింది అభివృద్ధి. కామారెడ్డిని రాష్ట్రంలోనే ఒక రోల్ మోడల్గా తీర్చిదిద్దడమే నా లక్ష్యం అన్నారు.కామారెడ్డి ప్రత్యేక మేనిఫెస్టో ముందుకు వెళ్దాం పట్టణ సమగ్ర అభివృద్ధి కోసం మేము ఒక ప్రత్యేక మేనిఫెస్టోను రూపొందించాం అన్నారు. ఇది కేవలం కాగితాల మీద ఉండే హామీ కాదు, ప్రతి వార్డుకు ఒక నిర్దిష్టమైన ప్రణాళిక. డ్రైనేజీలు, వీధి దీపాలు, మౌలిక వసతుల కల్పనలో మా అభ్యర్థులు మీకు జవాబుదారీగా ఉంటారు. నేనే పూచీకత్తు -- నేనే బాధ్యత: మీరు మా అభ్యర్థులను ఆశీర్వదించి గెలిపించండి. కామారెడ్డి పట్టణ అభివృద్ధికి నేనే పూచీకత్తుగా ఉంటాను. ప్రభుత్వం నుంచి నిధులు తీసుకురావడంలో, పనులను పర్యవేక్షించడంలో నేను ముందుండి నడిపిస్తాను. అభివృద్ధి విషయంలో వెనకడుగు వేసే ప్రసక్తే లేదు. హస్తం గుర్తుకే మన ఓటు వేయండి ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రతి ఇంటికీ చేరుతున్నాయి. ఈ అభివృద్ధి యజ్ఞం ఇలాగే కొనసాగాలంటే, కామారెడ్డి పట్టణం అభివృద్ధి పథంలో దూసుకు పోవాలంటే.చేతి గుర్తుకే మీ ఓటు వేసి మా అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరుతున్నాను అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు ఎన్నికల్లో పోటీ చేస్తున్న అభ్యర్థులు పాల్గొన్నారు.

# అధికారం మనది.. అభివృద్ధి చేసేది మనమే- మంత్రి పొంగులేటి



**కొత్తగూడెం,ఫిబ్రవరి 05(అఖండ భూమి న్యూస్)**గురువారం కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ లోని ఎన్నికల ప్రచారంలో భాగంగా పలు డివిజన్లలో నిర్వహించిన రోడ్ షో కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు.ఎన్నికల వేళ స్వతంత్రుల ముసుగులో వచ్చే కొత్త అవతారాలను నమ్మవద్దు...'నాకు శీనన్న తెలుసు,ఆయనకు నేను సన్నిహితుడిని'అంటూ మీ ముందుకు వచ్చే వారు ఎవరికీ దగ్గర కాదు"అని అన్నారు. తెలంగాణ రాజకీయ లబ్ధి కోసం సొంత మనుషులమని చెప్పుకునే వారి పట్ల కార్యకర్తలు,ఓటర్లు అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు.

**– అధికారం లేని వారికి ఓటెందుకు?**

ప్రతిపక్షాల తీరును ఎండగడుతూ “ప్రభుత్వం మనది, అధికారం మనది. అభివృద్ధి చేసే సత్తా కూడా మనకే ఉంది. కనీసం అధికారం చేతిలోలేని ప్రత్యర్థులు ప్రజలకు ఏం చేస్తారు ? వారు ఏ విధంగా అభివృద్ధిని తీసుకువస్తారు ?” అని అన్నారు. అభివృద్ధి చేయాలన్నా, నిధులు తేవాలన్నా అది అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వానికే సాధ్యమని స్పష్టం చేశారు.

**– ఇండ్లు,పట్టాలు ఇచ్చేది మనమే**

గృహ నిర్మాణం, రెవెన్యూ శాఖలు తన వద్దే ఉన్నాయని గుర్తుచేస్తూ, ఇండ్లు, ఇండ్ల స్థలాలు ఇచ్చే అధికారం తనకు ఉందని పొంగులేటి పేర్కొన్నారు. ఏప్రిల్ నుంచి మరో విడత ఇందిరమ్మ ఇండ్ల మంజూరు ప్రారంభిస్తామని, అర్హులైన ప్రతి ఒక్కరికీ న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. అధికారం మన దగ్గర ఉన్నప్పుడు ప్రత్యర్థుల మాటలకు తావులేదని కార్యకర్తల్లో ఉత్సాహం నింపారు.

**– సైనికుల్లా కదలండి...**

కాంగ్రెస్ – సీపీఎం కూటమి అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా ప్రతి కార్యకర్త పనిచేయాలని పిలుపునిచ్చారు.ఒక్కో కార్యకర్త రేవంత్ రెడ్డిలా,పొంగులేటిలా మారి విపక్షాల కుట్రలను తిప్పికొట్టాలని కోరారు.స్వతంత్రుల ముసుగులో వస్తున్న మోసకారి శక్తులకు ఈ నెల 11న జరిగే ఎన్నికల్లో ఓటుతో బుద్ధి చెప్పి,కొత్తగూడెం పై హస్తం జెండా ఎగురవేయాలని మంత్రి పిలుపునిచ్చారు.

## పెళ్లి పేరుతో యువతిని మోసం చేసి అత్యాచారం చేసిన వ్యక్తి పై కేసు.



**ఆసిఫాబాద్ ఫిబ్రవరి 05 అఖండ భూమి న్యూస్ :**కొమురంభీం జిల్లా.ఆసిఫాబాద్ నిందితుడికి 10 ఏళ్ల కఠిన కారాగార శిక్ష, 20 వేల రూపాయల జరిమానా - జిల్లా ఎస్పీ నితిక పంత్. ఆసిఫాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో యువతిని పెళ్లి చేసుకుంటానని నమ్మించి లైంగికంగా వేధించిన కేసులో నిందితుడికి కోర్టు 10 సంవత్సరాల కఠిన కారాగార శిక్షతో పాటు రూ.20,000 జరిమానా విధించిందని జిల్లా ఎస్పీ నితిక పంత్ ఐపీఎస్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆసిఫాబాద్ జిల్లా మరియు సెషన్స్ న్యాయస్థానం ప్రధాన న్యాయమూర్తి ఎం.వి రమేశ్ ఈ కేసులో విచారణ పూర్తి చేసి తీర్పు వెలువరించినట్లు ఎస్పీ వివరించారు. ఆసిఫాబాద్కు చెందిన బాధితురాలిని పెళ్లి చేసుకుంటానని చెప్పి, 2021 జనవరి లో వివాహం చేసుకుందామని నమ్మబలికి, 2020 డిసెంబర్ లో పలుమార్లు లైంగిక దాడి చేసాడు. అనంతరం అతడు వేరే అమ్మాయి ని పెళ్లి చేసుకున్నాడు. ఈ ఆరోపణలపై బొమ్మన ప్రశాంత్ పై కేసు నమోదైందని తెలిపారు. ఈ కేసులో ప్రశాంత్ను దోషిగా నిర్ధారించి 10 సంవత్సరాల కఠిన కారాగార శిక్షతో పాటు రూ.20,000 జరిమానా విధించిందని ఎస్పీ తెలిపారు. ఈ కేసు దర్యాప్తును ఆసిఫాబాద్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ ఏ. అశోక్ సమర్థవంతంగా నిర్వహించారని, న్యాయస్థానంలో ప్రభుత్వ అభియోగం తరపున పబ్లిక్ ప్రాసిక్యూటర్ జగన్మోహన్ రావు వాదనలు వినిపించారని ఎస్పీ పేర్కొన్నారు. కేసు విచారణలో ప్రస్తుత ఏఎస్పీ చిత్తరంజన్ , ఆసిఫాబాద్ సీఐ బాలాజీ వర ప్రసాద్, కోర్ట్ లైజనింగ్ ఆఫీసర్ ఏఎస్ఐ రామ్సింగ్ల పర్యవేక్షణ జరిగిందన్నారు. పెళ్లి పేరుతో మోసం చేసి మహిళలను లైంగికంగా వేధించే వారిపై కఠిన చర్యలు తప్పవని జిల్లా ఎస్పీ నితిక పంత్ ఐపీఎస్ స్పష్టం చేశారు.

## సీఎం కప్ లో భాగంగా 10వ తారీఖున జిల్లాస్థాయి పవర్ లిఫ్టింగ్ ఎంపిక పోటీలు

– జిల్లా ప్రధాన కార్యదర్శి జివి రామిరెడ్డి



**భద్రాచలం,ఫిబ్రవరి 05 (అఖండ భూమి న్యూస్):**గ్రామీణ స్థాయి క్రీడాకారుల యొక్క ప్రతిభను వెలికి తీసేందుకు ఏర్పాటుచేసిన సీఎం కప్ లో భాగంగా ఈ నెల 10వ తారీఖున భద్రాచలం సిటీ స్టైల్ జిమ్ సెంటర్ నందు ఉదయం 9 గంటలకు ఈ పోటీలు ప్రారంభమవుతాయని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ జనరల్ సెక్రెటరీ జివి రామిరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...ఆన్లైన్లో ఎంపిక చేసుకున్న పవర్ లిఫ్టింగ్ క్రీడాకారులు అందరూ కూడా ఈ యొక్క జిల్లాస్థాయి ఎంపిక పోటీలలో పాల్గొని,ఎంపిక పోటీల్లో సెలెక్ట్ అయి,స్టేట్ లెవెల్ పవర్ లిఫ్టింగ్ పోటీలలో విజయం సాధించి భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు ఎక్కువ పతకాలు తీసుకొని రావాలని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు.ఈ పోటీలో పాల్గొనే క్రీడాకారులకు మధ్యాహ్నం ఉచిత భోజన సదుపాయం కలదు. మరిన్ని వివరములకు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జనరల్ సెక్రెటరీ జీవి రామిరెడ్డి నెంబర్ 9966 588 688,9642 120 130 లను సంప్రదించాలని తెలియజేశారు.

## ఇందిరమ్మ ఇల్లుకు ముగ్గులు వేసిన సర్పంచ్ ఐరేని నరసయ్య



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి; ఫిబ్రవరి 05 (అఖండ భూమి న్యూస్):** కామారెడ్డి జిల్లా దోమకొండ మండల కేంద్రంలో గురువారం ఇందిరమ్మ ఇల్లును మంజూరు చేస్తూ ప్రొసీడింగ్ పత్రాలను సర్పంచ్ ఐరన్ నరసయ్య చేతుల మీదిగా లబ్ధిదారులకు అందజేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారంతో ఇల్లు లేని నిరుపేదలందరికీ ఇండ్లను మంజూరు చేయడమే లక్ష్యంగా పెట్టుకొని తెలంగాణ రాష్ట్రంలో భారీ సంఖ్యలో ఇల్లు మంజూరు చేస్తున్నామని అన్నారు. నిరుపేద ఇల్లు లేని వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి సభ్యుడు తీగల తిరుమల గౌడ్, సీతారాం మధు ముదిరాజ్, ఉప సర్పంచ్ బొమ్మెర శ్రీనివాస్, పాలకుర్తి శేఖర్, నాగారపు ఎల్లయ్య, కదిరే గోపాల్ రెడ్డి లు గ్రామస్తులు పాల్గొన్నారు.

## మున్సిపల్ ఎన్నికల సందర్భంగా ఎన్నికల ప్రవర్తన నియమావళి తప్పనిసరిగా పాటించాలి -- డిఎస్పీ వెంకటేశ్వర్లు



**మహబూబ్ నగర్. ఫిబ్రవరి 5. అఖండ భూమి న్యూస్ :**మహబూబ్నగర్ జిల్లాలో జరుగనున్న మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల సంఘం రూపొందించిన ఎన్నికల ప్రవర్తన నియమావళిని ప్రతి అభ్యర్థి తప్పనిసరిగా పాటించాలని మహబూబ్నగర్ డిఎస్పీ వెంకటేశ్వర్లు సూచించారు. మహబూబ్నగర్ మున్సిపల్ కార్పొరేషన్తో పాటు భూత్పూర్, దేవరకద్ర మున్సిపాలిటీల పరిధిలో పోటీ చేస్తున్న అభ్యర్థులు, వారి అనుచరులు ఎన్నికల నియమాలను కచ్చితంగా అనుసరించాలని ఆయన ఒక పత్రికా ప్రకటనలో తెలిపారు. ఎన్నికల ప్రచార కార్యక్రమాల నిర్వహణలో భాగంగా వినియోగించే వాహనాలకు సంబంధించి ముందుగా సంబంధిత మున్సిపల్ కమిషనర్ కార్యాలయం నుండి అనుమతి పొందాలని, అనంతరం మహబూబ్నగర్ డిఎస్పీ కార్యాలయంలో మైక్ వినియోగం, ర్యాలీలు నిర్వహించడం, బహిరంగ సభలు ఏర్పాటు చేయడం వంటి కార్యక్రమాలకు ప్రత్యేక అనుమతులు తీసుకోవాలని డిఎస్పీ స్పష్టం చేశారు. అనుమతులు లేకుండా ప్రచార వాహనాలు వినియోగించడం, మైక్లు వినియోగించడం, ర్యాలీలు నిర్వహించడం లేదా బహిరంగ సభలు ఏర్పాటు చేయడం నిషేధమని ఆయన హెచ్చరించారు.ఎన్నికల సమయంలో ప్రజల శాంతి భద్రతలు అత్యంత ముఖ్యమని, అందువల్ల ప్రతి అభ్యర్థి మరియు వారి అనుచరులు ఎన్నికల ప్రవర్తన నియమావళిని గౌరవించి వ్యవహరించాలని సూచించారు. ఎవరైనా అభ్యర్థులు లేదా వారి అనుచరులు ఎన్నికల నియమాలను ఉల్లంఘించినట్లు గుర్తించిన పక్షంలో, ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోబడతాయని డిఎస్పీ వెంకటేశ్వర్లు స్పష్టం చేశారు. మున్సిపల్ ఎన్నికలు పారదర్శకంగా, శాంతియుత వాతావరణంలో జరగడానికి అభ్యర్థులు, రాజకీయ పార్టీలు మరియు ప్రజలు పోలీస్ శాఖకు పూర్తి స్థాయిలో సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# ముఖ్యమంత్రి బహిరంగ సభ ఏర్పాట్లను క్షేత్రస్థాయిలో పరిశీలించిన జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా




**పరిగి. ఫిబ్రవరి 5. అఖండ భూమి న్యూస్ :** ఈ నెల 07-02-2026న పరిగి పోలీస్ స్టేషన్ పరిధిలోని నారాయణపూర్ గ్రామంలో నిర్వహించనున్న తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి భారీ బహిరంగ సభ ఏర్పాట్లను పురస్కరించుకుని జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా, ఐపీఎస్ నేడు సభా ప్రాంగణాన్ని మరియు పరిసర ప్రాంతాలను క్షేత్రస్థాయిలో విస్తృతంగా పరిశీలించారు. ఈ సందర్భంగా సభ నిర్వహించనున్న ప్రధాన ప్రాంగణం, ప్రముఖులు కూర్చునే డి-రింగ్ భద్రతా మండలం, ప్రజలు కూర్చునే విభాగాలు, ప్రవేశ--నిష్క్రమణ మార్గాలను ఎస్పీ క్షుణ్ణంగా తనిఖీ చేశారు. ముఖ్యమంత్రి రాక కోసం సిద్ధం చేస్తున్న హెలిప్యాడ్ నిర్మాణ పనులను కూడా పరిశీలించి, భద్రతా ప్రమాణాలలో ఎలాంటి లోపాలు తలెత్తకుండా పటిష్ట చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. సభకు భారీగా ప్రజలు హాజరయ్యే అవకాశాన్ని దృష్టిలో ఉంచుకుని వాహనాల పార్కింగ్ ఏర్పాట్లు, ట్రాఫిక్ మళ్లింపు మార్గాలు, పాదచారుల సౌకర్యాలు, బారికేడింగ్ పనులను ఎస్పీ సమీక్షించారు. అత్యవసర పరిస్థితులను సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు క్విక్ రెస్పాన్స్ బృందాలు, అంబులెన్సులు, అగ్నిమాపక సిబ్బంది సిద్ధంగా ఉండేలా ముందస్తు ఏర్పాట్లు చేయాలని సూచించారు. అనంతరం బందోబస్తు నిర్వహణపై స్థానిక పోలీస్ అధికారులు మరియు ఇతర విభాగాలతో సమీక్ష నిర్వహించిన ఎస్పీ, శాంతిభద్రతల పరిరక్షణ, గుంపు నియంత్రణ, ట్రాఫిక్ నిర్వహణ వంటి అంశాలపై పలు కీలక సూచనలు చేశారు. ప్రతి అధికారి అప్రమత్తంగా విధులు నిర్వర్తిస్తూ ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని శాఖలతో సమన్వయంతో పనిచేయాలని స్పష్టం చేశారు.ముఖ్యమంత్రి పర్యటన ప్రశాంతంగా, సురక్షితంగా, విజయవంతంగా జరిగేలా సమగ్ర ప్రణాళికతో ముందుకు సాగాలని జిల్లా ఎస్పీ అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పీ బి. రాములు నాయక్, పరిగి డీఎస్పీ శ్రీనివాస్, తాండూర్ డీఎస్పీ నర్సింగ్ యాదయ్య, డీసీఆర్బీ డీఎస్పీ జానయ్య, డీటీసీ డీఎస్పీ శ్రీనివాసులు, ఏఆర్ డీఎస్పీ వీరేష్, సీఐలు, ఆర్ఐలు, ఎస్ఐలు, ఆర్ఎస్ఐలు మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# కామారెడ్డిలో కాంగ్రెస్‌కు భారీ మద్దతు...



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి; ఫిబ్రవరి 5 (అఖండ భూమి న్యూస్);** రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ సమక్షంలో గురువారం గెలుపు ప్రతిజ్ఞ కామారెడ్డి మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా కాంగ్రెస్ పార్టీకి మద్దతు పెరుగుతోంది. పట్టణంలోని 42, 43 వార్డుల నుండి ప్రజలు భారీ సంఖ్యలో తరలివచ్చి, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీకి తమ సంపూర్ణ మద్దతు ప్రకటించారు. అభివృద్ధిని చూసే ఈ నిర్ణయం వార్డు ప్రజలు తీసుకున్నారని అన్నారు. షబ్బీర్ అలీ గారు కామారెడ్డి నియోజకవర్గంలో చేపడుతున్న అభివృద్ధి పనులను చూసి ఆకర్షితులమయ్యామని ఈ సందర్భంగా స్థానిక ప్రజలు పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ చేస్తున్న సేవలు, షబ్బీర్ అలీ నాయకత్వంపై మాకు నమ్మకం ఉంది. అందుకే మా 42, 43 వార్డులలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను స్వచ్ఛందంగా భారీ మెజారిటీతో గెలిపించుకుంటాం అని వారు నినదించారు. ఈ సందర్భంగా వార్డు ప్రజలను ఉద్దేశించి మహమ్మద్ అలీ షబ్బీర్ మాట్లాడుతూ.. ప్రజలు చూపిస్తున్న ప్రేమాభిమానాలకు కృతజ్ఞతలు తెలిపారు. నేరుగా కలవండి: "వార్డులలో ఎలాంటి సమస్యలు ఉన్నా, ఏవైనా ఇబ్బందులు ఎదురైనా సంకోచించకుండా నేరుగా నా దృష్టికి తీసుకురండి. మీ సమస్యలను పరిష్కరించడానికి నేను ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని అన్నారు. సంక్షేమానికి పెద్దపీట: కాంగ్రెస్ ప్రభుత్వం పేదల సంక్షేమం కోసం పని చేస్తోందని, అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాలు అందేలా చూస్తామని హామీ ఇచ్చారు. అభివృద్ధికి ఓటు వేయండి పట్టణాన్ని మరింత సుందరంగా, సౌకర్యవంతంగా తీర్చిదిద్దాలంటే కాంగ్రెస్ అభ్యర్థుల విజయం అవసరమని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో 42 వ వార్డు అభ్యర్థి కుబ్రా ఆతీక్. 43 వార్డ్ అభ్యర్థి సోమన్నగారి రాజు స్థానిక కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు , పెద్ద ఎత్తున మహిళలు, యువత పాల్గొన్నారు.


# వార్డు అభివృద్ధి కోసం యాదగిరిని గెలిపించాలి...

## ప్రజలను కోరిన సిపిఎం రాష్ట్ర నాయకులు నరసింహ...




**భూదాన్ పోచంపల్లి ఫిబ్రవరి 5. (అఖండభూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా భూదాన్ పోచంపల్లి మున్సిపాలిటీ పరిధిలోని నాలుగో వార్డు అభివృద్ధికై సిపిఎం పార్టీ అభ్యర్థి వద్దేపల్లి యాదగిరిని గెలిపించాలని కోరుతూ గురువారంనాడు సిపిఎం రాష్ట్ర నాయకులు కొండమడుగు నరసింహ నాయకతో కలిసి ఇంటింటికి వెళ్లి, ఓటర్లను కలిసి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి వరకు దేశాన్ని, రాష్ట్రాన్ని, మున్సిపల్ పట్టణాలను పాలించిన పార్టీలు అభివృద్ధి మరచి, ప్రస్తుతం ఎన్నికలలో మాకు ఓటు వేసి గెలిపించాలి అని అడగడం సిగ్గుమాలిన చర్యగా అభివర్ణించారు. ప్రస్తుతం పాలన చేసిన పార్టీలు ఎందుకు పట్టణాలను అభివృద్ధి చేయలేదని ఈ సందర్భంగా ఆయన నిలదీశారు. 74వ రాజ్యాంగం సవరణ ద్వారా పట్టణ, స్థానిక సంస్థలకు సంబంధించిన కొన్ని నియమ నిబంధనలను స్పష్టంగా పేర్కొన్న విషయాన్ని ఈ సందర్భంగా ప్రస్తావించారు. పౌరులకు సంబంధించిన ఆరోగ్య సంరక్షణ, విద్య పరిరక్షణ, గృహ నిర్మాణం, రవాణా, మౌలిక వసతులను తీర్చవలసిన బాధ్యత ఆయా స్థానిక సంస్థలపై ఉంటుందని చెప్పారు. అధికారంలో ఉన్న రాజకీయ పార్టీలు వీటిని గాలికి వదిలి, పాలన కొనసాగిస్తున్నాయని ఆరోపించారు. పోచంపల్లి మున్సిపాలిటీ అభివృద్ధికి ఆమడ దూరంలో ఉందని అన్నారు. పట్టణంలో ఏ వార్డు చూసినా రోడ్లు, మురుగు కాలువల నిర్మాణం, విద్యుత్తు వీధి దీపాలు లాంటి సమస్యలు స్వాగతం పలుకుతున్నాయని చెప్పారు. ప్రధానంగా నాలుగో వార్డులో అధిక శాతం దళితులు, పేదలు నివసిస్తున్నారని తెలిపారు. వారందరికీ ఇండ్లు, ఇండ్ల స్థలాలు, ఉపాధి, మురుగు కాలువలు, సిసి రోడ్ల లాంటి సమస్యలు ప్రధానంగా ఉన్నాయని అన్నారు. వార్డును ఆనుకొని ఉన్న స్మశాన వాటిక చుట్టూ ప్రహరీ గోడ లేకపోవడంతో ప్రజలు భయభ్రాంతులకు గురవుతున్నారని వివరించారు. ఇరుకు రోడ్లతో ప్రమాదాలు సైతం జరుగుతున్నాయని అన్నారు. వాటిలో ఉన్న సమస్యలు పరిష్కారం కోసం నిరంతరం పోరాటాలు నిర్వహిస్తున్న సిపిఎం పార్టీ అభ్యర్థి వద్దేపల్లి యాదగిరికి వార్డు ప్రజలు ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ అభ్యర్థి వద్దేపల్లి యాదగిరి, సిపిఎం జిల్లా నాయకులు కోట రామచంద్రారెడ్డి, పట్టణ కార్యదర్శి దుబ్బాక జగన్, మండల కార్యదర్శి వర్గ సభ్యులు మంచాల మధు, పట్టణ నాయకులు పొన్నమోని కృష్ణ, బుగ్గ లక్ష్మయ్య, బొడిగ రాజన్ బాబు, పోతగల రామచంద్రం, గుర్ర బాలయ్య, నల్ల బాలయ్య, తదితరులు పాల్గొన్నారు....

# ఈనెల 18న అమరావతికి బిల్ గేట్స్.. చంద్రబాబుతో కీలక భేటీ ...!



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి; ఫిబ్రవరి 5 (అఖండ భూమి న్యూస్ );** మైక్రోసాఫ్ట్ వ్యవస్థాపకుడు బిల్ గేట్స్ ఈనెల 18న రాజధాని అమరావతిలో పర్యటించనున్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబుతో భేటీ అయి, గత ఏడాది 'బిల్‌ఉమెలిండా గేట్స్ ఫౌండేషన్'తో కుదుర్చుకున్న ఒప్పందాల పురోగతిపై చర్చించనున్నారు. ముఖ్యంగా వ్యవసాయం, ఆరోగ్యం, విద్యా రంగాల్లో ఏఐ వినియోగంపై ఈ సమావేశం సాగనుంది. అలాగే, అమరావతి 'క్వాంటం వ్యాలీ'లో మైక్రోసాఫ్ట్ భారీ పెట్టుబడులపై స్పష్టత వచ్చే అవకాశం ఉంది.

# ఆతనదైన శైలిలో ప్రచారం నిర్వహిస్తున్న ఇమ్రాన్....




**భువనగిరి ఫిబ్రవరి 5. (అఖండభూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని మున్సిపాలిటీ పరిధిలో గల 10వ వార్డులో బిఆర్ఎస్, సిపిఐ, సిపిఎం పార్టీలు బలపరిచిన స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తున్న ఎండి ఇమ్రాన్ తనదైన శైలిలో విస్తృత ప్రచారం నిర్వహిస్తూ, ప్రజల నుండి ఆదరణ పొందుతున్నారు. గురువారం నాడు ఆయన ఇంటింటికి వెళ్లి, ప్రజల సమస్యలను స్వయంగా వినిపిస్తూ, పరిష్కారం కోసం స్పష్టమైన హామీలను ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన ప్రచారానికి ప్రజల నుండి అణుక్య స్పందన లభిస్తుంది. త్రాగునీరు, మురుగు కాలువల నిర్మాణం, రహదారులు, పారిశుద్ధ్యం, విద్యుత్ విధి దీపాలు వంటి మౌలిక సదుపాయాలపై స్పష్టమైన ధోరణిలో ఆయన చేస్తున్న ప్రచారం ప్రజలను ఆకట్టుకుంటుంది. సామాన్య ప్రజలతో సన్నిహితంగా మమేకమవుతూ, వార్డు అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తానని ఈ సందర్భంగా ఆయన ప్రజలకు భరోసా కల్పిస్తున్నారు. ప్రజల కష్ట సుఖాలలో అండగా నిలిచే నాయకుడిగా తనను ఆశీర్వదించాలని ప్రజలను అభ్యర్థించారు. ఇంటింటి ప్రచారానికి వెళ్తున్న ఆయనకు ప్రజల నుండి అనుష్క స్పందన లభిస్తుంది. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి బోలగాని సత్యనారాయణ, ఏఐటీయూసీ జిల్లా సహాయ కార్యదర్శి ఘనబోయిన వెంకటేష్, నాయకులు సామల శోభన్ బాబు, సిపిఐ పట్టణ కార్యదర్శి పుట్ట రమేష్, సహాయ కార్యదర్శి చింతల మల్లేష్, నాయకులు సతీష్, రిజ్వాన్, చింటూ, మహిళలు, తదితరులు పాల్గొన్నారు....

# జోరుగా ఎన్నికల ప్రచారం నిర్వహించిన ప్రభుత్వ విప్ బీర్ల....





**ఆలేరు ఫిబ్రవరి 5.(అఖండభూమి న్యూస్):** ఫిబ్రవరి 11న జరిగే మున్సిపల్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల విజయాన్ని కాంక్షిస్తూ గురువారం నాడు యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మున్సిపాలిటీ పరిధిలోని వివిధ వార్డులలో ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బీర్ల ఐలయ్య మున్సిపల్ ఎన్నికల ప్రచారం రెండోరోజు సైతం జోరుగా కొనసాగించారు. ఈ సందర్భంగా ఆయన అభ్యర్థులు, పార్టీ నాయకులతో కలిసి గడపగడపకు తిరుగుతూ ప్రజలను కలుసుకొని ఓటును అభ్యర్థించారు. ఆలేరు మున్సిపాలిటీలో మొత్తం సీట్లను సీట్లు కాంగ్రెస్ పార్టీనే కైవసం చేసుకుంటుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ప్రజల సమస్యలను పరిష్కరించడమే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ పని చేస్తోందని స్పష్టం చేశారు. డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఇచ్చిన అమూల్యమైన ఓటు హక్కును ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు, ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేయాలని ఈ సందర్భంగా ఆయన ఓటర్లను కోరారు.. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి ప్రజా సంక్షేమమే లక్ష్యంగా పాలన కొనసాగిస్తోందని చెప్పారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తూ ప్రజలకు న్యాయం చేసే దిశగా ప్రభుత్వం ముందుకు సాగుతోందని వివరించారు.ప్రధానంగా రైతుల సంక్షేమం కోసం రైతు భరోసా పథకాన్ని అమలు చేస్తూ, సాగుకు అవసరమైన ఆర్థిక భద్రతను కల్పిస్తోందని చెప్పారు. మహిళల ఆర్థిక స్వావలంబన కోసం మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యాన్ని ప్రవేశపెట్టి, మహిళల దైనందిన ఖర్చులను తగ్గించిందని అన్నారు. పేద కుటుంబాలకు ఉపశమనం కలిగించేలా 500 రూపాయలకే వంట గ్యాస్ సిలిండర్ అందిస్తూ గృహ వ్యయాన్ని తగ్గిస్తోందని తెలిపారు. యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు ఉద్యోగ నియామక ప్రక్రియను వేగవంతం చేసి ప్రభుత్వ శాఖలలో ఖాళీల భర్తీకి చర్యలు చేపట్టిందని గుర్తు చేశారు. విద్య, వైద్యం రంగాలకు అధిక ప్రాధాన్యత ఇస్తూ, ప్రభుత్వ పాఠశాలలు, ఆసుపత్రులను బలోపేతం చేస్తోందని వివరించారు. ఆరోగ్యశ్రీ ద్వారా పేదలకు మెరుగైన వైద్య సేవలు అందుబాటులోకి తీసుకొచ్చిందని చెప్పారు. దళితులు, బీసీలు, ఎస్టీలు, మైనారిటీల సంక్షేమం కోసం ప్రత్యేక పథకాలు అమలు చేస్తూ, అన్ని వర్గాల అభివృద్ధే లక్ష్యంగా పని చేస్తోందని స్పష్టం చేశారు. మున్సిపాలిటీలో రహదారులు, తాగునీరు, విద్యుత్, డ్రైనేజీ వంటి మౌలిక వసతుల అభివృద్ధికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని అన్నారు. మున్సిపాలిటీ వార్డు ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల విజయం కోసం ప్రజలందరూ సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభ్యర్థులు, తదితరులు పాల్గొన్నారు....

# వార్డు అభివృద్ధి కోసం సిపిఎం అభ్యర్థిని గెలిపించాలి...

## జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మల్లేశం...




**ఆలేరు ఫిబ్రవరి 5. (అఖండభూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మున్సిపాలిటీ పరిధిలోని నాలుగో వార్డు అభివృద్ధి కోసం సిపిఎం పార్టీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న మోరిగాడి భాగ్యలక్ష్మి అజయ్ కుమార్ ను గెలిపించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కల్లూరి మల్లేశం ప్రజలను కోరారు. గురువారం నాడు ఆయన పార్టీ నాయకులతో కలిసి ఇంటింటికి వెళ్లి, ఓటర్లను కలిశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరంతరం ప్రజా సమస్యల పరిష్కారం కోసం పోరాటాలు నిర్వహించే సిపిఎం పార్టీ అభ్యర్థిని ఫిబ్రవరి 11న జరిగే మున్సిపల్ ఎన్నికలలో అత్యధిక మెజార్టీతో గెలిపించి, వార్డును అన్ని రంగాలలో అభివృద్ధి చేసుకునేందుకు ప్రజల సహకరించాలని కోరారు. ప్రజా సమస్యలపై స్పష్టమైన అవగాహన కలిగి, ప్రజల కోసం పోరాటాలు నిర్వహించే అభ్యర్థులను గెలిపించుకోవాల్సిన ఆవశ్యకతను ఈ సందర్భంగా ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా నాయకులు, నాయకులు మోరిగాడి రమేష్, జూకంటి పౌల్, వడ్డేమాన్ బాలరాజు, మొరిగాడి మహేష్, ఘనగాని మల్లేష్, బొప్పిడి యాదగిరి, చెన్న రాజేష్, మోరిగాడి భాగ్యలక్ష్మి అజయ్ కుమార్, పుష్ప, మద్దెల కుమార్, యాసారపు ప్రసాద్, మొరిగాడి అంజయ్య, గొడుగు దాసు, మరిగాడి అనిత, శ్రీమన్ బాబు, బిక్షపతి, తదితరులు పాల్గొన్నారు...

# 12న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె విజయవంతం కోసం అన్ని రంగాల కార్మికులు కృషి చేయాలి....

## సిఐటియు జిల్లా అధ్యక్షులు కెసిఆర్....



**మోటకొండూర్ ఫిబ్రవరి 5. (అఖండభూమి న్యూస్):** కార్మిక వర్గానికి మరణ శాసనంగా రూపొందించిన నాలుగు లేబర్ కోడ్ల రద్దుకై ఫిబ్రవరి 12న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె విజయవంతం కోసం అన్ని రంగాల కార్మికులు కృషి చేయాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు కోమటిరెడ్డి చంద్రారెడ్డి కార్మిక వర్గానికి పిలుపునిచ్చారు. గురువారం నాడు యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూరు మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో సిఐటియు ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ కార్మికులు, మధ్యాహ్న భోజనం కార్మికులు, తహసిల్దార్ కార్యాలయం స్వీపర్ స్కావెంజర్స్, వసతి గృహ కార్మికులతో కలిసి సమ్మెకు సంబంధించిన కరపత్రాన్ని ఆయన విడుదల చేశారు. అనంతరం మాట్లాడుతూ భారతదేశంలో సంఘటిత, అసంఘటిత రంగ కార్మికులు సుమారు 40 కోట్ల పైసలుకు పనిచేస్తున్నారని చెప్పారు. వారికి కనీస వేతన చట్టం అమలు చేయడం, కనీస వేతనం నిర్ణయించడంలో కేంద్ర ప్రభుత్వం పూర్తిగా వైఫల్యం చెందిందని ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వం నూతనంగా తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోడ్ల అమలునతో కార్మికులకు తీరని నష్టం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం కార్మిక వ్యతిరేక, కాపు రైతు అనుకూల విధానాలను సంపాదించుకునేలా కార్మిక వర్గం ఫిబ్రవరి 12న సమ్మె ద్వారా ప్రతిఘటనకు పునుకున్నాదని అన్నారు. కార్మిక సంఘాలు, కార్మిక చట్టాలు లేని దేశంగా మార్చాలని మోడీ ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాన్ని ప్రతిగధించేందుకు కార్మిక వర్గం సన్నద్ధం కావాలని పిలుపునిచ్చారు. కార్మికులను నిరాహితులను చేసి, పెట్టుబడుతారుల, పారిశ్రామికవేత్తలు, కాపురేట్లకు బంగారు పళ్లెంలో పెట్టి బహుమతిగా అందించేందుకు ప్రభుత్వం సిద్ధమైందని ఆరోపించారు. వీరోచితంగా పోరాడి, ప్రాణ త్యాగాలతో సాధించుకున్న 29 కార్మిక చట్టాలను రద్దుచేసి, వాటి స్థానంలో నాలుగు లేబర్ కోడ్లను ఆరు సంవత్సరాల క్రితం అమల్లోకి తెచ్చి, కార్మికులను సమ్మె చేసే హక్కు లేకుండా, సంఘం పెట్టుకునే హక్కులు కల్పించకుండా తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా కార్మిక వర్గం చేసిన పోరాటాల ఫలితంగా ఇంతకాలం అమలు చేయకుండా ఆపగలిగామని అన్నారు. కార్మిక సంఘాలు ఇచ్చిన పిలుపుమేరకు రాష్ట్రంలోని అన్ని స్థాయిలలో అన్ని కార్మిక సంఘాలు, అనుబంధ రంగాలు, యావత్ కార్మిక వర్గం ఫిబ్రవరి 12న జరిగే సమ్మెలో భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. ఈ సమ్మె విజయవంతం ద్వారా కేంద్ర ప్రభుత్వానికి చెంపపెట్టు పెట్టేందుకు, కార్మిక వర్గం కంకణ బద్ధులై ముందుకు రావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా నాయకులు కొల్లూరి ఆంజనేయులు, గ్రామపంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ మండల ప్రధాన కార్యదర్శి బోగారం వీరస్వామి, మధ్యాహ్న భోజనం కార్మిక సంఘం మండల అధ్యక్షురాలు వంగపల్లి కేతమ్మ, వసతి గృహం కార్మికులు బిక్షపతి, తహసిల్దార్ కార్యాలయం స్వీపర్ మంగళపల్లి చంద్రకళ, భువనగిరి వెంకటయ్య, వంగపల్లి బాబు, బొట్ల పోచమ్మ, వడ్డేబోయిన రాజయ్య, బొట్ల నరసింహ, సోమయ్య, తదితరులు పాల్గొన్నారు....

# చేనేత జౌళి శాఖ కమిషనర్ కు వినతిపత్రం అందజేసిన నాయకులు...



**రాజపేట ఫిబ్రవరి 5. (అఖండభూమి న్యూస్):** త్రీఫ్ట్ పథకం మే 2025 ముగిసి, 10 నెలలు అవుతున్న త్రీఫ్ట్ పథకం ప్రారంభం కాలేదని వెంటనే ప్రారంభించాలని కోరుతూ గురువారం నాడు చేనేత జౌళి శాఖ కమిషనర్ శైలజ రామయ్యర్ ను యాదాద్రి భువనగిరి జిల్లా రాజపేట మండలంలోని రంగనాథపురం గ్రామానికి చెందిన పద్మశాలి సంఘం రాష్ట్ర, జిల్లా నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి విజ్ఞప్తి చేశారు.....

# చదువుతోపాటు క్రీడలలోను విద్యార్థులు ముందుండాలి....




**ఆలేరు ఫిబ్రవరి 5. (అఖండభూమి న్యూస్):** విద్యార్థులు చదువుతోపాటు క్రీడలలో ముందంజలో ఉండాలని జిల్లా విద్యాశాఖ అధికారి కందుల సత్యనారాయణ సూచించారు. గురువారం నాడు యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలంలోని కొలనుపాక గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో ముఖ్యమంత్రి కప్ ద్వితీయ కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన కార్యక్రమానికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆకుల వేణుగోపాల్ అధ్యక్షత వహించగా ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ క్రీడాకారులు ప్రతిరోజు సాధన చేసి, జాతీయస్థాయి క్రీడాకారులుగా ఎదిగేందుకు కృషి చేయాలని సూచించారు. విద్యార్థులు మొబైల్ ఫోన్లకు దూరంగా ఉండి క్రీడలను లక్ష్యంగా ఎంచుకొని ముందుకు సాగాలని కోరారు. నియోజకవర్గంలోని ఎనిమిది మండలాలు, రెండు మున్సిపాలిటీలకు చెందిన దాదాపు 650 మంది క్రీడాకారులు పాల్గొన్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఖురాన్పాక సర్పంచ్ బెదరబోయిన కనకమ్మ వెంకటేష్, మండల విద్యాశాఖ అధికారి ఎర్ర లక్ష్మి, నియోజకవర్గానికి చెందిన వ్యాయామ ఉపాధ్యాయులు, అధ్యాపకులు, విద్యార్థులు, తదితరులు, పాల్గొన్నారు....

# ఎమ్మెల్యే సమక్షంలో కాంగ్రెస్లో చేరిన భాగ్య...



**ఆలేరు ఫిబ్రవరి 5. (అఖండభూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మున్సిపాలిటీ పరిధిని చెందిన బిఆర్ఎస్ పార్టీ మహిళా విభాగం సీనియర్ నాయకురాలు చిమ్మి భాగ్య ఆంజనేయులు బుధవారం రాత్రి ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బీర్ల ఐలయ్య సమక్షంలో బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి, కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఆయన ఆమె మెడలో కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి, పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. పదో వార్డు మున్సిపల్ కౌన్సిలర్ అభ్యర్థి మల్లెల సరితా శ్రీకాంత్ గెలుపు కోసం కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు...

Editor, Printed, Published and Owned by"MASAPOGU ESWARAIAH ,"H.No - 77/1361-E-2-2-E, Faruk Nagar, (Srinivasa Nagar), Aditya Nagar, Kallur Estate, Kallur(M), Kurnool Dist-518003, Andhra Pradesh, R N I , APTEL 2 0 2 2 / 8 4 0 4 2"Printed at SK PUBLICATIONS, S.NO-46-683-A, BUDHAWARA PETA, KURNOOL DIST-518002, AP. E-mail : akhandabhoomitelugudaily@gmail.com, Cell : +91 9440912389, 9490315559